నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం
3 మే 2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల



# బందిపోట్లను మించిన దోపిడీ

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల అంటే చరిత్ర కలిగిన ప్రాంతం. 1919లో చీరాల - పేరాల ఉద్యమంలో బ్రిటీష్ వాళ్లు మున్సిపాలిటీ చేసి పన్నులు బాడుడే బాదుడు చేశారు. ఇప్పుడు సైకో అదే విధంగా అదే పని చేస్తున్నాడు. నాడు గోపాలకృష్ణయ్య నేతృత్వంలో పోరాటం చేశారు. ఈ పన్నులు తట్టుకోలేక ఊరుకే ఊరే ఖాళీ చేసి రాంనగర్ అనే ఊరునే నిర్మాణం చేసుకొని నిరసన తెలిపారు. అలాగే ఉద్యమం చేసిన వారసులు ఈ చీరాల ప్రజలు. ఎన్నికల ముందు అందరి దగ్గరకు వచ్చి ముద్దులు పెట్టాడు, నెత్తిన చేయి పెట్టాడు, బుగ్గలు నిమిరాడు, తీరా అధికారంలోకి వచ్చాక పిడిగుద్దులు గుద్దాడు. బ్రిటిష్ వాళ్లను మించిన పన్నులు ఏపీలో ఐదేళ్లల్లో అన్ని ధరలు పెరిగాయి. యువతకు ఉద్యోగాలు వచ్చాయా? ఈ ప్రజలు పడిన కష్టాలు చూస్తే బాధ కలుగుతుంది. టిడిపి ప్రభుత్వం ఏనాడు కరెంట్ పెంచలేదు. అదే జగన్ తొమ్మిది సార్లు పెంచారు. ఒకప్పుడు రూ.200 ఉన్న కరెంట్ ధర ఇప్పుడు రూ.1000 పెరిగింది. ఇలాంటి పరిపాలన కావాలా? బ్రిటిష్ వాళ్లను మించి పన్నులు బాదుతున్నాడు. నిత్యావసర ధరలు, పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా

మిగతా 7లో





- జగన్‌కి ఓటేస్తే ప్రజల ఆస్తిపాస్తులు గోవిందా
- ఆయారాం, గయారాంలకు టిడిపిలో చోటు లేదని స్పష్టం
- జగన్ లాండ్ గ్రాబియింగ్ చట్టం రద్దుపై రెండో సంతకం చేస్తాం
- జే బ్రాండ్లతో ప్రజల ప్రాణాలను హరిస్తున్న 'జగ్గుభాయ్'
- ప్రజల పొట్టకొట్టి తన పొట్ట నింపుకునే దళారి జగన్‌రెడ్డి
- డ్రైవింగ్ తెలియని రివర్స్ పాలకుడు జగన్
- టిడిపి వెన్నుముక బీసీలకు తోడుగా నిలబడతాం
- చేనేత కార్మిక కుటుంబాలను ఆదుకుంటాం
- టిడిపికి కంచుకోట చీరాల
- కొండయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఏటా చేనేతలకు రూ.20 వేలు సాయం
- వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేలు అందిస్తాం
- వైకుంఠపురం - కారంచేడు గేటు ఫ్లైఓవర్ నిర్మాణం చేస్తాం
- చీరాల ప్రజాగళం సభలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు

# రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమిని గెలిపించండి

**చంద్రన్నతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యం - ఒంగోలు అసెంబ్లీ, ఎంపి అభ్యర్థులను గెలిపించండి**

**34, 35 డివిజన్లలో రియాజ్, యోగయ్యలతో కలసి దామచర్ల జనార్ధన్ రోడ్‌షో**





ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమిని గెలిపించాలని, చంద్రన్నతోనే అన్నీ వర్గాల ప్రజల అభివృద్ధి సాధ్యమని కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్ధి దామచర్ల జనార్ధన్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఒంగోలు నగరంలోని 34, 35వ డివిజన్‌లో దామచర్ల రోడ్డు షో నిర్వహించారు. జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్‌తో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థి జనార్ధన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలు వలన పేదల జీవితాల్లో ఆర్థిక వెలుగు నింపుతాయన్నారు. చంద్రబాబు సీఎం అయితే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమిని గెలిపించాలని కోరారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రత్యేక ప్రణాళిక ద్వారా ఒంగోలు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నెంబర్ వన్ స్థానంలో నిలుపుతానని హామీ ఇచ్చారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వివిధ డివిజన్‌ల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల ఆస్తులపై జగన్ కన్ను



- జగన్ పాలనలో ఆస్తులకు ప్రజలకు రక్షణ కరువు
- రాష్ట్రంలోనే పర్చూరును అభివృద్ధిలో నిలుపుతా
- నమ్మకంతో టిడిపిలో చేరిన వారి గౌరవాన్ని పెంచుతా
- అందుబాటులో ఉంటా.. కంటికి రెప్పలా కాపాడుకుంటా
- తెదేపా, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి

మార్టూరు, మేజర్‌న్యూస్: ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆస్తులపై కన్నేసి కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రజలంతా అప్రమత్తంగా ఉండి జగన్‌ను రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని తెలుగుదేశం, జనసేన, బిజెపి ప్రజాకూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. గురువారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో వలపర్ల, మార్టూరు, నాగులపాలెం గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పర్చూరు అభ్యర్థి ఏలూరి పార్టీ కండువాలు

మిగతా 3లో

# కూటమి గెలుపుతో ప్రజల కష్టాలు తొలగినట్టే

- సాగు నీటి సమస్యకు పరిష్కారం
- పాడి పరిశ్రమను ఆదుకుంటామని హామీ
- అధికారంలోకి వచ్చాక అన్ని సమస్యలకు పరిష్కారం
- తాళ్లూరులో పర్యటించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: తాళ్లూరు మండలం కొర్రపాటివారి పాలెం, శివరామపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మితో పాటు, మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి పాపారావు, యువ నాయకులు పమిడి రమేష్‌లు పాల్గొన్నారు. ఈ

మిగతా 3లో



## అనగానికి మద్దతు తెలిపిన ఆర్యవైశ్యులు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ రాబోయే ఎన్నికలలో విజయం సాధించాలని రాజోలు గ్రామ ఆర్యవైశ్య లు సత్య ప్రసాద్ కు పూర్తి మద్దతు తెలిపారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజోలు గ్రామానికి విచ్చేసిన అనగాని సత్యప్రసాద్ సమక్షంలో ఆర్యవైశ్య వర్గానికి చెందిన పదిమంది తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ తాత ఏడుకొండలు, రేపల్లె పొలిటికల్ మేనేజర్ కుమారస్వామి, ఎం ఆర్ కె మూర్తి,వి శ్రీనివాసరావు, తుళ్లూరు వెంకట రామారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్మా పద్మనాభం ఒక అపరిచితుడు

**-కాపు ఉద్యమ నేత వేల్పూరి శ్రీనివాసరావు**



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: కాపు ఉద్యమ నేత అని చెప్పుకునే ముద్రగడ పద్మనాభం ఒక అపరిచితుడని కాపు ఉద్యమ నేత వేల్పూరి శ్రీనివాసరావు విమర్శించారు.బుధవారం భట్టిప్రోలులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సినీ నటుడు ఎన్టీ రామారావు పెట్టిన తెలుగుదేశం పార్టీలో పార్లమెంట్ సభ్యుడు గా ఎన్నికైన పద్మనాభం 30 సంవత్సరాలు గాఢనిద్రలో ఉండి, నేడు సినీనటుల మీద పిచ్చి ఎక్కినట్టు నిద్రగడ మాట్లాడడం సిగ్గుచేటని సౌత్ ఇండియన్ కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాస రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.1994 నుండి వైఎస్ రాజశేఖరరెడ్డి వద్ద బానిసత్వం చేస్తూ ఉప్మా ధర్నాలు చేసి, కాపు కులాన్ని తాకట్టు పెట్టారన్నారు.ఉప్మా పద్మనాభం జగన్ డైరెక్షన్ లో యాక్షన్ చేయడంలో భాగమే తుని రైలు దహనం అని పేర్కొన్నారు. నిద్రగడ కు,జగన్ కు నార్కో ఎనాలిసిస్ టెస్ట్ లు చేస్తే కాపు కులం మీద చేసిన కుట్రలు బహిర్గతం అవుతాయ ని తెలిపారు.పవన్ కళ్యాణ్ కు,ఉప్మా పద్మనాభం కు వ్యక్తిత్వంలో నక్క కు,నాగలోకం కు ఉన్నంత తేడా ఉందని శ్రీనివాస రావు పేర్కొన్నారు.1994 లో రెడ్డిగా మారి అప్పటి సీఎం విజయభాస్కర రెడ్డి ని పదవి నుండి డించటానికి ముద్రగడ సాంబారు ధర్నా చేశారని శ్రీనివాస రావు తెలిపారు. ముద్రగడపద్మనాభం కాపు నేత కాదు,ఉప్మా నేత అని పేర్కొన్నారు. ముద్రగడ,జగన్ కోసం ఎన్ని కుట్రలు చేసినా పవన్ కళ్యాణ్ గెలుపు తథ్యమని పేర్కొన్నారు.

## చేనేతలకు తెలుగుదేశం పార్టీతోనే న్యాయం జరుగుతుంది: దివి రాంబాబు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: చేనేతలకు తెలుగుదేశం పార్టీ తోనే న్యాయం జరుగుతుందని రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు అన్నారు. బుధవారం మండలంలోని కనగాల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శంఖారావం కార్యక్రమాన్ని టిడిపి జనసేన బిజెపి నాయకులు నిర్వహించారు. చేనేత కార్మికుల ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం వస్తే చేనేత కుటుంబాలకు జరిగే మేలును వివరిస్తూ చైతన్య పరిచారు. సూపర్ సిక్స్ పథకాలతో కూడిన కరపత్రాలను పంచుతూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి మండల టిడిపి అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమారస్వామి, బిజెపి నాయకులు కందుల చంద్రమౌళి, క్లస్టర్ ఇంచార్జ్ ఉయ్యూరు శివకృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆల రామకృష్ణ యాదవ్, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, ఏనుగుల కోటేశ్వ రరావు, అవ్వరు రామారావు, విన్నకోటి రామారావు, షేక్ కరిమెళ్ళ, షేక్ పి రహమత్, గంగాధర్, దుంప పూర్ణచంద్రరావు, బట్టు సుధాకర్, ఓరుగంటూ శివ నాగేంద్రం, అందే సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి పట్టిన పీడను మనందరం కలిసి తరిమికొట్టాలి





చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్రానికి పట్టిన పిడా, సైకో జగన్మోహన్ రెడ్డిని మనందరం కలిసి తరిమి కొట్టాలని శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని ఉప్పల వారి పాలెం, రాజోలు గ్రామాలలో గ్రామ ప్రజలతో ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కల్లుగా భావించే చంద్రబాబు నాయుడు మన రాష్ట్రానికి అవసరం. అభివృద్ధి, సంక్షేమం అంటే తెలియని ఈ ముఖ్యమంత్రి మన రాష్ట్రానికి అవసరమా? ఈ ప్రభుత్వం అధికారం చేపట్టిన అప్పటినుండి ఏ వర్గానికి చెందిన ప్రజలు సంతోషంగా లేరు. నిత్యవసరాల ధరలు పెంచి మధ్య తరగతి కుటుంబాలపై మోయలేని భారం మోపింది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే పెన్షన్ 4000 వికలాంగులకు 6000 ఇంటి వద్దకే తీసుకువచ్చి ఇస్తారు అని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండేది సత్య ప్రసాదే! కావున ప్రజలందరూ సైకిల్ గుర్తుకే ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, రేపల్లె జనసేన సమన్వయకర్త మత్తి భాస్కరరావు, బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాత ఏడుకొండలు, రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడుపు కుమార్ స్వామి, జనసేన మండల పార్టీ అధ్యక్షులు సురేష్, ఉపాధ్యక్షులు పృథ్వి, బిజెపి నాయకులు కందుల చంద్ర మౌళి, పి కృష్ణ ప్రసాద్, టిడిపి నాయకులు ఎం ఆర్ కే మూర్తి, నాగుల పున్నారావు, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, నాగుల నరేంద్ర, వి శ్రీనివాసరావు, తుళ్లూరు వెంకట రామారావు, స్వామి, తాత సీతయ్య, ఉప్పాల నాగేశ్వరరావు, ఈ ఊరి దుర్గాప్రసాద్, శ్రీహరి, వీరంకి వెంకట శివ తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించిన కలెక్టర్





బాపట్ల,మేజర్‌న్యూస్: పోలింగ్ కేంద్రాలకు అత్యంత పారదర్శకంగా ఓటింగ్ యంత్రాలను కేటాయించామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి రంజిత్ భాషా తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళ సింగ్, ఖాజన్ సింగ్ సమ క్షంలో బుధవారం రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను కలెక్టర్ నిర్వహించారు. బాపట్ల పార్లమెంటు పరిధిలోని 1,766 పోలింగ్ కేంద్రాలకు 2,166 బ్యాలెట్ యూనిట్లు, 2,166 కంట్రోల్ యూనిట్లు, 2,528 వివిప్యాట్స్ యంత్రా లను ర్యాండమైజేషన్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారి కేటా యిం చారు. 7 అసెంబ్లీ నియోజకవర్గాలలోని పోలింగ్ కేంద్రా లకు ఆన్‌లైన్ ద్వారా ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారు లు చేపట్టిన ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్ని కల అధికారి, ఎన్నికల పరిశీలకులు పర్యవేక్షిం చారు. వీడి యో కాన్ఫరెన్స్ ద్వారా చేపట్టిన ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఏడు అసెంబ్లీ నియో జకవర్గాల రిటర్నింగ్ అధికారులు, బరిలో ఉన్న అభ్యర్థులు, పాల్గొన్నారు.

## ఇద్దరు యువకుల ప్రాణాలు కాపాడిన జిల్లా పోలీస్



బాపట్ల, మేజర్‌న్యూస్: మే1న బుధవారం నాడు గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణానికి చెందిన 20 సంవత్సరాల వయస్సు గల వేశం భాను ప్రకాష్,18 సంవత్సరాల వయస్సు గల గాలి కిరణ్ బాబు లు వారి స్నేహితులతో పాటు బాపట్లలోని సూర్యలంక సముద్రతీరానికి విహారయాత్రకు రాగ వీరు సముద్రంలో మునుగుతూ పోలీస్ హెచ్చరికలను పెడచెవిన పెట్టి లోతుకు వెళ్ళడంతో ఒక్కసారిగా వచ్చిన భారీ అలల తాకిడికి వీరు ఇరువురు సముద్రంలో మునిగి పోతుండగా అక్కడే విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది, గజ ఈతగాళ్లు వెంటనే తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సముద్రంలోకి వెళ్లి మునిగిపోతున్న ఇద్దరు యువకులను రక్షించి ఒడ్డుకు చేర్చి ప్రథమ చికిత్స అందజేసి వారి ప్రాణాలను కాపాడారు.తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సముద్రంలోకి వెళ్ళి ఇద్దరు యువకుల ప్రాణాలను రక్షించిన కానిస్టేబుల్ ఎన్.నాగరాజు, హెచ్‌జీలు ఎన్.నరసింహ మూర్తి, శ్రీనివాసరావు, నాగరాజు, గజ ఈతగాళ్లు సత్యనారాయణ, నాగేశ్వరరావు, ఆంజనేయులు, శివ కోటేశ్వరరావు లను యాత్రికులు అభినందించారు. సూర్యలంక సముద్రతీరంలో యాత్రికుల రక్షణ కోసం పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ బాపట్ల జిల్లాలోని సముద్ర తీరాలకు విహారానికి వచ్చిన యాత్రికులు పోలీస్ వారి సూచనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. సముద్రం ఏ సమయంలో ఏ విధంగా ఉంటుందో సామాన్య ప్రజలకు తెలియదన్నారు. సముద్రం ఆటుపోట్లకు గురి అవుతున్న సమయంలో, అలల తాకిడి ఎక్కువగా ఉన్న సమయంలో, యాత్రికులు సముద్రంలో ఎక్కువ లోతుకు వెళుతున్న సమయంలో పోలీస్ వారు ముందుగానే హెచ్చరిస్తూ ఉంటారన్నారు. పోలీస్ వారి హెచ్చరికలను పెడచెవిన పెట్టి ప్రవర్తిస్తే ప్రాణం మీదికి తెచ్చుకున్నట్లేనన్నారు. మద్యం సేవించి ఎవరు సముద్రంలో మునగరాదన్నారు. పోలీస్ వారు సూచించే సూచనలు హెచ్చరికలు యాత్రికుల యొక్క శ్రేయస్సును ఉద్దేశించి చేసేవేనని, వాటిని పాటిస్తూ మీ విహారయాత్రను ఆహ్లాదకరంగా ముగించుకోవాలన్నారు.

## గత ఐదేళ్లలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధి శూన్యం



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: నియోజకవర్గ గ్రామాల్లో తన హయాంలో చేసిన అభివృద్ధి తప్ప గడచిన ఐదేళ్లలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని వేమూరు టిడిపి అభ్యర్థి నక్కా ఆనందబాబు పేర్కొన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం వేమూరు మండలంలోని చంపాడు, బూతుమల్లి,బేతేలుపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో వేసిన సిసి రోడ్ల తప్ప గడచిన ఐదేళ్లలో ఒక్కరొడైన వేశారా అని ప్రశ్నించారు.ఇక్కడ గెలిచిన వ్యక్తి ఆరు నెలల ముందే ఎక్కడి కొ వెళ్ళిపోయాడని ఇటువంటి నాయకులను ఏ విధంగా నమ్మాలో ఆలోచించేయాలన్నారు.రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజా సంక్షేమం కోసం రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.సర్పంచ్ లు వేమూరి పద్మావతి,కూచిపూడి రత్నకుమారి,పార్టీ నాయకులు జొన్నలగడ్డ విజయబాబు,,వూసా రాజేష్,షేక్ హనీఫ్,గోగినేని కేశవరావు,వేమూరి శేషుబాబు, చావా ప్రవీణ్,కన్నెగంటి ప్రసాదు,గోగినేని అశోక్ బాబు,తుమ్మల మదన్మోహన్ రావు,వేమూరి మురళీకృష్ణ, భీమినేని విజయలక్ష్మి,దండే ముత్తయ్య,కొడాలి వెంకట్రావు, కన్యధార తాతాజీ,యల్లమాటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మీనా నిగమ్ కు స్వాగతం పలికిన ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాకు విచ్చేసిన సార్వత్రిక ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకురాలు మీనా నిగమ్ (మాజీ-ఐఆర్ఎస్) ని మే 1న బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్.

## బెంచీల బహుకరణ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: దాతల వితరణ ద్వారానే విద్యాసంస్థలు అభివృద్ధి చెందుతాయి. బాపట్ల పట్టణం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు లైన్స్ క్లబ్ సభ్యులు అలపర్తి శ్రీనివాసరావు, మానవత సంస్థ అధ్యక్షులు డాక్టర్ బి శరత్ బోస్ విద్యార్థుల కొరకు 20 బెంచీలను బహుకరించారు. లక్ష రూపాయల విలువైన ఈ బెంచీలను బుధవారం కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ రమణ రావుకు వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## నూతన కార్యాలయం ప్రారంభించిన అసెంబ్లీ అభ్యర్థి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ బాపట్ల పాత బస్టాండ్ దగ్గర అయ్యప్ప స్వామి గుడి వెనుక భావపురి టూవీలర్ మెకానిక్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో జరిగిన మేడే వేడుకల్లో ఎమ్మెల్యే అభ్యర్థి వేగే శన నరేంద్ర వర్మ రాజు జెండాను ఎగు రవేసి కార్మిక, కర్షక మిత్రులకు ఆయన మేడే శుభాకాంక్షలను తెలియ జేశారు. అనంతరం భావపురి టూవీలర్ మెకానిక్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులు, చట్టాలను కాపాడుకోవాలి

## జిల్లావ్యాప్తంగా ఘనంగా మేడే వేడుకలు - ఒంగోలులో మేడే సభలో నేతలు పిలుపు





ఒంగోలు, మేజర్‌న్యూస్ :జిల్లా వ్యాప్తంగా 138వ మేడే దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వ హించారు. కార్మిక వాడలలో, కమ్యూనిస్టు పార్టీల కార్యాలయాలలో, కార్మిక సంఘాల కార్యాల యాల వద్ద కార్మిక సంఘాల నాయకులు, కమ్యూనిస్టు పార్టీల నాయకులు ఎర్రజెండాలు ఎగురవేశారు. అందులో భాగంగా ఒంగోలు సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర నాయకులు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న ) సిపిఐ జెండాను ఎగురవేశారు. అనంతరం నిర్వహించిన సభకు ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్‌డి సర్దార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నల్లూరి వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో ఓటు అనే వజ్రాయుధంతో కార్మిక, రైతాంగ వ్యతిరేకమోదీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులు ఇసుక లేని కారణంగా ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారన్నారు. సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులు, హమాలీ కార్మికులు, వీధి వ్యాపా రులు, ఆటో కార్మికులు, ఉపాధి కార్మికులు, మునిసిపల్ కార్మికులకు పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగు ణంగా వేతనాలు పెంచాలన్నారు. కార్యక్రమానికి ముందుగా ఒంగోలులోని మున్సిపల్ కార్యాలయం వద్ద, నాలుగవ మస్టర్ పాయింట్ వద్ద, డిమార్ట్ ఆటో వర్కర్స్ యూనియన్ పాయింట్ వద్ద ఏఐటీయూసీ నాయకులు శ్రీరామ్ శ్రీనివాసులు జెండా ఎగురవేశారు. అలాగే సివిఎన్ రీడింగ్ రూమ్ వద్ద పివి కృష్ణారావు, ఒంగోలు ముటావర్కర్ సీనియర్ కార్యాలయం వద్ద ఎంఎల్ నారాయణ, ఏఐటిఈసి జెండాను బొడ్డపాటి సుబ్బారావు, కర్నూల్ రోడ్డు విద్యుత్ కార్యాలయం వద్ద, రిమ్స్ వద్ద ఎస్‌డి సర్దార్, ఆర్టీసీ పోస్టర్స్ కార్యాలయం వద్ద పివిఆర్ చౌదరి, త్రోవ గుంట వద్ద బొడపాటి సుబ్బారావు, పెర్నమిట్ట మద్యం గూడెం వద్ద, ఒంగోలు బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్దకే అంజయ్య జెండాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, హమాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కందుకూరి సుభాన్ నాయుడు, ఉప్పుటూరి ప్రకాశరావు, సిహెచ్ వెంకటేశ్వర్లు, ఇన్సాఫ్ సలార్, చెన్నకేశవులు, గంగయ్య, కాటంరాజు, హనుమంతరావు, మారుతి, ఎద్దు రమేష్, గురవయ్య, సూదనగుంట శ్రీనివాసరావు, రత్నరాజు, సుబ్బారావు, పి.నరసింహారావు, విశ్వనాథ్, మధు షా, లోకేష్ పాల్గొన్నారు.

**జై భీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ...**

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డేను జై భీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఫౌండేషన్ చైర్మన్ జై భీమ్ నాగేశ్వరావు మాట్లాడుతూ భారతదేశంలో కార్మికుల కోసం అనేక చట్టాలు తీసుకురావ డానికి ప్రధాన కారకుడు డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ హర్ష ప్రీతం మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల ఐక్యత కోసం కార్ల మార్క్స్ పిలుపు ఇవ్వడం బానె సంకెల్ నుంచి విముక్తి పొందడం ఎంత వాస్తవమో భా రతీయ సమాజంలో కార్మికుల కోసం అంబేద్కర్ పోరాటం అంతే వాస్తవమని కానీ అంబేద్కర్‌ని ఆ స్థాయిలో భారతీయ సమాజం గుర్తించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయ కులు పరె వెంకట్రావు, పాలేటి సువర్ణ బాబు, ఇండియన్ లేబర్ పార్టీ నాయకులు సుందరం, జై భీమ్ ఫౌండేషన్ నాయకులు సాలె కృపారావు, నత్తల శ్రీను తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## కార్మిక హక్కుల ప్రదాత అంబేద్కర్

### - మేడే వేడుకల్లో అంబేద్కర్‌కు నీలం నివాళి



ఒంగోలు, మేజర్‌న్యూస్: దేశంలో కార్మికులకు నేడున్న హక్కుల్ని, సౌకర్యాల్ని కల్పించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కార్మిక హక్కుల ప్రదాత అని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు తెలిపారు. బుధవారం ఒంగోలులోని నీలం పాలెం అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మేడే వేడుక జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నీలం నాగేంద్ర మాట్లాడుతూ,వైస్రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో కార్మిక మంత్రిగా పనిచేసిన మొదటి భారతీయుడు అంబేద్కర్ అన్నారు. భారతదేశంలోని కార్మికుల కోసం 8 గంటల డ్యూటీని తీసుకువచ్చారన్నారు. 1942 నవంబర్ 27న న్యూఢిల్లీలో జరిగిన ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ లో అంబేద్కర్ పని సమయాన్ని 12 గంటల నుండి 8 గంటలకు మార్చారన్నారు. స్త్రీ పురుషులకు ఇచ్చే వేతనంలో ఉన్న వ్యత్యాసాన్ని సరిచేస్తూ, సమాన పనికి సమాన వేతనం ఇచ్చేలా చట్టం చేశారన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం బీమా చట్టాన్ని ప్రవేశపెట్టారన్నారు. తూర్పు ఆసియా దేశాలలో కార్మికులకు భీమా ప్రవేశపెట్టిన మొదటి దేశం భారతదేశమని, ఇందుకు అంబేద్కర్ కారణం అన్నారు. మొదటి దేశం. డియర్‌నెస్ అలవెన్స్ (డిఎ) లీవ్ బెనిఫిట్స్, రివిజన్ ఆఫ్ స్కేల్ ఆఫ్ పేని ప్రవేశపెట్టింది కూడా అంబేద్కరే అన్నారు. సమ్మె హక్కును కల్పించింది అంబేద్కరే అని, కార్మికులు తమ హక్కుల కోసం సమ్మె చేయగలుగుతున్నారంటే అందుకు అంబేద్కర్ ఇచ్చిన సమ్మె హక్కు కారణం అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు వేలూరు శ్రీనివాసరావు, దారా అంజయ్య, కాకుమాను రవి, పోతురాజు, తదితరులు పాల్గొన్నారు.

## కొండేపి నియోజకవర్గంలో అక్రమ మద్యం పట్టివేత

### - 8 వాహనాలను సీజ్ -

ఒంగోలు, మేజర్‌న్యూస్: కొండపి నియోజకవర్గంలో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని, 8వాహనాలను అధికారులు స్వాధీనం చేసుకు న్నారు. ఎఫ్.ఎస్.టి అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసులు నమోదు చేశారు. మర్రిపూడి, టంగుటూరు మండలాల్లో మంగళవారం రాత్రి నమోదైన ఈ కేసులకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కొండపి నియోజకవర్గంలోని ఎఫ్.ఎస్.టి-1 టీముకు రెండో షిఫ్టు ఇంచార్జిగా ఉన్న సయ్యద్ షుకూర్, టీము సభ్యులు మంగళవారం రాత్రి మర్రిపూడి మండలంలోని రాజుపాలెం వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో ఏ.పి.39 కే.ఏస్ 6111 రిజిస్ట్రేషన్ నంబరు కలిగిన షిఫ్ట్ డిజైర్ కారును తనిఖీ చేయగా, అందులో 180 మిల్లీలీటర్ల పరిమాణం కలిగిన 25 పుదుచ్చేరిలో తయారైన మద్యం సీసాలు లభించాయి. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఈ మద్యం సీసాలను, అందులో ఉన్న నలుగురి మొబైల్ ఫోన్లను, ఈ వాహనాన్ని సీజ్ చేసి మర్రిపూడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అదేవిధంగా రిజిస్ట్రేషన్ నంబరు ఏపీ 40 బి.ఎం.3921 గల సుజుకి ఎర్టిగా వాహనాన్ని తనిఖీ చేయగా దాని డ్రైవర్ వద్ద 180 మిల్లీలీటర్లు పరిమాణం కలిగిన ఒక పుదుచ్చేరిలో తయారైన మద్యం సీసా లభించింది. ఆ మద్యం సీసా, వాహనాన్ని, డ్రైవర్ వద్ద ఉన్న మొబైల్ ఫోన్‌ను సీజ్ చేసి మర్రిపూడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎఫ్.ఎస్.టి. ఇన్చార్జ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసులు నమోదు చేశారు. టంగుటూరు మండలం జమ్ములపాలెం గ్రామంలో ఎఫ్.ఎస్.టీ. టీము సభ్యులు ఆరు వాహనాలను తనిఖీ చేయగా వాటన్నింటిలో కలిపి 180 మిల్లీలీటర్ల పరిమాణంలోని 114 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 20.52 లీటర్ల పరిమాణం కలిగిన ఈ మద్యం గోవాలో తయారైనది. ఈ సీసాలను కలిగి ఉన్న వారి వద్ద ఎలాంటి బిల్లులు లేకపోవడం, ఈమద్యంపై ఎలాంటి సుంఖము చెల్లించక పోవడంతో నిబంధనలకు విరుద్ధంగా ఈ మద్యం సీసాలను కలిగి ఉన్నందుకు వీటిని అధికారులు సీజ్ చేశారు.

ఈ ఆరు కారులలో ప్రయాణిస్తున్న ఏడుగురి వద్ద లభించిన ఏడు మొబైల్ ఫోన్లను, ఏపీ 39 ఏ.జెడ్.7299, ఏపీ 26 ఏ.ఖ్య 1717, ఏపీ 27 బీ.హెచ్.4700, ఏపీ 39 ఈ.వై.4546, ఏపీ 30 వై. 2727, ఏపీ 39 సి.బి.55 69 రిజిస్ట్రేషన్ నెంబర్లు కలిగిన వాహనాలను కూడా అధికారులు సీజ్ చేశారు. అనంతరం వీటికి సంబంధించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.



## ప్రజల ఆస్తులపై జగన్ కన్ను

**మొదటి పేజీ తరువాయి** కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌కు ఒక్క ఛాన్స్ ఇచ్చిన పాపానికి ఆస్తులకు రక్షణ లేకుండా చేశాడని మండిపడ్డారు. జగన్‌ను పర్మినెంట్‌గా ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రైతుల పాస్‌బుక్‌లపై జగన్ ఫొటోలు ఎందుకని, ఐదేళ్లుండే పాలకుడి ఫొటో శాశ్వత హక్కు పత్రాలపై ఎలా పెడతారని ప్రశ్నించారు. భూమి హక్కుల చుట్టే జగన్ పిచ్చిపిచ్చి నిర్ణయాలెందుకని ధ్వజమెత్తారు. ప్రజల భూములపై జగన్ ప్రైవేట్ సంస్థకు అప్పగించడం ఏమిటని ప్రశ్నించారు.

**అగ్రగామిగా నిలుపుతా...**

పర్చూరు నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి తనపై నమ్మకంతో వైకాపాకు చెందిన నాయకులు కార్యకర్తలు వేలాదిగా వస్తున్నారని వారికి తగిన ప్రాధాన్యతనిస్తూ వారి గౌరవానికి భంగం కలగకుండా వారు తనపై పెట్టుకుని నమ్మకాన్ని పెంచేలా పని చేస్తానన్నారు. పర్చూరు నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత తనదన్నారు. రాష్ట్రానికి మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్‌కు తనకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి విజయం చేకూర్చాలన్నారు. అధినేత చంద్రబాబు అనుభవం, విజన్ రాష్ట్రానికి అవసరమన్నారు.

**పార్టీలో చేరికలు ..**

మార్టూరు నేతాజీనగర్‌కు చెందిన మేకతోటి చిన్న హనుమంతరావు, మేకతోటి వీరాంజనేయులు, గుంటూరు తిరుపతయ్య, గుంటూరు శ్రీనివాసరావు, శానం శంకర్నాథ్, నాగండ్ల వీరాస్వామి, దారా చందు, చింతగుంట్ల అరుణ్ కుమార్, దారా అనిల్ కుమార్, మేకతోటి శివాజీలు పార్టీలో చేశారు. అలాగే మైనారిటీ సోదరులు పఠాన్ అజిత్, పఠాన్ రహీమా, షేక్ బుజ్జి, షేక్ రఫీ పార్టీలో చేరారు. పర్చూరుకు చెందిన మల్ల రాజు, మల్ల నాగార్జున, మల్ల జయరాజు, మల్ల షాలెం రాజు, మల్ల శివాజీ, మల్ల వెంకటేష్, మల్ల తేజ, ఆవుల వంశీ, ఆవుల గోపి, మల్ల ప్రసాద్, మల్ల శ్రీను, ఆవుల గాంధీ, నల్లబోతుల నాగులు, నల్లబోతుల అబ్రహం, మల్ల నాగేశ్వరరావు, మల్ల పెద్ద నాగరాజులు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వలపర్లలో ఆవుల యేసయ్య,మల్ల బాలాజీ, ఆవుల శ్రీను, మల్ల శ్రీను, మల్ల అంకమ్మ, ఆవుల గోపి, మల్ల గోపయ్య, మల్ల నాగేశ్వరరావు, బొజ్జ పుల్లయ్య, మల్ల చిన్న అంజయ్య, మల్ల రామాంజి, మల్ల శివయ్య, మల్ల వెంకటేశ్వర్లు, మల్ల శ్రీనివాస్, మల్ల గోపి, ఆవుల అంజలి, ఆవుల ఏసమ్మ, ఆవుల సాలెమ్మ, మల్ల ఎర్రకోటమ్మ, మల్ల సునీత, మల్ల శివమ్మ, మల్ల కొండమ్మ, మల్ల వీరమ్మ, నల్లపోతుల మంగమ్మ, మల్ల వెంకటలక్ష్మి, మల్ల కొండయ్య, ఆవుల వెంకటేష్‌లు, నాగులపాలెంలో ఎస్సీ కాలనీ ఏజర్ల శ్రీకాంత్, రేటూరి అనిల్, రేటూరి రాజేష్, రేటూరి మహేష్, రేటూరి నరేష్, రేటూరి శ్యామ్, ఏజర్ల నానిలు చేరారు.

## కూటమి గెలుపుతో ప్రజల కష్టాలు తొలగినట్టే

**మొదటి పేజీ తరువాయి** సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ సాగునీటి సమస్యను పరిష్కరిస్తా పాడి పరిశ్రమను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాలలో సాగునీటి కష్టాలు తెలుసుకు న్నానని, రామతీర్థం పైపులైన్ పనులను మన ప్రభుత్వం వచ్చాక పూర్తి చేసుకుందామని, పంటలను కాపాడుకుందామని కోరారు. గత ప్రభుత్వం చేయలేని పనులను మనం చేసుకుందామని, పాలకు మద్దతు ధర వచ్చే బాధ్యతను మన ప్రభుత్వం తీసుకుంటుందని, మన చంద్రబాబు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించే బాధ్యత నిన్న విడుదల చేసిన మేనిఫెస్టోలో వెల్లడించారని తెలిపారు. కూరగాయలు నిలువ ఉండే విధంగా కోల్డ్ స్టోరేజ్ లు నిర్మించేందుకు నేను కృషి చేస్తానని, మీ బిడ్డగా మీ ఆడబిడ్డగా మీ ఇంటి బిడ్డగా మీ సోదరిగా మీ కూతురిగా మీ చెల్లిగా గొట్టిపాటి ఆడబిడ్డగా నన్ను ఆదరించండి అభిమానించండి ఆశీర్వదించాలని కోరారు. ఈనెల 13 న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి నాతో పాటు పెద్దలు, మన ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిని కూడా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తాళ్లూరు మండల పార్టీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గారు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

**వైసీపీ నుంచి టిడిపిలో చేరికలు**

కొర్రపాటివారిపాలెం గ్రామంలో బుధవారం సాయంత్రం తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో గ్రామానికి చెందిన వైసిపి నేత కొర్రపాటి ఎలమందరావుతో పాటు మరో 20 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశంలో చేరారు. నిన్ను గెలిపిం చుకుంటాం.. మా సమస్యలు పరిష్కరించుకుంటాం.. చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకుంటామంటూ గ్రామ ప్రజలు ప్రతినబూనారు.

## ముత్తుముల సమక్షంలో పాపినేనిపల్లె గ్రామస్తులు చేరిక



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తు ముల అశోక్ రెడ్డి సమక్షంలో అర్ధవీడు మండలం పాపినే నిపల్లె గ్రామ సర్పంచ్ పుల్లారావు ఆధ్వర్యంలో గ్రామంలోని మండ్ల శ్రీనివాసులు, భోగం నడిపిరాజు, కేసనబో యిన నరసింహ, శ్రీనులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సం దర్భంగా వారికి టీడీపీ కండవాలు కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారు. ఈనెల 13న జరిగే ఎన్నిక ల్లో గిద్ద లూరు నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే ఎంపీ అభ్య ర్థులకు అత్యధిక మెజార్టీ వచ్చేందుకు కృషి చేస్తామ న్నారు.

## కామేపల్లివారిపాలెం ఎన్నికల ప్రచారంలో బిఎన్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా సంతనూతలపాడు మండలం కామేపల్లెవారిపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శంఖారావం బాబు సూపర్ సిక్స్ కార్యక్రమంలో పాల్గొని ఇంటి ఇంటికి వెళ్లి టీడీపీ మ్యానిపేస్ట్ పథకాల గురించి వివరిస్తూ సైకిల్ గుర్తు పై ఓటు వేసి మీ విజయ్ కుమార్‌ని, బాపట్ల పార్లమెంట్ ఎన్డీయే అభ్యర్థి తేన్నేటి కృష్ణ ప్రసాద్‌ని ఆశీర్వాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కందుకూరు బాబు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రీట్ కార్నర్ పాయింట్ కార్యక్రమాన్ని నిర్వహించిన: మల్లాది



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ఉమ్మడి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతోఎస్సీ ఎస్టీ బీసీల అభివృద్ధి కోసం ఆ వర్గాలను చైతన్య పరుస్తూ స్ట్రీట్ కార్నర్ పాయింట్ కార్యక్రమాన్ని బుధవారం మండలంలోని కనగాల గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు న్యాయం జరగాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలి కావున సైకిల్ గుర్తుకి ఓటు అనగాని సత్యప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమార్ స్వామి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, కందుల వెంకటేశ్వరరావు, ఉయ్యూరు శివకృష్ణ, దివి శ్రీనివాసరావు, వీరంకి వెంకట శివ, లచ్చి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉడిపోతున్న బాపట్ల ఫ్యాన్ రెక్కలు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ టీడీపీ, జన సేన, బిజెపి పార్టీ ల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగే శన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో సీనియర్ వైసిపి నేత, మాజీ మున్సిపల్ చైర్మన్,నరాలశెట్టి ప్రకాశరావు టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా పార్టీ కండువవేసి పార్టీలోకి ఆహ్వానించారు.

# జగనన్న సంక్షేమ పథకాల సృష్టికర్త: వరికూటి అశోక్ బాబు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు జరుపుతూ, సంక్షేమ పథకాల సృష్టికర్తముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని మరలా తిరిగి ముఖ్యమంత్రిని చేయాలని వేమూరు నియోజకవర్గ వైయస్సార్సీపి అభ్యర్థి వరికూటి అశోక్ బాబు,బాపట్ల ఎంపీ నందిగం సురేష్ లు అన్నారు.బుధవారం ఉదయం భట్టిప్రోలు మండలం లోని పెసర్లంక, పెదలంక,చింత మోటు, వెల్లటూరు,పెదపాలెం,పెద్దపులి వర్రు,గొరిగ పూడి,కోళ్ల పాలెం, దాసరిపాలెం,ఓలేరు,గ్రామాలలో గ్రామ పార్టీల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.గ్రామ పార్టీ శ్రేణులు ఊరేగింపుగా గ్రామంలోనికి నాయకులను తీసుకువెళ్లారు.దారి వెంట పూల జల్లులు కురిపించారు. పలుచోట్ల మహిళలు నాయకులకు హారతులు ఇచ్చి దీవించారు.ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ అమలు కానీ ఎన్నికల హామీలు చెప్పి ప్రజలను మోసం చేసే మనిషి జగనన్న కాదని చేయగలిగినవే చెబుతారని,చెప్పాడంటే చేస్తాడని మాట తప్పే మనిషి జగన్మోహన్ రెడ్డి కాదని వారన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టోలో అమలు చేయగలిగిన ప్రతి హామీని పొందుపరిచారన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టో లో 99 శాతం హామీలు అమలు చేసిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికేదక్కుతుందన్నారు.సుపరిపాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావాలంటే ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి తిరిగి అధికారంలోని కి వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.అందుకోసం ప్రజలు విజ్ఞతతో ఆలోచన చేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మైన మా ఇరువురిని అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచారంలో ఉడా చైర్మన్ దేవినేని మల్లికార్జున రావు, భట్టిప్రోలు ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు,జడ్పిటిసి తిరువీధుల ఉదయ భాస్కరి బాలాజీ,చింతమోటు, పెసర్లంక,ఓలేరు గ్రామ సర్పంచ్ లు గుమ్మడి శంకర్రావు,వేములపల్లి వెంకటేశ్వరరావు,మెరుగ రంగారావు,వెల్లటూరు మాజీ సర్పంచ్ చౌటూరు లక్ష్మి,చింతమోటు,వెల్లటూరు ఎంపీటీసీలు నన్నే పాముల చంటి, కుమారి భాయ్,ఆయా గ్రామ సర్పంచులు,ఎంపీటీసీలు,పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# ముమ్మరంగా అన్నా ఎన్నికల ప్రచారం

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో గల ముదిరాజ్ కాలనీ, నాయుడుపల్లి ఎస్సీ కాలనీలలో మార్కాపురం వైసిపి అభ్యర్థి ప్రచార రథంపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకటరమణ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుండి ప్రజా సంక్షేమ పథకాలు ఎన్నో ప్రవేశపెట్టారని, బడుగు, బలహీన వర్గాల కోసం సంక్షేమ పథకాలను వాలంటరీ వ్యవస్థ ద్వారా ఇంటింటికి చేరేల చేశారని, వందకు వంద శాతం ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుందని అన్నారు. అలాంటి నాయకుడినే మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వెన్నా ఇందిరా ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, సర్పంచ్ పల్లెపోగు వరాలు ఎంపిటిసి వన్నబోయిన అంకమ్మ, తర్లుపాడు మండల వైసీపీ నాయకులు సూరెడ్డి రామసుబ్బారెడ్డి, మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షులు ఎక్కంటి రామిరెడ్డి, వైస్ ఎంపీపీ కందుల సుజాత, మీర్జాపేట ఎంపీటీసీ దేవిరెడ్డి పార్వతి రమేష్ రెడ్డి, మీర్జా పేట సర్పంచ్ మీరయ్య, కో ఆప్షన్ అక్బర్ వలి, జిల్లా జేఏసి కన్వీనర్ భవనం రామచంద్రారెడ్డి, మండల వైసీపీ నాయకులు కలవ రామాంజనేయరెడ్డి, తుమ్మల చెరువు సర్పంచ్ షాజహాన్ బేగం, వైసీపీ నాయకులు కుందూరు శ్రీకాంత్ రెడ్డి, కుందురు సత్యనారాయణ రెడ్డి, వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబుకు టీడీపీ నాయకులు పాలాభిషేకం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో కార్మిక డ్రైవర్లకు సంవత్సరానికి 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. హెవిలైసెన్స్ ఉన్న డ్రైవర్లకు కార్పొరేషన్ ద్వారా వాహనాలు మంజూరు, భవన నిర్మాణ, అసంఘటిత కార్మికులకు సహజ మరణానికి 5 లక్షలు, ప్రమాదం జరిగితే 10 లక్షలు, చంద్రన్న భీమా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మికులను ఆదుకునేందుకు చర్యలు చేపడతామని చెప్పడంతో దోర్నాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆధ్వర్యంలో కార్మికులు, డ్రైవర్లు, భవన నిర్మాణ కార్మికులు మెకానిక్ వర్కర్స్ చంద్రబాబుకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ టియుసి ఒంగోలు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య, దోర్నాల మండల టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి హర్షద్, నాయకులు దొడ్డ శేషాద్రి, పి.చంటి, తాతిరెడ్డి, యేసు, కటికల దానం, దీవెనయ్య, భవన నిర్మాణ కార్మికులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



# కూటమి అభ్యర్థుల గెలుపే బీసీ సంక్షేమ సంఘం ధ్యేయం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం,జనసేన,బిజెపి కూటమి అభ్యర్థులతోనే బీసీ సంక్షేమ సంఘం ముందుకు సాగుతుందని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు.బుధవారం భట్టిప్రోలు బౌద్ధ స్తూపం ఆవరణలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి అన్ని రంగాలలో అభివృద్ధి చెందటానికి తెలుగుదేశం కృషి చేస్తున్నట్లు ఆయన అన్నారు. టిడిపి తోనే వెనుకబడిన వర్గాల అభివృద్ధి సాధ్యపడుతుందని, బీసీలకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి పెద్దపేట వేశారని అంతేకాకుండా బీసీ వర్గాలను తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధి చేసినట్లు వివిధ కార్పొరేషన్లను ఏర్పాటు చేసి ఆర్థిక చేయూతనిచ్చి అభివృద్ధి చేసిన ఘనత గతంలో టిడిపికి దక్కిందని శంకరరావు అన్నారు.ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బీసీలను మోసం చేసి నామ మాత్రం కార్పొరేషన్ పెట్టి,ఉన్న కార్పొరేషన్ లకు నిధులు ఇవ్వకుండా ఓటు బ్యాంకుగ వాడుకొని బీసీలకు ద్రోహం చేశారన్నారు.రాష్ట్రంలో వెనుక బడిన వర్గాల నాయకులను బెదిరించి,అక్రమంగా కేసులు నమోదు చేయించి భయభ్రాంతులకు వైసీపీ ప్రభుత్వం గురిచేసింద న్నారు. బీసీలకు రాజకీయపరంగా, అభివృద్ధి పరంగా ఉన్నత స్థానం కల్పించింది ఆనాటి దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఐతే,ఈనాడు జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు అదే బాటలో పయనిస్తున్నాడన్నారు. ఇదేనా వైయస్ జగన్మోహన్ రెడ్డి బీసీలకు వేసిన పెద్ద పీట అని కేసన ఎద్దేవా చేశారు.కూటమి విడుదల చేసిన మేనిఫెస్టో బీసీలకు ప్రజారంజ కంగా ఉందని అన్నారు.బీసీల రక్షణ చట్టం ఏర్పాటు చేయటం, బీసీలకు పనిముట్లు అందించడం ప్రోత్సాహకాలు అంది ంచటం కూటమి ప్రభుత్వం రాగానే అమలు జరపాలని ఆయన కోరారు.ప్రతి ఒక్క బీసీ వర్గీయులు కూటమి అభ్య ర్థులను ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు. సమావేశంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపా ధ్యక్షులు జొన్నాదుల వెంకటేశ్వరరావు, కూరపాటి రఘు రామయ్య, ఎర్రగళ్ల సాంబయ్య,ఈడే శ్రీనివాసరావు,గుర్రం నాగబాబు పలువురు నియోజకవర్గ పరిధిలోని బీసీ నాయకులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధికి టీడీపీ పెద్దపీట



కర్లపాలెం,మేజర్‌న్యూస్: గ్రామాల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు.కర్లపాలెం ఎం వి రాజుపాలెంలో 129 బూత్ లో నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి పాలనలో గ్రామాల అభివృద్ధి కుంటపడిందన్నారు.తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన వెంటనే మౌలిక వసతులు అయిన ఇంటింటికి త్రాగునీరు, పారిశుధ్యం, అంతర్గత రహదారుల అభివృద్ధి ,వృద్ధులకు 4 వేలు పెన్షన్ లు పెంచడం వంటి కార్యక్రమాలు చేస్తామన్నారు.మే 13 న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే గా వేగేశన నరేంద్ర వర్మ,ఎంపీ అభ్యర్థిగా టి.కృష్ణప్రసాద్‌ను బారి మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజి ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష ,మాజీ కో ఆప్షన్ సభ్యులు బాష ,సయ్యద్ రఫి, షేక్ జిలాని, ఖాజా మోహిద్దీన్, బహు దూర్ బాష ,సయ్యద్ అన్వర్, పాల్గొన్నారు.

## అంబాటి రాయుడు కలిసిన జన సైనికులు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని గుళ్ల పల్లి గ్రామంలో బుధవారం జనసేన పార్టీ కార్యాలయానికి జనసేన పార్టీ ఎన్నికల స్టార్ క్యాంపేనర్ మాజీ క్రికెటర్ అంబటి రాయుడు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం మార్కేండేయ బాబు జనసేన కార్యాలయానికి విచ్చేశారు. వారికి జనసేన పార్టీ నాయకులు స్వాగతం పలికారు. వారు జనసేన పార్టీ చేస్తున్న ప్రచార కార్యక్రమాలు, విధి విధానాలు, పరిస్థితులను మండల నా యకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధూళ్ళ సురేష్, ఉపాధ్యక్షుడు మొఖమా టం పృద్వీ, వై రవి కిరణ్, జనసైనికులు, నాయకులు పాల్గొన్నారు.

## నియోజకవర్గానికి అభివృద్ధి చేసుకుందాం అనగానిని గెలిపించండి



రేపల్లె, మేజర్‌న్యూస్: అభివృద్ధికి దూరంగా ఉన్న నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుకుందాం ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ను మరోసారి గెలిపించాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్ కోరారు.. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్లూరు, నల్లూరు సౌత్, పెద్ద అరవపల్లి లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ జగన్ రెడ్డి అధికారం చేపట్టి రాష్ట్రాన్ని 30 సంవత్సరాల వెనక్కి నెట్టారని అభివృద్ధికి నోచుకోని రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి అభివృద్ధి చేసుకోవడానికి తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించి విజన్ కలిగిన సీనియర్ ముఖ్యమంత్రి గా పనిచేసిన చంద్రబాబు నాయుడును మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సంకీర్ణ కూటమితోనే రాష్ట్రాభివృద్ధి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: సంకీర్ణ కూటమితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.కర్లపాలెం మండలం నల్ల మోతువారిపాలెం గ్రామస్తులు బుధవారం నరేంద్ర వర్మ సమక్షంలో టీడీపీ పార్టీలో చేరారు. బాపట్ల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్న భరోసాతో వైసీపీని వీడి గ్రామ వైసిపీ పార్టీ ఇంచార్జ్ కుంటా రత్నబాబు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కుంటా సూరయ్య వైసిపీ నాయకులు ఇక్కుమర్తి రావు నాగాంజనేయులు, సాయి, గరిగంటి రంగారావు, మాడా శేషగిరిరావు, మాడా రాంబాబు, ఇక్కుర్తి సాంబయ్య, ఇక్కుర్తి పూర్ణచంద్రరావు, తాంద్ర ఆదినారాయణ, తాంద్ర సుబ్బారావు, మాడ సాం బయ్య, జిలపేగు తిరుపతిరావు, మాడ నాగాంజనేయు లకు నియోజకవర్గం టిడిపి, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఇంటి వద్దకే 4000 పెన్షన్: ఉప్పాల



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే పెన్షన్ 4000 ఇంటి వద్దకే అందిస్తామని బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు ఉప్పాల సాంబశివరావు అన్నారు. ఉమ్మడి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ ఆదేశాలతో బుధవారం మండలంలోని గుళ్ల పల్లి గ్రామంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు శంఖారావం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో తో అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుంది. వికలాంగులకు 6000 పెన్షన్, యువతకు నిరుద్యోగ భృతి కింద 3000, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ప్రతి సంవత్సరం రైతుకు 20,000 ఆర్థిక సహాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే కల్పిస్తుంది అని ఆయన తెలిపారు. కావున ప్రజలంతా సైకిల్ గుర్తుకే ఓటేసి అనగాని సత్యప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు కాటూరి నాగేశ్వరరావు, మొన్న, బుర్ర ఆంజనేయులు, సుభాని, ఆకురాతి సుబ్రహ్మణ్యం, కోట భార్గవ్, కాటూరి తిరుపతిరావు, మోర్ల సీతారామయ్య గౌడ్, తాతా సీతయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ పాలనలో జరిగిన మేలును వివరిస్తున్న ఈవూరు

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సమయం దగ్గర పడుతున్న కొద్దీ అధికార వైఎస్సార్సీపీ ప్రచారాన్ని మరింత ముమ్మరం చేసింది. నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రజలకు చేసిన మంచిని,సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రచారంలో ముందుకు సాగుతోంది.నియోజకవర్గ పరిధిలో వెళ్లిన ప్రతి చోట అభ్యర్థికి ప్రజలు పూలు, మంగళహారతులు తో ఘన స్వాగతం పలుకుతున్నారు. అడుగడుగునా బ్రహ్మరథం పడుతూ నీరాజనాలు అర్పిస్తున్నారు.అభ్యర్థి అవ్వాతాతలు,అక్కచెల్లమ్మలు ,యువతను ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలు తెలుసుకొంటూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. అవినీతికి తావులేకుండా సంక్షేమం అందాలన్న రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు...

**విద్యా, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో విద్యా, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గణేష్ అన్నారు.





చెరుకుపల్లి మండలం తూర్పు పాలెం, పూషాడపువారి పాలెం లో ఇంటింటా ప్రచారం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రకటించిన నవరత్నాల ప్లస్ మేనిఫెస్టోపై అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.2024 మేనిఫెస్టోతో రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.జగనన్న అమ్మ ఒడి పెంపు వల్ల పిల్లలను బడికి పంపిన ప్రతి తల్లికి ఐదేళ్లలో రూ.85 లు లబ్ది చేకూరుతుందన్నారు.సీఎం జగన్ పాలనలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాయని అన్నారు.ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు మళ్ళీ కొనసాగాలంటే జగనన్నను గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.సచివాలయ, వాలంటిర్ వ్యవస్థల ద్వారా దేశంలోనే తొలిసారిగా ఇంటికే పథకాలు,ప్రభుత్వ సేవలను చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు.జగనన్నను గెలిపించేం దుకు, వైఎస్సార్సీపీ కి మళ్ళీ పట్టం కట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మం డల పరిషత్ అధ్యక్షులు మత్తి దివాకర రత్న ప్రసాద్, సర్పంచ్ తూము వెంకట నాగ కోటేశ్వరరావు స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థుల విజయం కోరుతూ భట్టిప్రోలులో ప్రచారం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం,బిజెపి,జనసేన ఉమ్మడి శాసనసభ అభ్యర్థి గా మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, పార్లమెంట్ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్ ల విజయం కోరుతూ భట్టిప్రోలు గ్రామంలోని తెలుగుదేశం,బిజెపి,జనసేన పార్టీ నాయకులు భట్టిప్రోలులో 22 వ రోజైన బుధవారం భట్టిప్రోలు మెయిన్ బస్టాండ్ ప్రాంతం,అల్లూరు కాలవ కట్ట,బస్టాండ్ నుండి పోలీస్ స్టేషన్ వరకు తదితర ప్రాంతాలలో,భట్టిప్రోలు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించి,గాడి తప్పిన రాష్ట్రాన్ని మళ్ళీ బాగు చేయాలంటే కూటమి ప్రభుత్వం ఏర్పడేందుకు సహకరించాలని కోరారు.తుఫాను ప్రభావంతో డిసెంబర్ నెలలో నష్టపోయిన రైతులకు నేటి వరకు నష్టపరిహారం అందలేదన్నారు. కూట మి రూపొందించిన బడ్జెట్ ప్రజారాంజికంగా ఉంద న్నారు. పొదుపు సంఘాల మహిళలకు చేయూతనిధులు బటన్ నొక్కి నాలుగు నెలలు అయినా కూడా అందలేదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో నాయకులు బట్టు మల్లికార్జునరావు, యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు,వంగర



వీరయ్య,కనపర్తి సుందరరావు,డొక్కు శ్రీనివాసరావులు,యడ్ల జయశీలరావు, వక్కడాల ఆనంద్, కొలుసు శ్రీమన్నారాయణ,వంగర వీరయ్య,ఆదిన తాండవ కృష్ణ,ఇర్ఫాన్ బేగ్,కౌతరపు శివ నాగేశ్వరరావు,పోతన శివ నాగేశ్వరరావు, జనసేన నాయకులు యర్రంశెట్టి రవీంద్ర, యర్రంశెట్టి శంకర్,పోతాబత్తుని వెంకటకృష్ణ, ఓబులుశెట్టి రాంబాబు, కొలుసు శ్రీమన్నారాయణ, మాటూరు నాగేశ్వర రావు,మధు, నాగిశెట్టి సుబ్బారావు, ఇంతియాజ్,కుందేటి కోట్లు,కనపర్తి రమేష్,పోకూరి సురేంద్ర,వేల్పూరి వెంకట్రా వు,లంకా మురళి,బలిజేపల్లి అర్జునరావు,కంభం సుధీర్, ఊట్ల వెంకటేశ్వరరావు,సుబ్బు,యార్లగడ్డ పాండురంగారావు, పునుగుపాటి పున్నారావు,ఆదిన బసవన్నయ్య,ఆదిన తాండవ కృష్ణ, ఇంతియాజ్,కుక్కల గోపి,బడుగు సాంబశివుడు తదితర పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోన ను ఇంటికి పంపిద్దాం : గంటా అంజిబాబు

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: వైకాపా అధికారంలోకి రాపోతే సంక్షేమ పథకాలన్నీ రద్దవుతాయని ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, అసమర్థ ముఖ్యమంత్రి... అహంకారి ఎమ్మెల్యేలనుఇంటికి పంపిద్దామని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి గంట అంజిబాబు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం బాపట్ల మండలం స్టువర్టుపురం నుంచి వేదుల్లపలి మీదుగా కంకటపాలెం లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా కూడళ్లలో గంటా అంజిబాబు మాట్లాడుతూ ఒక చేత్తో రూ. వంద ఇచ్చి మరో చేత్తో రూ. వెయ్యి దోచేస్తున్న జగన్ మాయ మాటలకు ప్రజలు మోసపోవద్దు పిలుపునిచ్చారు. జూన్ 4 తర్వాత శంకరగిరి మాన్యాలే దిక్కన్నారు. ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. బాపట్ల లో కే టాక్స్ అమలు అవుతుందని అన్నారు. బాపట్లలో భవనం కట్టాలంటే ఎమ్మెల్యే కు ముడుపులు చెల్లించుకోవాలని అని అన్నారు. బినామీలని అడ్డం పెట్టుకొని బాపట్లలో ఇసుక



మాఫియా ద్వారా కోట్లను దండుకున్నాడని తెలిపారు. కార్యకర్తలకు సహాయం చేయలేని నిస్వార్థపరుడు కోన రఘుపతి అని ఎద్దేవా చేశారు.. రాష్ట్రం బాగుండాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మండల అధ్యక్షులు దోనెపూడి దేవరాజ్ శంకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్వీఆర్ కుమార్ భర్తీపూడి యూత్ ప్రెసిడెంట్ పట్టాభి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపి మిథున్ రెడ్డి లను అరెస్టు చెయ్యాలి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రతిపక్ష పార్టీ అభ్యర్థుల పైన దాడులు చేయించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డినీ అరెస్ట్ చెయ్యాలని కాపు ఉద్యమ నేత వేల్పూరి శ్రీనివాస రావుడిమాండ్ చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజక వర్గంలో సదుమ్ మండలము ఎర్రతివారిపల్లె కి ఎన్నికల ప్రచారం కోసం వెళ్లిన బిసివై పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ పైన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గూండాలు రాళ్ళు, కర్రలతో హత్యా ప్రయత్నం చేయడం జగన్ రాక్షస పాలన కు నిదర్శనమని సౌత్ ఇండియన్ కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాస రావు విమర్శిం చారు.కేంద్ర బలగాల వాహనాలు మీద దాడి,అనేక ప్రచార వాహనాలు ధ్వంసం,ఇళ్లకు నిప్పు పెట్టిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,గూండా లను అరెస్టు చేయాలన్నారు.ఎన్నికల ప్రచారం ను అడ్డుకొన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,పెద్దిరెడ్డి కుమారుడు మిథున్ రెడ్డి లను అరెస్ట్ చేసి ప్రశాంతముగా ఎన్నికల ను నిర్వహించాలని ఎన్ని కల కమిషన్ కు శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. చిత్తూరు జిల్లాకు చెందిన మిథున్ రెడ్డి కాకినాడ జిల్లా పిఠాపురంలో ప్రచా రం చేసే హక్కు ఉంటుంది గానీ, ఒక పార్టీ అధ్యక్షుడిగా ఉన్న రామచంద్ర యాదవ్ కు సొంత అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రచారం చేసుకునే హక్కు లేదా అని శ్రీనివాసరా వు ప్రశ్నించారు.

## కల్లుగీత కార్మికుడు మృతి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మం డలం యాజలి గ్రామంలో కల్లుగీత కార్మికుడుమృతి మృతి చెందారు. గ్రామా నికి చెందిన పొన్నూరు కోటేశ్వరరావు అనే వ్యక్తి రోజు లాగానే కల్లు గీయటనికి తాడి ఎక్కుతుండగా ఒక్క సారిగా ప్రమాదవశాత్తూ వెనక్కి పడిపోయారు. అది చూసిన అక్కడి ప్రజలు కోటేశ్వర రావును హుటాహుటిన వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ లు నిర్ధారించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కోటేశ్వరరావు మృతి పట్ల వైసీపీ యాజలి నాయకులు పేరాల వెంకట సురేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశా రు.ఈ విషయం పై పోలీసులను వివర ణ కోరగా మా దృష్టికీ రాలేదని తెలిపారు.

## నేడు మండలంలో గొట్టిపాటి లక్ష్మి ప్రచారం



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలో దర్శి నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రతినిధులు తెలిపారు. ఉదయం ఎనిమిది గంటలకు ఇండ్లచెరువు, భూమనపల్లి, రుద్ర సముద్రం, రామాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని సాయంత్రం లక్ష్మీపురం పోలేపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# మంచినీటి సమస్య పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత

**- ఎమ్మెల్యే గొట్టిపాటి**

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి పురపాలక సంఘంలో మంచినీటి సమస్య పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత కల్పిస్తానని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పట్టణంలోని 11వ వార్డులో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ బుధవారం సాయంత్రం ప్రతి ఇంటికి పర్యటిస్తూ



సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ స్థానిక సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు.మే 13న జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను బాపట్ల ఎంపీ అభ్యర్థిగా కృష్ణ ప్రసాద్ ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు, గతంలో అద్దంకి నియోజకవర్గం అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి పట్టణంలో అంతర్గత సిమెంట్ రోడ్లు వేయడం జరిగిందని అంతేకాక ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అనారోగ్యం బారినపడి వైద్యం చేయించుకునే స్తోమత లేని వేలాదిమందికి వైద్య సహాయం అందించడం జరిగిందన్నారు. పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు 85 కోట్ల రూపాయలు మంజూరు,టిడ్కో గృహాలు,ఎన్టీఆర్ గృహాలు పెద్ద ఎత్తున అందించి ప్రజలకు అండగా



ఉన్నామని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి ప్రాధాన్యతగా పట్టణ ప్రజల మంచినీటి సమస్యకు పరిష్కారాన్ని చూపుతానని హామీ ఇచ్చారు. ఫించన్ ప్రవేశం పెట్టిన ఘనత టిడిపిదేనని 35 ఫించన్ ఇచ్చింది అన్న ఎన్టీఆర్, దానిని చంద్రబాబు 75 రూపాయలు చేశారు. మరలా 2014 లో 200 పించన్ ను రూ.2 వేలు చేసిన పార్టీ తెలుగుదేశంపార్టీయేనని తెలిపారు,నారా చంద్రబాబు నాయుడు తిరిగి 2019 లో అధికారంలోకి వచ్చి ఉంటే ఒకేసారి రూ.3 వేలు ఫించన్ ఇచ్చేవారని, వెయ్యి రూపాయిలు పెంచడానికి జగన్ రెడ్డికి ఐదేళ్లు పట్టిందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఏప్రిల్ నెల నుంచే రూ.4 వేలు ఫించన్ ఇస్తామన్నారు.



వికలాంగులకు రూ.6 వేలు ఇస్తామని చెప్పారు.గత నెలలో ఫించన్లు ఇంటివద్దనే ఇవ్వాలని చెబితే ఇవ్వకుండా 33 మంది వృద్దులను చంపేశారని ఇవన్నీ ప్రభుత్వ హత్యలేనని అన్నారు. వాలంటీర్ వ్యవస్థకు టిడిపి వ్యతిరేకం కాదని, వాలంటీర్లకు ఇచ్చేది ప్రజల సొమ్ము కనుక ప్రజల సొమ్ము తీసుకుంటూ వైకాపాకు పనిచేసే వాలంటీర్లలను ఎన్నికల విధుల నుండి దూరంగా ఉంచమన్నాం అంతేకానీ మాకు ఎవరిపైనా కోపం లేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాలంటీర్లకు రూ.10 వేలు జీతం ఇస్తామని, వారి విద్యా అర్హత పట్టి శిక్షణ ఇచ్చి ఉన్నత ఉద్యోగాలు పొందేలా తర్ఫీదును ఇస్తామన్నారు. తెలుగుదేశం పేదల పార్టీ అని, కూటమి అధికారంలోకి వస్తూనే అన్ని వర్గాలను మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన,బిజెపి నేతలు, కార్యకర్తలు, గొట్టిపాటి అభిమానులు, పాల్గొన్నారు.

# త్వరలో రైతన్న కష్టాలు తీరుతాయి

**- ఎన్డీయే కూటమి గెలుపుకు అండగా నిలవాలి - దర్శి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి**

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బెల్లంకొండవారి పాలెం, కొత్తపాలెం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, మాజీ ఇంచార్జి పమిడి రమేష్ లక్ష్మి మాట్లాడుతూ రైతులను దగా చేసిన వైసీపీకి ఓటేస్తారా ఐదేళ్లలో రైతుల వైసీపీ ప్రభుత్వంలో ఎంత నష్టపోయారో మీ వేదన చూస్తే నాకు అర్థం అవుతుంది. తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తన ఎన్నికల ప్రచారంలో బుధవారం ఉదయం బెల్లంకొండవారిపాలెం, కొత్త పాలెం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. అమె మాట్లాడుతూ మిర్చి పంటతో పాటు కూరగాయల పంటలు పండిస్తూ ఉంటారు కూరగాయలు నిల్వ చేసుకోవడానికి కోల్డ్ స్టోరేజీలు కూడా అందుబాటులో లేవు మేము రైతు పక్షపాతిగా చెబుతున్నాము. రాబోయే చంద్రబాబు ప్రభుత్వంలో ఏ రైతుకు నష్టం వాటిల్లకుండా బాధ్యత తీసుకుంటాం దర్శి ప్రాంతంలో మిర్చి కూరగాయల పంటలకు నిల్వ చేసుకునే విధంగా కోల్డ్ స్టోరేజీల నిర్మాణానికి ప్రభుత్వం నుండి సహాయం అందిస్తాం. సాగు తాగునీటి అవసరాలు తీర్చే





లక్ష్యంతో దర్శి ప్రాంతంలో ప్రజల కష్టాలు తీర్చేందుకు మీ బిడ్డగా మీ చెల్లిగా మీ ఇంటి బిడ్డగా మీ ఆడబిడ్డగా మీ గొట్టిపాటి వారసురాలుగా మీ ఇంటికి వచ్చాను ఆదరించండి అభిమానించండి. మా తాత గొట్టిపాటి హనుమంతరావు, మా నాన్న నరసయ్య ఓటమి ఎరుగని ప్రజానాయకుడు మా బాబాయి గొట్టిపాటి రవికుమార్ దర్శి ప్రాంతంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేసిన సేవ నాకు అందరూ చెబుతూనే ఉన్నారు. నేను నాలుగో తరం వారసురాలుగా చెబుతున్నాను మీకు మాట ఇస్తున్నాను నేను సేవ చేస్తాను మీ సేవకురాలుగా పని చేస్తాను నేను ఇక్కడే ఆసుపత్రి



పెడతాను డాక్టర్‌గా ప్రజలకు నా సేవలు ఎప్పుడు అందుబాటులో ఉండే విధంగా పనిచేస్తాను. నన్ను నమ్మండి మీ బిడ్డగా ఆదరించండి ఆశీర్వదించండి అభిమానించండి. ఈ ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి నాతోపాటు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డిని కూడా గెలిపించమని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఇంచార్జీ గుమ్మడి సాయి పార్టీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, జనసేన పార్టీ సమన్వయకర్త యర్రంశెట్టి చిరంజీవి, పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు మనం రమేష్ బాబు, శాగం కొండారెడ్డి, వల్లవునేని సుబ్బయ్య, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి వేణు బాబు సీనియర్ నాయకులు మేడగం వెంకటేశ్వర్ రెడ్డి, కైపు రామ కోటిరెడ్డీ, గ్రామ పార్టీ అధ్యక్షుడు మారం వెంకా రెడ్డి, కైపు నాగార్జున రెడ్డి, జన సేన నాయకులు తోట కృష్ణ, తూము రవి, పుట్టా నరసింహారావు, రాచకొండ వెంకట రావు, వెలుగు సుబ్బారావు, పాశం సూరిబాబు, వై.సుధాకర్ రెడ్డి, జాస్తి గిరిబాబు, గోపి రెడ్డి వెంకటేశ్వర (చందన) శానే ఆంజనేయులు, రామ లక్ష్మయ్య, యారం వెంకటేశ్వర్ రెడ్డి, డా కిశోర్, జనసేన వీర మహిళ ఎమ్.సుజాత, పాలెం అంజి రెడ్డీ, వీర నాగిరెడ్డి పాల్గొన్నారు.

# ఇది విధ్వంసానికి, అభివృద్ధికి మధ్య పోరాటం

**- ఎవరికి ఓటువేయాలో ఆలోచించండి**

**- రాష్ట్రాన్ని పునర్నిర్మించాలంటే చంద్రబాబు రావాలి**

**- దారం మాల్యాద్రి ఆధ్వర్యంలో ఎన్‌డిఏ కూటమికి భారీమద్దతు**

కందుకూరు,మేజర్‌న్యూస్: రాబోయే ఎన్నికల కోసం జట్టుగా ఏర్పడి, ప్రజల ముందుకి వచ్చిన తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమికి ప్రజా మద్దతు వెల్లువెత్తుతోంది. కందుకూరు పట్టణంలో, ఇటీవల జనసేన పార్టీలో చేరిన ప్రముఖ వైసిపి నాయకుడు దారం మాల్యాద్రి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో స్థానికులు జనసేన పార్టీలో చేరి తద్వారా కూటమికి మద్దతు ప్రకటించారు. పట్టణంలోని బలిజపాలెంలో జరిగిన కూటమి ఆత్మీయ సమావేశం నిర్వహించగా నియోజకవర్గ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం, ఒంగోలు మున్సిపల్ మాజీ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల కందుకూరు వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో







కలపటంపై నోరు మెదపలేదని విమర్శించారు. కందుకూరు అభివృద్ధిపై వైసీపీ నేతలకు చిత్తశుద్ధి లేదని, అభివృద్ధిని కాంక్షించే కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పవన్ కళ్యాణ్ రాకతో యువతలో ఉత్సాహం వచ్చిందన్నారు. శివరాం మాట్లాడుతూ మూడు పార్టీల కలయిక రాష్ట్రంలో ప్రభంజనాన్ని సృష్టించబోతోందని అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. మంత్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ గంజాయి, మద్యం మత్తులో యువత జీవితాలు నాశనం



అవుతున్నాయని, దీనికి అంతటికి జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు పాలనే కారణమన్నారు. ప్రతి ఒక్కరూ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేయాలని కోరారు. దారం మాల్యాద్రి ఆధ్వర్యంలో దారం కృష్ణ, వెంకటరమణయ్య, మధు, గోకరాజు శ్రీను, హరికృష్ణ, నరసింహం, ఏకాంబరం చినమస్తాన్, మేడా మధు నరసింహారావు, పంది మాలకొండయ్య, ఏకాంబరం శ్రీను, సాయి, శెట్టి కొండయ్య, నరసింహారావు, కామాక్షి నాయుడు, నారిశెట్టి కృష్ణారావు, దామా సాంబయ్య, కోటు వెంకటరమణ త్రిపురం సాంబయ్య, ఇంకా భారీ సంఖ్యలో కూటమికి మద్దతు తెలిపారు. అంతకుముందు స్థానిక పడమర ముఖ శివాలయంలో నాగేశ్వరరావు, ఇతర నేతలు ప్రత్యేక పూజలు చేశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, వార్డు అధ్యక్షుడు పాలంకి ప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు అల్లం వెంకటేశ్వర్లు, ఉన్నం వీరాస్వామి, జనసేన జిల్లా నాయకులు డేగా దొరస్వామినాయుడు, ఇంకా మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.










# బందిపోట్లను మించిన దోపిడీ

**మొదటి పేజీ తరువాయి** పెరిగిపోయాయి. బియ్యం, పప్పు, వంట నూనె, చెక్కర చేదయ్యింది. బందిపోట్లను మించి రాష్ట్రంలో వైకాపా నేతలు దోపిడీకి పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు.

జగన్ ఒక దళారి, ప్రజల పొట్ట కొట్టాలో తెలిసిన వ్యక్తి. ప్రజల బలహీనతను సొమ్ము చేసుకున్నాడు. క్వార్టర్ రూ.65 ఉన్న మద్యం ధర నేడు రూ.200లకు పెరిగింది. తోపుడు బండ్లలో ఆన్‌లైను ఉంటే మద్యం షాపులో ఆన్‌లైన్ ఉందా? మ్యానిఫాక్చర్, హెూల్ సేల్, రిటైల్ మనుషులందరూ జగన్ వాళ్లే. పేదవాళ్ల రక్తం తాగుతున్నారు. దేశంలో ఎక్కడా లేని బ్రాండ్లు ఏపీలోనే ఉన్నాయి. అదే జే బ్రాండ్ అంటే జగ్గు భాయ్ బ్రాండ్లు తెచ్చారు. నాసిరకం మద్యంతో 30 వేల మంది ఆడ బిడ్డల తాళిబొట్లు తెంచారని ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం మొదలు**

ఒకప్పుడు ఇసుక ఉచితంగా దొరికేది. ఇప్పుడు ట్రాక్టర్ ఇసుక రూ.5000 పెంచేశారు. 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు పని లేకుండా ఆత్మహత్యలు చేసుకున్నారు, రోడ్లు పాలయ్యారు. కానీ జగన్‌కి ఏమాత్రం లెక్కలేనితనం, బెదిరించి భయభ్రాంతులకు గురి చేసి ఈ రాజ్యాన్ని నియంతలా పాలించాలనుకుంటున్నాడు. జగన్ అహంకారి, సైకోకి తోడు విధ్వంసమే అలవాటు. ఏ ముఖ్యమంత్రి అయినా మంచి సాంప్రదాయంతో పాలన చేయాలని, జగన్ మాత్రం ప్రజావేదిక కూల్చివేసి పాలన మొదలుపెట్టాడని దుయ్యబట్టారు. బందిపోట్లకు మించిన దోపిడీ. ఇసుక, మైనింగ్, లిక్కర్, లాండ్ మాఫియాల రాజ్యం. ఎక్కడ చూసిన ప్రైవేట్ ఆర్మీ, మరొక వైపు పోలీసుల వత్తాసు, సెటిల్ మెంట్లు జరిగాయన్నారు.

**డ్రైవింగ్ తెలియక రివర్స్ పాలన**

ఈ దుర్మార్గులను తుదముట్టించి ప్రజాస్వామ్యం నిర్మాణం చేసే బాధ్యత కూటమిది. పరిపాలన తెలిసిన వాడు ఒక పద్ధతి ప్రకారం సంక్షేమానికి తోడు అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఉంటుంది. కానీ ఈ ముఖ్యమంత్రికి పరిపాలన చేతగాని దద్దమ్మ, డ్రైవర్‌కి డ్రైవింగ్ తెలియకపోతే రివర్స్ గేర్‌లో వెనక్కి వెళ్లినట్లు రాష్ట్రంలో రివర్స్ పాలన జరుగుతుందని హేళన చేశారు. ఏ శాఖ అయినా పని చేస్తుందా? స్కూళ్లకు రంగులు కొడితే పిల్లలకు చదువు వస్తుందా? ఒక టీచర్‌ని నియమించ లేదు? టీచర్లను బ్రాందీ షాపుల దగ్గర కాపలా పెట్టాడని దుయ్యబట్టారు. విద్య విలువ తెలియని వ్యక్తి గురువును కూడా అవమానించారని ధ్వజమెత్తారు.

**రాజధాని పేరు చెప్పలేని దౌర్భాగ్యం**

అభివృద్ధి, సంక్షేమాలను ముందుకు తీసుకువెళ్లే సత్తా ఉన్న కూటమి 2047కి దేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉండాలని వికసిత్ భారత్‌లో ఒక విజన్ తయారు చేశారు. నాడు గతంలో 2020 విజన్



తయారు చేశాను. నాడు నేను అనుకున్న పనులన్నీ హైదరాబాద్‌లో నెరవేరాయి. నేడు ఆ ప్రాంతం తెలంగాణకు ఉండిపోయింది. హైటెక్ సిటీ, ఔటర్ రింగ్ రోడ్డు, ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్టు నిర్మిస్తే తరువాత రాజశేఖర్ రెడ్డి ఏది కూల్చేయలేదు. కానీ జగన్ ప్రజావేదిక కూల్చి అమరావతిని ద్వేషంతో నాశనం చేశారని గుర్తుచేశారు.

**భూచట్టాన్ని తెచ్చినందుకు జగన్ క్షమాపణలు చెప్పాలి**

జాబు రావాలంటే బాబు రావాలి. మేము రావాలంటే కూటమికి ఓటు వేయాలి. సైకోని ఇంటికి పంపించాలని అందరిలో కసి ఉండాలి. ఎండ ఉందని ఏమారితే కొంపలు కూలిపోతాయి. మొన్నటి వరకు బలవంతంగా సెటిల్‌మెంట్లు చేసి ఆస్తులు రాసుకున్నారు. ఇప్పుడు కొత్తగా జగన్ ల్యాండ్ గ్రాబియింగ్ యాక్ట్ తీసుకొచ్చారని, మీరు ఓటు వేస్తే మీ ఆస్థి గోవిందా గోవిందా అని, వైకాపా వచ్చిన తర్వాత మీ ఆస్థి లాక్కోవడానికి బెదిరించేవాళ్లు ఇప్పుడు ఆ పని లేదా రికార్డు మార్చివేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒంటిమిట్టలో రికార్డులు తారుమారు చేస్తే కుటుంబం ఆత్మహత్య చేసుకుందని వాపోయారు.

**చీరాల నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం**

ప్రతి గ్రామానికి తాగు నీటి సమస్య పరిష్కరిస్తాం. కుళాయి ద్వారా సురక్షిత మంచి నీరు ఇస్తాం. పంట కాలవలు రిపేర్ చేయలేని వ్యక్తి మూడు రాజధానులు కడతారంటా? తోటవారి ఎత్తిపోతల పథకానికి కృష్ణ నీరు అందిస్తాం.వ్యాపారస్థులను అన్ని విధాలుగా ఆదుకుంటాం. వైకుంఠపురం రైల్వే బ్రిడ్జ్, పేరాల రైల్వే బ్రిడ్జ నిర్మిస్తాం. చేనేతలను ప్రోత్సహిస్తాం. టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం. సముద్రమే పొంగి ఇక్కడకు వచ్చిందా అన్న సందేహం కలుగుతుంది. మే 13న తిరుగుబాటుగా తయారయ్యి వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించి బంగాళఖాతంలో కలిపేసి మన భవిష్యత్ ని మళ్లీ ముందుకు తీసుకుపోవాలన్నారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా అభ్యర్థులు ఏలూరి సాంబశివరావు, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, వేగేశన నరేంద్రవర్మ, ఎంపి అభ్యర్థి కృష్ణప్రసాద్, పార్టీ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గానికి అదనపు బ్యాలెట్ యూనిట్లు : జిల్లా కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సప్లిమెంటరీ ర్యాండమినేషన్ ద్వారా ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గానికి అదనపు బ్యాలెట్ యూనిట్లను జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ కేటాయించారు. బుధవారం ప్రకాశం భవనంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్లైన్లో ఈ ప్రక్రియను ఆయన నిర్వహించారు. ఒంగోలు, గిద్దలూరు, మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గాలలో 15మంది కంటే ఎక్కువ అభ్యర్థులు పోటీ చేస్తుండడంతో కంట్రోల్ యూనిట్‌కు రెండు బ్యాలెట్ యూనిట్లను అనుసంధానం చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మంగళవారం సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ నిర్వహించి అందుబాటులో ఉన్న బ్యాలెట్ యూనిట్లను మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గాలకు ఆయన కేటాయించిన విషయం తెలిసిందే. ఇదే క్రమంలో జిల్లాలో రిజర్వులో ఉన్న బ్యాలెట్ యూనిట్లను కూడా సప్లమెంటరీ ర్యాండమైజేషన్ ద్వారా ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గానికి బుధవారం 311 కేటాయించారు. వెంటనే బ్యాలెట్ యూనిట్లను ర్యాండమైజేషన్ ప్రకారం వేరుచేసి ఈ నియోజకవర్గానికి స్ట్రాంగ్ రూముగా ఉన్న రావు అండ్ ఇంజనీరింగ్ కాలేజీకి అధికారులు తరలించారు. ఈ ప్రక్రియలో డిఆర్ఓ ఆర్. శ్రీలత, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి డీ. క్రాంతికుమార్, తెలుగుదేశం పార్టీ నుంచి కాలేషా, కాంగ్రెస్ పార్టీ నుంచి రసూల్, బిజెపి నుంచి బి.రాజశేఖర్, గుర్రం సత్యనారాయణ, జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపునకు అండగా నిలవాలి

**అన్నవరప్పాడులో ముస్లీం మత పెద్దలతో ఎంపి అభ్యర్థి ఈదా సుధాకర్‌రెడ్డి**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గెలుపుకు అండగా నిలవాలని పార్లమెంట్ అభ్యర్థి ఈదా సుధాకర్‌రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బుధవారం మధ్యాహ్నం ఒంగోలులో అన్నవరంపాడులో పర్యటించారు. మసీదులో ముస్లీం మత పెద్దలతో కలిసి మాట్లాడారు. మళ్లీ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ముస్లీంలకు ఉండే 4 శాతం రిజర్వేషన్లు కూడా తొలగిస్తారని అన్నారు. అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతు ఋణమాఫితో పాటు ప్రతీ పేద కుటుంబంలో ఒక మహిళ ప్రతి నెల రూ 8,333లు ఇస్తుందన్నారు. 'మోడీ పోవాలి రాహుల్ రావాలి' అనే నినాదంతో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్‌కు ఓటు వేసి ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గంలో నన్ను గెలిపించాలని ఈదా కోరారు.

# పోలీసు సిబ్బంది సమన్వయంతో పని చేయాలి

**ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలి**

**సిఏపిఎఫ్ అధికారులతో జిల్లా ఎస్పీ**






ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా పోలీస్ సిబ్బంది సమన్వయంతో ఎన్నికలు ప్రక్రియ సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో తమ వంతు పాత్ర పోషించాలని జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ సూచించారు. సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో జిల్లాకు కేటాయించిన సిఏపిఎఫ్ అధికారులతో జిల్లా పోలీసు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. జిల్లా నైసర్గిక, భౌగోళిక విస్తీర్ణం, సరిహద్దులు అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల వివరాలు తెలియజేసి ఎన్నికల సమయంలో నిర్వహించాల్సిన విధుల గురించి దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ప్రజల్లో ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన తమ ఓటు హక్కును ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా ప్రజలకు భరోసా కల్పించేలా ఫ్లాగ్ మార్చ్ చేయాలన్నారు. అక్రమ నగదు, మద్యం, ప్రలోభ వస్తువులకు అడ్డుకట్ట వేసేలా స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకుంటూ చెక్పోస్టుల వద్ద అప్రమత్తంగావెహికల్ చెకింగ్ చేయాలని, ఈవీఎం వివిప్యాడ్ భద్రపరిచే స్ట్రాంగ్ రూముల వద్ద పకడ్బందీగా ప్రహారా కాయాలని, పటిష్ట బందోబస్తు నిర్వహించాలని సూచించారు. స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి ఎన్నికల ముందు, పోలింగ్ రోజు,ఎన్నికల తరువాత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడటమే లక్ష్యంగా ఎలక్షన్ కమిషన్ వారి నియమ నిబంధనలను అనుసరిస్తూ సమర్థవంతంగా, నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలు అల్లర్లు జరగకుండా ఎన్నికలు సజావుగా, సాఫీగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో తమ వంతు పాత్ర పోషించాలని ఎస్పీ సూచించారు. ఈ సమావేశంలో బిఎస్ఎఫ్ కమాండెంట్ కె.హెూమ్‌శ్వర్ సింగ్, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, డిప్యూటీ కమాండెంట్ జయకుమార్, ఒంగోలు డిఎస్పీ కిషోర్ బాబు, దిశా డిఎస్పీ శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్, ట్రైనీ డిఎస్పీ షేక్ షహబాజ్, బిఎస్ఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

## దోపిడీ లేని సమాజాన్ని స్థాపించాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కార్మికులు ప్రజలు సృష్టించిన జాతీయ సంపద కొంతమంది వ్యక్తుల చేతుల్లో మూలన పడి ఉందని, అసమానతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయని, భారతదేశం ఇప్పుడు ప్రపంచంలోని అత్యంత అసమాన సమాజాలలో ఒకటిగా ఉందని జిల్లా సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య అన్నారు. బుధవారం మేడే జెండా ఆవిష్కరణ వెలిగండ్ల మండల కేంద్రం ప్రజా సంఘాల కార్యాలయము నందు జెండావిష్కరణలో పాల్గొని వారు మాట్లాడుతూ 1886లో అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి హక్కులు సాధించుకున్న రోజే మేడే అని వారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సోదరులు పత్తిపాటి యానాది రావు, ఏ.రంగస్వామి, బాల కాశి, పి.రవి, రాజేష్, ఖాజావలి, రంజాన్, బాల కాశయ్య, కారుమంచి సిద్దయ్య, నాగేశ్వరరావు, ఏ.చిన్న రంగయ్య, రాయల కాసిం పేరా, కత్తి మోషే, రాయల చిన్నమ్మి, ఏ.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### సత్యశోధన ఆద్వర్యంలో ....



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సకల దేశాల, మతాల, కులాలకు అతీతంగా కార్మికులందరూ ఏకమయ్యారు అనే సందేశాన్ని మే డే ఇచ్చిందని విశ్రాంత యస్.బి.ఐ ఉద్యోగి లేళ్ళ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం నాడు యన్.జి.ఓ హెరీం సమీపములో సత్యశోధన సమాజ హిత బావాల ప్రచార సంస్థ ఆద్వర్యంలో జరిగిన మేడే వేడుకలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. 1848 వ సంవత్సరంలో సోవియట్ దేశంలో కమ్యూనిస్టుపార్టీ వారు ఈ మే డే భావనను తీసుకువచ్చారని తెలిపారు. ఆ దరిమిలా ఇది ప్రపంచ కార్మికులందరిని ఏకం చేసిందన్నారు.1917 సం?లో కార్మికులందరూ ఏకమై మే డే గా జరుపుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో యన్.జి.ఓ అసోసియేషన్ అధ్యక్షులు పల్లప్రోలు నాగేశ్వరరావు, సత్యశోధన సంస్థ ఉపాధ్యక్షులు మంకిన సాంబశివరావు, సంస్థ ప్రధాన కార్యదర్శి రౌతు వేణు గోపాల్, సంస్థ కార్యవర్గ సభ్యులు గుంటూరు జాన్ సురేష్ కుమార్, కట్ట ఆనంద్, గేర రమేష్ బాబు,ముత్యాల రామకృష్ణ, అడే పద్మరాజు, పి. వెంకటేశ్వర్లు, శెట్టి సురేష్, మద్దిబోయిన వెంకట్, తమలపాకుల ప్రకాష్, మూకిరి జాన్, బండికళ్ల బాబురావు, యాతం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు



కనిగిరి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రిజిస్టర్ నంబర్ 1104 కనిగిరి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసు సమీపంలోని యూనియన్ కళా ప్రాంగణంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే ఉత్సవాలలో భాగంగా కనిగిరి డివిజన్ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్.హరిబాబు, ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ మాట్లాడుతూ కార్మికులు అంతా ఐక్యంగా ఉండి సంస్థ అభివృద్ధి బాటలో నడిచేందుకు సమిష్టగా పనిచేయాలన్నారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.ఉమ కాంత్ మాట్లాడుతూ కార్మికులు అంత ఐక్యం గా ఉంటేనే వారి సమస్యలు పరిష్కరించు కోవటానికి వీలవుతుంధ్గన్నారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్, క్రిష్ణ కు మార్, రమేష్, అబ్దుల్ కరీం, మల్లయ్య, శ్రీనివాసులు, వలిబాషా, రమణయ్య, డివజన్‌లోని కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా మే డే జరిపిన మున్సిపల్ వర్కర్స్ యూనియన్

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మేడే సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అనుబంధ సంస్థ ఏఐటియుసి ట్రేడ్ యూనియన్ కార్మికుల సమక్షంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోటి దాస్ జండా ఎగరవేశారు. మేడే స్ఫూర్తితో కార్మిక హక్కులను కాపాడుకోవాలి ప్రపంచ కార్మిక దినం మేడే స్ఫూర్తితో కార్మిక హక్కులను రక్షించుకోవాలని, అందుకు మే 13న జరుగుతున్న ఎన్నికల్లో కార్మికవర్గ నాయకులను గెలిపించుకోవాలని కోటి దాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దాస్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న కార్మికవర్గం పండుగ మేడే విజయవంతంగా జరుగుతుందన్నారు. కార్మికరాజ్యం వచ్చినప్పుడే కార్మికులకు పూర్తి హక్కులను రక్షించుకో



లగుతామని, పటిష్టంగా అమలు జరుగుతా యన్నారు. ప్రస్తుతం నరేంద్రమోడీ ప్రభుత్వం ఇప్పటికే కార్మికులకు ద్రోహం చేసే విధంగా కార్మికచట్టాలన్నీ యజమానులకు అనుకూలంగా మార్చివేసిందన్నారు. దేశంలో ఉండే ప్రభుత్వరంగ సంస్థలను సైతం అంబానీ, అధానీ, జిందాల్ వంటి కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతుందన్నారు. రాజ్యాంగ హక్కులకు భంగం కలిగిస్తుందన్నారు. ఇటువంటి కార్మిక వ్యతిరేక ప్రభుత్వానికి రాష్ట్రంలో టిడిపి, వైసిపి, జనసేన పార్టీలు దాసోహమవుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో కార్మిక లేబర్‌కోడ్స్ రద్దుచేస్తామని, స్టీల్‌ప్లాంట్, ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేటీకరించమని, కనీసవేతనాలు అమలు చేస్తామని చెబుతున్న సిపిఐ, కాంగ్రెస్, ఆప్, సిపిఎం పార్టీలతో కూడిన ఇండియా కూటమిని గెలిపించుకోవా ల్సిన అవసరాన్ని గుర్తుజే సారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూని యన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు డివి సుబ్బారావు, సెక్రెటరీ డొక్కా మాల్యాద్రి, జాయింట్ సెక్రెటరీ పి కామాక్షి, ఆర్గనైజర్ ఎన్ సత్యవతి, ఎస్ దుర్గ, డి దుర్గా, సాల్మన్, అంకాలు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడిదారుల కట్టే పన్ను కూడా శ్రామికుల శ్రమ: మేకల ప్రసాద్

బాపట్ల రూరల్,మేజర్‌న్యూస్: మే డే స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినం ను, కార్మిక చట్టాలు ,హక్కులను కాపాడుకోవాలి. కార్మిక వర్గ ఐక్యతను బలపరచాలి. పెట్టుబడిదారీ వ్యవస్థను కూల్చడానికి కార్మికులు ఒక్కరే కాకుండా రైతాంగం, వ్యవసాయ కార్మికులు ఉపాధ్యాయులు, ఉద్యోగులను సైతం ఉద్యమాలకు కదిలించాలి. శ్రమ చేసే మనుషులని ఎదురు తిరగనివ్వకుండా అణచిఉంచే కార్యక్రమం పాలకవర్గాలతో పాటు నడిచే కొన్ని ట్రేడ్ యూనియన్లు కూడా కార్మికులను అణచివేసే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో బాపట్ల కార్యదర్శి మువ్వల పల్లవి, ఐఎఫ్టియు నాయకుడు ఎ. శ్రీను ఏకేఎంఎస్ నాయకులు ఎంపీ రంజాన్ పిఓడబ్ల్యూ




జిల్లా అధ్యక్షులు జె.కల్పన . (పి.వొ.డబ్లు) పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు పలివెళ్ళ శివపార్వతి, పి ఓ డబ్ల్యు నాయకులు నాగూర్ బి వెంకాయమ్మ పిడిఎస్యు నాయకులు విజయ్ తదితరులు పాల్గొని మాట్లాడినారు.

## కార్మికులందరికీ మే డే శుభాకాంక్షలు: గంటా అంజిబాబు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: కార్మికుల ఐక్యతతోనే రాష్ట్రం బాగుపడుతుందని బాపట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గంటా అంజిబాబు అన్నారు.బాపట్ల పట్టణంలోని ఎఫ్ సి ఐ గోడౌన్ లో ఉన్న కార్మికుల వద్దకు గంట అంజిబాబు వెళ్లి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్మికులకు గంట అంజిబాబు మిఠాయి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంటా అంజిబాబు మాట్లాడుతూ ముందుగా కార్మికులందరికీ ప్రపంచ 138వ మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి కార్మికులను తీవ్రస్థాయిలో ఇబ్బంది పెడుతున్నారని అంజి బాబు పేర్కొన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వాలు కార్మికులను పూర్తిస్థాయిలో అణగదొకుతూ కేవలం అదాని, అంబానీ, లకు మాత్రమే వత్తాసు పలుకుతూ వారితో స్నేహం చేస్తున్నారని గంటా అంజిబాబు మండిపడ్డారు. ఈనెల 13వ తేదీన జరగబోయే ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థి



అయిన తనకు సహకరించాలని గంట అంజిబాబు కార్మికులను కోరారు ఎందుకంటే కార్మికులకు ఎప్పుడు అండగా ఉండేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ధోనీపూడి దేవరాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ రెడ్డి,సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు జెల్డి భాగ్య శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మే డే జెండా ఆవిష్కరించిన వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: శ్రమజీవుల విజయానికి కార్మికుల ఐక్యతే ప్రధాన ఆయుధమని అలుపెరుగని తమ పోరాటం ద్వారా చాటిచెప్పిన కార్మికుల త్యాగాలు కొనియాడదగినవని, తమ హక్కుల కోసం ఉద్యమించి, వారు సాధించిన ప్రగతి ప్రతిఫలమే ప్రపంచ కార్మిక దినోత్సవమని బాప ట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.వి. శ్రీనివాస రావు అన్నారు. వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో జరిగిన ప్రపంచ కార్మిక దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మే డే ప్రజా పండు గనీ, కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనంగా నిలవడ మేకాక వారి జీవి తాలకు కొత్త వెలుగులు ప్రసాదించిన దినమని, ఇటువంటి అంతర్జాతీయ ఉత్సవాన్ని ప్రతి యేటా క్రమం తప్పకుండా నిర్వహించడం కష్ట జీవుల ఔన్నత్యాన్ని గుర్తించడమేనని, అంతేకాకుండా చిరస్మరణీయమైన వారి సేవలకు ఇది నిజ నివాళి అని ఆయన అన్నారు. వ్యవసాయ కళాశాల టైమ్ స్కేల్ యూనియన్ నిర్వహించిన ఈ కార్యక్ర మంలో తొలుత ఆయన మే డే పతాకాన్ని ఆవిష్కరించారు. ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో విధులు నిర్వహిస్తున్న



కార్మికుల సంక్షేమం కోసం విశ్వవి ద్యాలయం కట్టుబడివుందని, విశ్వవిద్యాలయ ఉత్తర్వులను అనుసరిం చి వారికి అన్ని సౌకర్యాలను వ్యవసాయ కళాశాల కల్పిస్తుం దన్నారు. కార్మిక శ్రేణులు కలసికట్టుగా చిత్తశుద్ధితో తమ సేవలందించి కళాశాల ఉన్నతికి దోహదపడాలని కోరా రు. ఈ కార్యక్రమంలో కళాశాల డిప్యూటీ డైరెక్టర్ టి. సత్య నారాయణ, ఏ-సెక్షన్ సూపరింటెండెంట్ వై. అప్పారావు కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. టైమ్ స్కేల్ యూ నియన్ కార్యదర్శి చేగూడి బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు.బాపట్ల జిల్లా నాయకులు, వ్యవసాయ కళాశాల బాప ట్ల జోన్ టైమ్ స్కేల్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో మేడే వేడుకలు

దొనకొండ, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో బుధవారం మేడే వేడుకలు పలు కార్మిక సంఘాల నాయకుల మండల సిఐటియు కార్యదర్శి చిరుపల్లి అంజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కుందుర్తి చిన్న నరసయ్య జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి కర్ణ హనుమయ్య, పంచాయతీ



కార్మికులు, హమాలీలు, ఆటో కార్మికులు, బిల్డింగ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మే డే వేడుకలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: కార్మిక వర్గ దినోత్సవమైన 'మేడే'ని స్ఫూర్తిగా తీసుకొని కార్మిక హక్కుల కోసం పోరాడాలని తూర్పు గంగవరం మోటార్ ఫీల్డ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్ మస్తాన్ అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా తూర్పు గంగవరం మోటర్ ఫీల్డ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు పల్లెవాడ సుబ్రహ్మణ్యచారి, తూము లక్ష్మి నారాయణ, ఉపాధ్య క్షులు గిరిబాబు, కార్యదర్శి వెంకటే శ్వర్లు, ప్రధాన కార్యదర్శి నరసింహారా వు, ట్రెజరరీ కనిగంటి వెంకటేశ్వర్లు, సీని యర్ మెకానిక్ దొమ్మేటి శ్రీనివాసరావు, లంకోజు భాస్కరరావు, మోహన్, పోలరా వు కొండలు, సలాం, అమాన్, వెంకీ, కాలేష్, దొంతు శ్రీను, బాలరాజు, సైదా, రవి, మస్తాన్, టు విలర్ సీనియర్ మెకా నిక్ మస్తాన్, షేక్ బేరి, కాలేషావలి, విఘ్నేష్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## మండలంలో మేడే వేడుకలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాలలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎఐటియుసి కార్యాలయం వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు బండారు శ్రీనివాసరావు ఎఐటియుసి జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ప్రాణాలను త్యాగం చేసి సాధించుకున్న చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దు చేసి కార్మికుల శ్రమను కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల చట్టాలను కాపాడుకునేందుకు రానున్న ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఓబులశెట్టి రవేంష్,వి.శ్రీనివాన రావు,అవ్రేంష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి - టిడిపిని గెలిపించండి

### - ఎన్నికల ప్రచారంలో కూటమి నేతలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంతో రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం కోసం సైకిల్ గుర్తు మీద ఓటువేసి టిడిపి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని మండల తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని డిజిపేట



పంచాయతీలో విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలు అదేవిధంగా టిడిపి ఉమ్మడి మ్యానిఫెస్టోను వివరిస్తూ చదువుకునే పిల్లల ప్రతివిద్యార్థికి తల్లులకు తల్లికివందనం కింద 15వేలు, సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, రైతులకు ఆర్థికసాయం కింద సంవత్సరానికి 20వేలు, ప్రతి మహిళకు నెలకు 15వందలు, మహిళలకు ఉచితబస్సుప్రయాణం,నిరుద్యోగ యువతకు నెలకు 3వేలు నిరుద్యోగ భృతి యువతకు ఉద్యోగవకాశాలు ఇవ్వనున్నట్లు అదేవిధంగా మంగళవారం ప్రకటించిన ఉమ్మడి మేనిఫెస్టోతో రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి రాష్ట్రంలో రామరాజ్యం స్థాపనకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడటానికి టీడీపీ యంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిలను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడివి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బాబు సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు మేలు

### - ఎన్నికల ప్రచారంలో స్వామి







టంగుటూరు, మేజర్‌న్యూస్: ఎన్డీఏ కూటమి విడుదల చేసిన మేనిఫెస్టో ప్రజలను ఎంతగానో ఆకట్టుకుందని బాబు సూపర్ సిక్స్ పరకాల ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని టిడిపి జనసేన బిజెపి కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. 2024 ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని ఆలకూరపాడు, అనంతపురం, తాళ్లపాలెం, వెలగపూడి, జయవరం, కాకుటూరి వారి పాలెం, జమ్మలపాలెం గ్రామాలలో రెండవ రోజు నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థి స్వామి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల ఆంధ్ర రాష్ట్రం అధోగతి పాలయిందని స్వామి విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం విడుదల చేసిన మేనిఫెస్టో ప్రజాప్రతిరేకతను మూట కట్టుకుందని, అదే నయవంచన అదే మోసాలకు ప్రతిరూపంగా మారిందన్నారు. అమ్మ ఒడి ఉంది - నాన్న బుడ్డి ఉంటుంది, చేయూత ఉంది - కరెంట్ బిల్లులో పెంపు ఉంటుంది, విద్యా దీవెన ఉంటుంది - నిత్యవసరాలు ధరలు - రెట్టింపు అవుతాయని చమత్కరించారు.

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 100శాతం ఉన్న వికలాంగులకు 15 వేల రూపాయలు పెన్షన్, వికలాంగులకు 6000 రూపాయల పెన్షన్, వృద్ధులకు 4000 రూపాయల పెన్షన్ అది కూడా ఏప్రిల్ నుంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఎటువంటి కోతలు లేకుండా ఇంట్లో ఎంతమంది చదువుకునే బిడ్డలు ఉంటే అంతమందికి ఏడాదికి 15000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు పెట్టుబడి సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఇంతే కాకుండా నిరుద్యోగ యువతకు ప్రతినెల 3 వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వడమే కాకుండా వారి అర్హత తగ్గట్టు 20 లక్షల ఉద్యోగాల కల్పన ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెద్ద ఎత్తున తీసుకొచ్చి పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. కొండపి నియోజకవర్గం వైసీపీ నుండి పోటీ చేస్తున్న వలస పక్షులకు ఓటమి భయం పట్టుకుందని టంగుటూరులో నిన్న జరిగిన జగన్ సిద్ధం సభను చూసి ప్రజలు అసహ్యించు కున్నారని తెలిపారు. సీఎం సభ పేరుతో అడ్డగోలు ఆశలు, అక్రమ కరెంటు కోతలు ప్రజలను నానా ఇబ్బందులకు గురిచేసాయన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మీ పవిత్రమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసరెడ్డిని, కొండపి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా తనని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని స్వామి కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్, సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, బెల్లం జయంత్ బాబు తోపాటు టిడిపి బిజెపి జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## ఎమ్మెల్యే గొట్టిపాటి సమక్షంలో వైసీపీ నుండి టిడిపిలోకి చేరికలు

పంగులూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల కూటమి అధికారంలోకి రావాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండల కేంద్రం పంగులూరు ఎస్సీ కాలనీ చెందిన 40 కుటుంబాలు ముప్పవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో వైయస్సార్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు ఎస్సీ కాలనీకి చెందిన జజ్జర వెంకటరావు నాగరాజు, కృష్ణ, చంద్రసేన, విక్రమ్ కీర్తిపాటి పవన్ కుమార్,తెలగతోటి అనిల్,సునీల్,సురేష్ కీర్తిపాటి శివకుమార్, వంశీ, దాసరి రాంబాబు బొల్లా రామకృష్ణ,మేక విజయ్,బొల్లా అనిల్,కంకణాల వీరాంజనేయులు, విప్పర్ల అరుణ్ కుమార్, కట్ట వంశీ ,నూతలపాటి హరికృష్ణ,బొల్లా రవిచంద్ర,సింగరకొండ,కణతం విష్ణు,మూకిటి శ్రీహరి, ప్రశాంత్,జంగా రాంబాబు తదితరులు బుధవారం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో తెలుగుదేశంపార్టీలో చేరారు. వారందరికీ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే రవికుమార్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావూరి రమేష్,



నాయకులు మేడ సుబ్బారావు, బాచిన చౌదరి బాబు, జాగర్లమూడి సుబ్బారావు ( జెకెసి), నాగేశ్వరరావు, పలువురు నాయకులు ఉన్నారు.

## జగనన్నతోనే సంక్షేమ పథకాలు సాధ్యం

### - ఎన్నికల ప్రచారంలో తాటిపర్తి వనజ

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: జగనన్నతోనే సంక్షేమ పథకాలు సాధ్యమని తాటివర్తి వనిజ అన్నారు. మంగళవారం రాత్రి పట్టణంలోని కొత్త మసీదు ఇందిరానగర్ వెంకటసుబ్బయ్య బజార్ రెండో లైన్లో ఎన్నికల ఎర్రగొండపాలెం తాటివర్తి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలన్న పేద ప్రజల అభివృద్ధి చెందాలి అన్న తిరిగిజగన్మోహన్



రెడ్డికి ఓట్లు వేయాలని ఆయన ప్రజలను కోరారు ఈ సందర్భంగా పాంప్లెట్లు పంచుతూ రాబోవు ఎన్నికలలో మే 13న వైసీపీ పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి తాటిపర్తి చంద్రశేఖర్ ఎమ్మెల్యే అభ్యర్థికి ఇద్దరికీ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అఖండమైన మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామంలోని కార్యకర్తలు నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి ప్రతి చోటకు తీసుకెళ్లి అందరికీ పరిచయం చేస్తూఓట్లను అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి పిఎసిఎస్ అధ్యక్షుడు వెన్న కాశిరెడ్డి, ఉప సర్పంచ్ దూదేకుల రసూల్, మాజీ సర్పంచ్ బొగ్గులకు సునీత రమేష్, మాజీ వైస్ ఎంపీపీ యక్కంటి వెంకటేశ్వర్ రెడ్డి, చిట్యాల యోగి రెడ్డి, వీరిశెట్టి కాశయ్య, డమాం శేషయ్య, డమా వెంకటేశ్వర్లు, ఎం.రమణయ్య, ఎం.రాములు, ఎం.వెంకటసుబ్బయ్య, మాజీ ఎంపిటీసీ పల్లా మల్లిఖార్జున, రావిక్రింది రామారావు, చిట్యాల అయ్యప్ప రెడ్డి, చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, యక్కంటి మల్లారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాటూరి పెదబాబు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్న 25 మంది

పొదిలి,మేజర్ న్యూస్ :నగర పంచాయతీ లోని కాటూరి వారి పాలెం గ్రామానికి చెందిన 25 మంది వైసీపీ యువ నాయకులు బుధవారం మాజీ జడ్పిటిసి కాటూరి పెదబాబు ఆధ్వర్యంలో, కందుల నారాయణరెడ్డి



తనయుడు కందుల విగ్నేష్ రెడ్డి సమక్షంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. యువనాయకులు కందుల విగ్నేష్ రెడ్డి వారికీ తెలుగుదేశం పార్టీ కండువాలు వేసి సాధారంగా పార్టీ లోకి ఆహ్వానించారు. కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ రసూల్, జిల్లా మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ యాసిన్, చాగంటి వెంకట్రావు, కాటూరి రమేష్, కాటూరి వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు నాగరాజు ,గంధం నరేంద్ర, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సూపర్ సిక్స్ మేనిఫెస్టో పథకాల ప్రచారం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: టీడీపీ అధిష్టానం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు అదేవిధంగా మంగళవారం ప్రకటించిన ఉమ్మడి మ్యానిఫెస్టో గురించి టీడీపీ నాయకులు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలకు వివరిస్తున్నారు. ఈ సందర్భంగా మండలంలోని దర్శిగుంటపేట గ్రామంలో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి నాయకులు ప్రజలను కలుసుకుని టీడీపీ సూపర్ సిక్స్ ఉమ్మడి మ్యానిఫెస్టో పథకాలను వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రజాసంక్షేమం రాష్ట్రాభివృద్ధి టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంతోనే సాధ్యమని ప్రజలు గమనించి ప్రధానమంత్రి నరేంద్రమోడీ, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేనాని పవన్ కళ్యాణ్ ఉమ్మడి నాయకత్వంలో రాష్ట్రంలో రామరాజ్యం స్థాపించడానికి టీడీపీ ఉమ్మడి అభ్యర్థులు ఎమ్మెల్యేగా డాక్టర్ ముక్కుఉగ్ర నరసింహారెడ్డి, ఎంపీగా మాగుంట శ్రీనివాసులురెడ్డిలను సైకిల్ గుర్తుమీద ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## 40 వైసీపీ కుటుంబాలు టిడిపిలో చేరిక

పొదిలి, మేజర్ న్యూస్ : మండలంలోని సల్లూరు గ్రామానికి చెందిన 40 వైసిపి కుటుంబాలు బుధ వారం మార్కాపురం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి సమక్షంలో



తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి నారాయణరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలో ఆహ్వానించారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్ రెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, మాజీ సర్పంచ్ ఉలవా గోపి, తాతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

# 20 కుటుంబాలు టిడిపిలోకి చేరిక

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని బుడ్డపల్లి గ్రామానికి చెందిన వైసిపి 20 కుటుంబాలు గత నెల 27న శనివారం అనేక ప్రలోభాలకు గురి చేసి వైసిపి పార్టీలో చేర్చుకున్నారు. వైసిపి పార్టీలో చేరిన వారు తిరిగి తమ తప్పు తెలుసుకొని బుధవారం కన్నతల్లి లాంటి తెలుగుదేశం పార్టీలో




మూకుమ్మడిగా మాజీ జడ్పిటిసి రావి భాషాపతి రెడ్డి, తర్లుపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ పి.గోపీనాథ్ చౌదరి, మాజీ సొసైటీ అధ్యక్షులు తిప్పిరెడ్డి వెలుగొండ రెడ్డి, నంద్యాల కాశయ్య సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో తిరిగి చేరిన వారిలో దేవండ్ల నారాయణ, బత్తుల సుబ్బయ్య, బత్తుల కొండయ్య, దేవండ్ల కొండయ్య, వేముల తిరుపతయ్య, వేముల ఏడుకొండలు, బత్తుల ఆంజనేయులు, బత్తుల కొండయ్య, తిక్కయ్య, మల్లి కృష్ణవేణి, ఉప్పు పార్వతమ్మ, వల్లెపు బాలనాగమ్మ, బత్తుల శ్రీను, బండారు చిన్న ఆంజనేయులు, వల్లెపు ఏడుకొండలు, బత్తుల బాలకోటయ్య, తమ్మిశెట్టి గురవమ్మ, బత్తుల వెంకటలక్ష్మి, దేవుండ్ల ఆదిలక్ష్మి, బత్తుల కృష్ణారావు, బత్తుల దుర్గారావు మొదలగువారు ఈరోజు తిరిగి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బాషాపతి రెడ్డి, మండల టిడిపి కన్వీనర్ ఉడుముల చిన్నపరెడ్డి, పుచ్చనోతల గోపీనాథ్ చౌదరి, మాజీ సొసైటీ అధ్యక్షులు తిప్పిరెడ్డి వెలుగొండ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటింటి ఎన్నికల ప్రచారంలో నాసరి శ్రీనివాసులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీలోని పిఆర్ కాలనీలో 14వ వార్డులో నాసరి శ్రీనివాసులు మాట్లాడుతూ మరో ఐదు ఏళ్ల పాటు సంక్షేమ పథకాలు అమలు కావాలంటే ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసీపీ వైసీపీ అభ్యర్థులను ఆశీర్వదించాలని పిఆర్ కాలేజ్‌లోని 14 అవార్డు కౌన్సిలర్ సుభాషిని భర్త నాసరి శ్రీనివాసులు అన్నారు. గిద్దలూరు నగరం పంచాయతీలోని 14 వ వార్డు పిఆర్ కాలనీలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వారు 14వ వార్డు సభ్యులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు అందిన సంక్షేమ పథకాలు మరో మరో ఐదు ఏళ్ల పాటు సంక్షేమ పథకాలు అమలు కావాలంటే ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ లింగమయ్య, మరియు పోతుగంటి బాలయ్య, కాశీ నాయక్, తుపాకుల తిరుపతి, బారెడ్డి రమణారెడ్డి, తిరుపతి రెడ్డి, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 3న పవన్‌కళ్యాణ్ గిద్దలూరు రాక



గిద్దలూరు, మేజర్‌న్యూస్: 112 గిద్దలూరు అసెంబ్లీ గిద్దలూరు నియోజకవర్గం ఉమ్మడి ఎన్డీఏ కూటమిలో భాగంగా పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాస్ రెడ్డిని, గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యుడు ముత్తుముల అశోక్ రెడ్డిని బలపరచడం కోసం ఎన్నికల ప్రచారంలో భాగంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఈ నెల 3న సాయంత్రం గిద్దలూరు రాబోతున్నాడని జనసైనికులు వీర మహిళలు, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని గిద్దలూరు జనసేన ఇన్చార్జి బెల్లకొండ సాయి బాబు తెలిపారు.

# గ్రామాల్లో కవాతు నిర్వహించిన పోలీసులు

పొదిలి,మేజర్ న్యూస్ : రానున్న పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బుధవారం మండలంలోని కుంచెపల్లి, అక్కచెరువు, మల్లవరం, ఆముదలపల్లి, అన్నవరం కాటూరివారి పాలెం, తలమల్ల గ్రామాలలో జిల్లా



ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై జి కోటయ్య కవాతు నిర్వహించారు. ప్రజలందరూ తమ తమ ఓటు హక్కును నిర్భయంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికులకు పోరాటాలే రక్షణ

దర్శి, మేజర్‌న్యూస్: కార్మికులు పోరాటాలు చేయడమే వలనే 8 గంటల పని విధానం అమలు లోకి వచ్చిందని సిఐటియు దరిశి నియోజక వర్గ కార్యదర్శి తాండవ రంగారావు అన్నారు. 138వ మేడే సందర్భంగా బుధవారం దర్శిలోని సుందరయ్య భవనంపై గడియారం స్థంభం సెంటర్, ఆటో వర్కర్స్, స్వచ్ఛ భారత్ పారిశుధ్య కార్మికులు, సిఐటియు, సిపియం జెండాలను ఆరు ప్రాంతాలలో ఉప్పు నారాయణ, గోగు వెంకయ్య , షేక్ బాషా, ఆలూరి ఇస్మాయిల్, ఈమని నాగేశ్వరరావు, ఆవిష్కరణలు చేశారు. కార్మికుల పోరాటాల వలనే పిఎఫ్, ఈ.ఎస్.ఐ, శెలవులు, ఫించను పథకం





లాంటి హక్కులు వచ్చాయని ఆయన తెలిపారు. ఆ హక్కుల కోసమే మేడేని ప్రపంచ వ్యాప్తంగా మతాలు, కులాలు, ప్రాంతాలు భేదం లేకుండా ప్రపంచం మెత్తం మేడే జరుపుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.వి.పిచ్చయ్య, కోటేశ్వరరావు, గర్నిపూడి జాన్, రామ్ కోటిరెడ్డి, కాలే బాషా, సుబ్బారెడ్డి, అంజనేయులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల సాధనకు టిడిపి కృషి

## - గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని కార్మికులు హక్కులకు, ఆశయాలు కల్పించిన ప్రభుత్వం టిడిపి నేనని దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మే డేను ఘనంగా నిర్వహించి, కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ శ్రమ జీవుల రక్తాన్ని పన్నులు రూపంలో, పెంచిన రేట్లు రూపంలో, నాసిరకం మద్యం అమ్మకాలు రూపంలో జుర్రు కుంటున్న వై.సి.పి ప్రభుత్వం దోపిడీ నుండి వచ్చే ఎన్నికల విముక్తిని ఇవ్వాలని గొట్టిపాటి లక్ష్మి కోరారు. హక్కుల కోసం పోరాడిన కార్మికులు విజయ గీతిక అని, శ్రమ జీవుల సంఘటీత శక్తికి ప్రతి రూపం మే డే అని అన్నారు. శ్రమ జీవుల కార్మికులు శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు ను ప్రవేశ పెట్టారని, కార్మికులను దృష్టిలో ఉంచుకొని వారికి పని ముట్లును టిడిపి ప్రభుత్వం అందించిందని గొట్టిపాటి లక్ష్మి అన్నారు. సమాజంలోని అన్ని కుల వృత్తులకు సామాజిక న్యాయం చేసింది టిడిపి నేనని గొట్టిపాటి లక్ష్మి అన్నారు.

# పిచ్చమ్మ మృతి టిడిపికి తీరని లోటు

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని మానం పిచ్చమ్మ మృతి టిడిపికి తీరని లోటు అని దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మామ డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు అన్నారు. తెలుగు దేశం పార్టీ సానుభూతి పరులు మానం శ్రీను (చౌదరి శ్రీను) మాతృమూర్తి పిచ్చమ్మ స్వర్గస్తులైన విషయాన్ని తెలుసుకుని 15వ వార్డు, కాకతీ యనగర్‌లోని వారి స్వగృహానికి వెళ్లి పిచ్చమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మామ డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు చెప్పారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# ముత్తుముల సమక్షంలో 30 కుటుంబాలు చేరిక



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో అర్ధవీడు మండలం, అయ్యవారిపల్లె గ్రామానికి చెందిన శ్రీపతి పుల్లయ్య ఆధ్వర్యంలో దాదాపు 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి, వేయించి అశోక్ రెడ్డిని గెలుపించేందుకు కృషి చేస్తామన్నారు.

# చలివేంద్రం ప్రజలు టిడిపిలో చేరిక

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని వెంకటాచలం పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చలివేంద్రం గ్రామస్తులు వైకాపాను వీడి టిడిపిలో చేరారు. దర్శి లోని డాక్టర్ లలిత్ సాగర్ నివాసం వద్ద తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థిడాక్టర్ గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్ సమక్షంలో దర్శి. మండలం, వెంకటా చలం పల్లి గ్రామ పంచాయతీ, చలివేంద్ర గ్రామ వాసులు మారం లింగారెడ్డి, బోసిరాజు చిన్న రామమూర్తి, సన్నిబోయిన హరికృష్ణ, తదితరులు వై.యస్.ఆర్.సి.పిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మండల ఐ టిడిపి కన్వీనర్ పత్తిపాటి అంజి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# చెవిరెడ్డి, అన్నాలకు ఆశీర్వదించండి..అభివృద్ధి చేస్తారు

## అన్నా రాంబాబు కోడలు అనూష

పొదిలి, మేజర్ న్యూస్: రానున్న ఎన్నికల్లో ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఎమ్మెల్యేగా అన్నా రాంబాబులను ఆశీర్వదిస్తే నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతారని అన్నా రాంబాబు కోడలు అన్నా అనుషా అన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు గెలుపును కాంక్షిస్తూ బుధవారం పట్టణం లోని బెస్తపాలెంలో ఆమె ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైకాపా ఐదేళ్ళ పాలనలో అందించిన సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు.ఎంపిగా చెవిరెడ్డి భాస్కరెడ్డిని, ఎమ్మెల్యేగా అన్నా రాంబాబును గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, వైకాపా నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు, కొనకనమిట్ల ఎంపిపి మోరబోయిన మురళీకృష్ణ యాదవ్,కొనకనమిట్ల జెఏసి కన్వీనర్ సూరవరపు పెద వెంకటరెడ్డి, షేక్ నాయబ్రసూల్, ఎస్సీ సెల్ నాయకులు మల్లెల ఏబు, నగర పంచాయతీ బిసిసెల్ అధికార ప్రతినిధి కోగర వెంకట్రావ్,మందగిరి రమేష్, నాని, నగర పంచాయతీ వైకాపా కన్వీనర్ షేక్ నూర్జహాన్బేగం, మండల మహిళా నాయకులు దోర్నాల వరలక్ష్మమ్మ,మెట్టు రమణమ్మ, మాజీ ఎంపిటిసి షేక్ గౌసియాబేగం, తాతా లక్ష్మి సింధూరి, తాతా హరిత, తాతా మాధవి, మోరా అరుణ, మోరా సుబ్బమ్మ, దేవిరెడ్డి పుష్పాసుబ్బారెడ్డి, దేవిరెడ్డి రమాంజనేయులు, వరికూటి శిరీషా,గుంటూరి అనురాధ, పుష్ప, ఉడుముల రమణమ్మ, పద్మ,దోర్నాల మౌనిక, లక్ష్మి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణి ఆధ్వర్యంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్న 200 కుటుంబాలు

## - పార్టీ కండువాలు వేసి సాధరంగా ఆహ్వానించిన అన్నా



పొదిలి రూరల్ మేజర్ న్యూస్:నగర పంచాయతీ పరిధిలోని కాటువారిపాలెం గ్రామంలో టిడిపి చెందిన సుమారు 200 కుటుంబాలు వైసీపీ నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అన్న రాంబాబు సమక్షంలో వైకాపాతీర్థం పుచ్చుకున్నారు. వారికి అన్నా రాంబాబు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ కోసం కష్టపడే వారికి వైకాపాలో ఎప్పుడు గుర్తింపు ఉంటుందని మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు చెప్పారు.కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానీ భాషా, మండల ,పట్టణ వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కార్మికుల దినోత్సవంను పురస్కరించుకుని బుధవారం మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణం బస్టాండు కూడలి వద్ద సిఐటియు ఆధ్వ ర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించి అనంతరం పలువురు మాట్లాడుతూ కార్మి కులంతా ఐకమ త్యంగా ఉండాలని అద ే విధంగా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలపై పోరాటం చేయాలని కార్మికుల హక్కుల సాధనకు సిఐటియు నిరంతరం కృషిచేస్తున్నట్లు తెలిపారు.ఈసందర్భంగా కార్మికులకు అన్నివర్గాల ఉద్యోగవర్గాలకు ప్రజలకు కార్మిక దినోత్సవం శు భాకాంక్షలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఊసా వెంకటేశ్వర్లు, యస్.తిరుపతిరెడ్డి, రఫియా, అనూరాధ, నారాయణమ్మ, మాధవి, పలువురు అంగన్వాడీ సిబ్బంది, సిఐటియు వర్గాలు పాల్గొన్నారు.

# 3న సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కనిగిరి రాక

కనిగిరి, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఎన్నికల ప్రచారం నిమిత్తం ఈ నెల 3న సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కనిగిరి వస్తున్నట్లు ఒంగోలు పార్లమెంట్ వైసీపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరెడ్డి తెలిపారు. పట్టణంలోని రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి గృహంలో బుధవారం విలేఖర్లతో మాట్లాడారు. సీఎం జగన్మోహన్ రెడ్డి శు క్రవారం సాయంత్రం 4 గంటలకు కనిగిరి వస్తారని చెప్పారు. కనిగిరి పట్టణంలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు.



కనిగిరి నియోజక ్వర్గంలోని 6 మండలాల నుండి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం సీఎం జగన్మోహన్రెడ్డి సభ విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై 6 మండలాల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, పీడిసిసి బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, జడ్పిటీసి ఎమ్ కస్తూరిరెడ్డి, ఎంపిపి దంతులూరి ప్రకాశం, వాసవీ సత్రాల అధ్యక్షులు దేవకీ వెంకటేశ్వర్లు, గంగసాని హుస్సేన్ రెడ్డి, గాయం బలరామిరెడ్డి, చింతం శ్రీను, రామనబోయిన శ్రీనివాస్, కల్లూరి రామిరెడ్డి, ఎస్.గోవర్ధన్ రెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించండి

**- వలస వెళ్లి చెన్నైలో ఉంటున్న వారికి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంపిణీ చేసిన దారపనేని కొండబాబు**

పామూరు, మేజర్‌న్యూస్: ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విజయం చేకూర్చుతూ సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి లను



గెలిపించాలని కోరుతూ తూర్పు కోడిగుడ్లపాడు సర్పంచ్ దారపనేని కొండబాబు అన్నారు. మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామంలోని ఎస్సీ పాలెం ఓటర్లు చెన్నైలో వలస వెళ్లి జీవిస్తున్న నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో వారిని సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ చెన్నైకి వెళ్లి ఎస్సీ కాలనీ ప్రాంత వాసులతో మమేకమై సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దారపనేని కొండబాబు మాట్లాడుతూ మే 13న జరుగు సార్వత్రిక ఎన్నికల్లో చెన్నై నుంచి ప్రతి ఒక్కరు వలస వెళ్లిన వారు ప్రతి ఒక్కరు సొంత గ్రామానికి వచ్చి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారితో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గడ్డం శేషాద్రి, తాళ్ళూరి శ్యామ్, తాతపూడి యోసోబు, జాన్, ప్రభుదాస్, దిబ్బయ్య, బండారు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డేగర్లమూడిలో యడం బాలాజీ ఎన్నికల ప్రచారం

మార్టూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోనే డేగర్లమూడి గ్రామంలో పర్చూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యడం బాలాజీ ఎన్నికల ప్రచారం చేశారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన యడం బాలాజీకి వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతి గడప గడపను సందర్శిస్తూ జగనన్న ప్రభుత్వంలో జరిగిన సంక్షేమ కార్యక్రమాల గురించి, జగనన్న నవరత్నాల ప్లస్ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు.ఈ సందర్భంగా బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నందిగం సురేష్ నీ మరియు పర్చూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా యడం బాలాజీనీ ఈనెల 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మీ అమూల్యమైన 2 ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసిలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మండల పార్టీ కన్వీనర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల జెసిఎస్ ఇంఛార్జిలు, సచివాలయం కన్వీనర్‌లు, గృహ సారథులు, బూత్ కమిటీ సభ్యులు, సోషల్ మీడియా



మిత్రులు, వివిధ హోదాలలో ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకులు, సోషల్ మీడియా మిత్రులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# క్రైస్తవులను అన్ని విధాలుగా ఆదుకుంది 'టిడిపి'

**- పాస్టర్లకు అండగా ఉండి అవసరాలను తీర్చడం నా అదృష్టం : గూడూరి ఎరిక్షన్ బాబు**



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: విభజన వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టంకంటే, జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడం వల్లే రాష్ట్రం ఎక్కువగా నష్టపోయిందని యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరీక్షన్ బాబు వెల్లడించారు. ఇలాంటి అవినీతిపరుడు, నేరచరిత్ర ఉన్నవాడు, అసమర్థుడైన ముఖ్యమంత్రిని తానెప్పుడూ చూడలేదన్నారు డాక్టర్ మన్నే రవీంద్ర. యర్రగొండపాలెంలో బుధవారం జరిగిన పాస్టర్ల సమావేశంలో ఎరిక్షన్ బాబు ప్రసంగించారు. పాస్టర్లు ఎలాగైతే స్వచ్ఛందంగా సేవాభావంతో పనిచేస్తున్నారో నాకు తెలుసు జగన్ క్రైస్తవుడుని అని చెప్పుకుంటూ పాస్టర్లపై దాడులు జరిపించినవాడు జగన్.ఎందరో మేథావులు పుట్టిన నేలపై ఇలాంటి మేకవన్నె పులులు తిరుగుతున్నాయి. ప్రశ్నిస్తే ఏదైనా చేస్తారన్నభయం మీకుంటే ఏమీ చేయలేరు. స్వేచ్ఛగా మాట్లాడే హక్కుతో పాటు, రాజ్యాంగం ఇచ్చిన హక్కుల్ని కాదనే అధికారం ఎవరికీలేదు. హక్కుల్ని కాలరాస్తున్నవారిని వదిలేసి, జీవచ్ఛవాల్లా మనం బతకడం ఒక్కరి మీరందరూ ఆలోచన చేయాలి అని ఎరిక్షన్ బాబు కోరారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకే ఉమ్మడిరాష్ట్రంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించేలా చేశారని చెప్పారు.క్రైస్తవులు సేవాభావంతో పనిచేస్తూ, ప్రజలకు ఎనలేని సేవలు అందిస్తున్నారు. అలాంటివారికి ఎయిడ్ అవకాశం చంద్రబాబు కల్పించారు. జగన్ వచ్చాక ఎయిడ్ ఆపేసి, క్రైస్తవ విద్యాసంస్థల్ని కబ్జాలు చేశారు. టీడీపీ ప్రభుత్వం రాగానే క్రైస్తవులకు మరింత అండగా నిలబడుతాము. టీడీపీ ప్రభుత్వంలో దేవాలయాలు, మసీదులు, చర్చిలపై దాడులు జరిగితే తీవ్రంగా కండిచాము. మీ అందరి ప్రార్థన ఆశీర్వాదంతో ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యే కాబోతున్నారు అని అన్నారు. ఈ సమావేశంలో యర్రగొండపాలెం ప్రాంత పాస్టర్లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఉగ్రను గెలిపించాలని వగ్గంపల్లిలో ఇంటింటా ప్రచారం

**- సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేసిన బైరెడ్డి నాగార్జున రెడ్డి**

పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిలను ఈనెల 13న జరుగు సార్వత్రిక ఎన్నికల్లో



అఖండ మెజారిటీతో గెలిపిం చాలని వగ్గంపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు బైరెడ్డి నాగార్జున రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం మండలంలోని వగ్గంపల్లి గ్రామంలోని బీసీ, ఎస్సీ కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపు మేరకు టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవన బోయిన సుబ్బయ్య, ఉప్పుగండ్ల రమేష్, చావా సుబ్బారావు,రావి నాగార్జున చౌదరి, ఎలికా నాగశేషులు, పారావెంకటేశ్వర్లు, శ్రీరామ్ భాస్కర్, కందుల రమణయ్య, మల్లెల రాజారావు, పూనూరి భాస్కర్, పూనూరి జాను, పాములపాటి శ్రీనివాసులు, పాములపాటి తిరుపతయ్య, ముక్కు తిరుపతయ్య, కొల్లూరి మల్లికార్జున, బైరెడ్డి రమణారెడ్డి, పారా రాజేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం జరగాలంటే జగనన్న రావాలి

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో యర్రగొండపాలెం నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి జరిగిందని యర్రగొండపాలెం వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ సతీమణి భాగ్య సీమా చౌదరి తెలిపారు. ఆయన బుధవారం యర్రగొండపాలెం నియోజకవర్గం పుల్లలచెరువు మండలంలోని మూలమడుగు తండాలో ప్రచారం చేశారు. ఆమేకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలోని అన్ని మండలాల్లోనూ మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వైఎస్సార్సీపీ వేసింది అన్నారు. ముఖ్యంగా తాగునీటి సౌకర్యం కల్పిం చామన్నారు. జగనన్న



ప్రభుత్వంలో గ్రామాల్లో సీసీ రోడ్లు, తారురోడ్లు, పక్కాగృహాలు నిర్మించినట్టు చెప్పారు. అర్హతే ప్రామాణికంగా పథకాలు అందించరన్నారు. ఎన్నికల సమయంలో టీటీపీ అధినేత చంద్రబాబునాయుడు జనసేన, బీజేపీతో జతకట్టి ఓట్ల కోసం తప్పుడు వాగ్దానాలతో మీముందుకు వస్తున్నారని తెలిపారు. 2014ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదని పేర్కొన్నారు.ఇప్పుడు చంద్రబాబు మోసపూరిత మాటలను ప్రజలు నమ్మే స్థితిలోలేరని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్రెడ్డి ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చి సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఒక్కరికీ మేలుచేశారని వివరించారు. ఈ పథకాలన్ని తిరిగి కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్ రావాలన్నారు. చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను గుర్తుంచుకుని ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా తన భర్తను, ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు.

# ఘనంగా 'తాటిపర్తి' పుట్టిన రోజు వేడుకలు

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ జన్మదిన వేడుకులు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించుకున్నారు. యర్రగొండపాలెం వైఎస్సార్సీపీ



పార్టీ కార్యాలయంలో బుధ వారం ఆయన జన్మదిన వేడు కలను వైభవంగా నిర్వహిం చారు. పార్టీ శ్రేణులు, అభిమానులతో పార్టీ కార్యా లయం కిటకిటలాడింది. బంధు, మిత్రులు, పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య ఆయన కేక్ కట్‌చేశారు. నియోజకవర్గ నలుమూలల నుంచి పార్టీ నేతలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార కార్యదర్శి ఉడుముల శ్రీనివాస రెడ్డి మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ పోలిరెడ్డి, అన్ని మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపిటీసీలు, ఆయా విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం జగనన్నకే సాధ్యం

సంతమాగులూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో అభివృద్ధి పథకాలు జరగాలన్న సంక్షేమం కావాలన్నా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే సాధ్యమని బాపట్ల పార్లమెంటు సభ్యులు ప్రస్తుత బాపట్ల పార్లమెంటు వైసీపీ అభ్యర్థి నందిగం సురేష్ అన్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కుందుర్రు గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ వెన్నుపోటు రాజకీయాలతో ముఖ్యమంత్రి పదవి



చేపట్టిన చంద్రబాబు నాయుడును ప్రజలు విశ్వసించరని మరల రానున్నది జగనన్న ప్రభుత్వమేనని ఆయన అన్నారు అమ్మ ఒడి వసతి దీవెన విద్యా దీవెన చేనేతకు చేయూత వైయస్సార్ ఆసరా మొదలగు సమాజ అభివృద్ధి పథకాలను చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చెందుతుందన్నారు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి వైసిపి ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చెందుతుందన్నారు రానున్న సార్వత్రిక ఎన్నికలలో పార్లమెంటు అభ్యర్థిగా తనను అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యేగా హనివి రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట సంతమాగులూరు జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు సర్పంచ్ బొమ్మిడి నారాయణ ఓరుగంటి కోటిరెడ్డి సీనియర్ వైసీపీ నాయకులు ఊట్ల నాగేశ్వరరావు పెద్ద ఎత్తున వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు




## బాబు కోసం పని చేస్తాం - ప్రొఫెషనల్స్

### 'మేము సైతం – మన రాష్ట్రం కోసం' పోస్టర్‌ను

### ఆవిష్కరించిన నందమూరి బాలకృష్ణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మేము సైతం - మన రాష్ట్రం కోసం అంటూ ప్రొఫెషనల్స్ రంగంలోకి దిగారు. బుధవారం తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ ఆధ్వర్యంలో మేము సైతం- మన రాష్ట్రం కోసం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను నందమూరి బాలకృష్ణ ఆవిష్కరించారు. టిపిడబ్ల్యు రాష్ట్ర అధ్యక్ష్యులు పొడపాటి తేజస్వి ఆధ్వర్యంలో ఈ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రం కోసం ప్రొఫెషనల్స్ స్వచ్ఛందంగా ముందుకు రావటం శుభపరిణామం అని, అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఒంగోలులో దామచార్ల జనార్ధన్, మాగుంట శ్రీనివాసులు రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని, చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వడానికి కష్టపడి పని చేస్తామని ప్రొఫెషనల్స్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు ప్రొఫెషనల్ విభాగం ఒంగోలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి బండారు బాబు, జనరల్ సెక్రటరీ సింగంనేని కృష్ణ, ప్రొఫెషనల్ వింగ్ సభ్యులు చందు కొల్లూరి, సోము, సుధీర్, సుమంత్, హరికృష్ణ, వేణు, తదితరులు పాల్గొన్నారు.





## సూపర్ సిక్స్ పథకాలు పేదలకు వరం

### సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి, దామచర్ల, మాగుంటను గెలిపించండి

### 20వ డివిజన్‌లో కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచారం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒంగోలు నగరంలోని 20వ డివిజన్‌లో ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్, ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి గెలుపుకు ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నందు ఇంటి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. సైకిల్ గుర్తుకు ఓటెయ్యాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

అసెంబ్లీ అభ్యర్ధి దామచర్ల, ఎంపి అభ్యర్ధి మాగుంటను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో దామచర్ల జనార్ధన్ రావు సతీమణి దామచర్ల నాగ సత్యలతమ్మ, అన్న డాక్టర్ దామచర్ల శ్రీమన్నారాయణ భార్య డాక్టర్ దామచర్ల హిమబిందు, సోదరి గుత్తా మాధవి, కుమార్తె దామచర్ల అనీషా లక్ష్మి, గుత్తా కీర్తన, మాగుంట శ్రీనివాసులురెడ్డి



కుటుంబ సభ్యులు, 20వ డివిజన్ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అభ్యర్ధుల ఖర్చుపై మరింత దృష్టి సారించాలి

### ఓటర్లను ప్రలోభ పెట్టే డబ్బు, మద్యం, వస్తువుల పంపిణీకి అడ్డుకట్ట వేయాలి

### ఎన్నికల వ్యయ స్పెషల్ అబ్జర్వర్ నీనా నిగమ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్నికలలో నిబంధనలకు విరుద్ధంగా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఖర్చు చేయకుండా వారి వ్యయాలపై మరింత దృష్టి సారించాలని ఎన్నికల వ్యయ స్పెషల్ అబ్జర్వర్ నీనా నిగమ్ అన్నారు. బుధవారం ఒంగోలు వచ్చిన ఆమె ప్రకాశం భవనంలో కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్, ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్, జిల్లాకు వచ్చిన ఎన్నికల వ్యయ పరిశీలకులు రోహిత్ ఇండోరా, సాతే సందీప్ ప్రదీప్ రావు, డ్యూక్ బిశ్వాస్, కన్నయ్య పొద్దార్‌లతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు చేస్తున్న ఖర్చుపై నిరంతరం నిశిత పర్యవేక్షణ అవసరమని ఆమె చెప్పారు. ఓటర్లను ప్రభావితం చేసేలా డబ్బు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీ జరగకుండా పటిష్ట నిఘా అవసరమన్నారు. అనుమానిత ఆర్థిక లావాదేవులను బ్యాంకు అధికారులు ఎప్పటికప్పుడు జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకురావాలని ఆమె స్పష్టం చేశారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో వస్తున్న ప్రకటనలు, పెయిడ్ న్యూస్ ఆర్టికల్స్‌ను గమనిస్తూ వాటిపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆమె చెప్పారు. చెక్ పోస్టులలో తనిఖీలను ముమ్మరం చేసి ప్రయివేటు వాహనాలతో పాటు ఆర్టీసీ బస్సు డ్రైవరు, కండక్టర్ సీట్లను కూడా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని





ఆమె దిశానిర్దేశం చేశారు. తనిఖీల సమయంలో ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు. అనుక్షణం అప్రమత్తత, నిరంతర నిఘా ద్వారా ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా చూడాలని జిల్లా యంత్రాంగానికి ఆమె చెప్పారు. కాగా, ఈ దిశగా తీసుకుంటున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్, ఎస్పీ ఈ సందర్భంగా ఆమెకు వివరించారు. ఎన్నికల వ్యయ పరిశీలన కోసం ఎఫ్.ఎస్.టీ, ఎస్.ఎస్.టీ, వీ.వీ.టీ, అకౌంటింగ్ బృందాలను, సహాయ వ్యయ పరిశీలకులను నియమించి వారికి అవసరమైన సమగ్ర శిక్షణ ఇచ్చామని కలెక్టర్ చెప్పారు. వివిధ నియోజకవర్గాలలో ఇప్పటివరకు అభ్యర్థులు చేసిన ఖర్చును, నిఘా బృందాలు స్వాధీనం చేసుకున్న డబ్బు, మద్యం, ఇతర వస్తువుల వివరాలను ఆయన వివరించారు. అక్రమంగా మద్యం సరఫరా కట్టడికి తీసుకున్న చర్యలను, చెక్పోస్టుల వద్ద తనిఖీ చేస్తున్న తీరును ఎస్పీ ఈ సందర్భంగా నీనా నిగమ్‌కు వివరించారు. ప్రభుత్వ మద్యం దుఖాణాల నుంచి లిక్కర్ పక్కదారి పట్టకుండా సమగ్రంగా పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరిగిన ఒక బార్ అండ్ రెస్టారెంట్ లైసెన్సును రద్దు చేశామని, జిల్లాలోని అన్ని బార్ అండ్ రెస్టారెంట్లపై పటిష్ట పర్యవేక్షణ ఉంచామని తెలిపారు. దీనిపై స్పెషల్ ఎన్నికల వ్యయ పరిశీలకురాలు నీనా నిగమ్ స్పందిస్తూ డబ్బు, మద్యంతో పాటు ఈ రూపంలోనూ ఓటర్లను రాజకీయ పార్టీలు ప్రలోభపెట్టకుండా అడ్డుకోవాలని చెప్పారు. పరిమితికి మించి రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికలలో ఖర్చు చేయకుండా చూడాలని అన్నారు. ఎన్నికల ఖర్చులో ముందంజలో ఉన్న నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె చెప్పారు. అనంతరం ఎన్నికల పరిశీలన కోసం ప్రకాశం భవనంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఇక్కడ నుంచి జిల్లాలోని పరిస్థితిని పరిశీలిస్తున్న విధానాన్ని కలెక్టర్ ఆమెకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి కె. నాగేశ్వరరావు, అసిస్టెంట్ కలెక్టర్ శౌర్య మన్ పటేల్, ఎన్నికల వ్యయ పరిశీలన నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## సైకిల్ గుర్తుకు ఓటేయ్యండి

### మాగుంట, దామచర్లను గెలిపించండి

### 29వ డివిజన్‌లో పెద్దిశెట్టి చంద్ర, వరలక్ష్మీ బృందం ప్రచారం





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్, ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ 29వ డివిజన్‌లో డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర, వరలక్ష్మీల ఆధ్వర్యంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం జరుగుతోంది. బుధవారం నగరంలోని కొణిజేడు బస్టాండ్ సెంటర్లో ఇంటింటా ప్రచారం చేశారు. సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేసి ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడం ఎంతో ముఖ్యమో వివరించారు. సైకిల్ గుర్తుకు ఓటేసి దామచర్ల జనార్ధన్‌ని, మాగుంట శ్రీనివాసుల రెడ్డిని ఇద్దరినీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు పోతంశెట్టి దుర్గాప్రసాద్, కందులు పద్మ, 29వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు పోతంశెట్టీ శ్రీ పాద సాయి, డివిజన్ టీడీపి బూత్ ఇన్చార్జులు ఎండ్లూరి నాగేశ్వరరావు, గుంజి విజయలక్ష్మి నాయకులు డీలక్స్ మస్తాన్, ఆటో మస్తాన్, సయ్యద్ రబ్బాని, షేక్ సుభాని, షేక్ రసూల్ బాషా, షేక్ సర్దార్, అయినాబత్తిన వెంకటేష్, చెన్ను శివ, దేవరకొండ నవీన్ బాబు, మేకల నారాయణ, పసుపులేటి ప్రభు, కండ్లగుంట మస్తాన్ బాబు, మునగాల రామాంజనేయులు, సోమా నాయక్, గుర్రం ఆకాష్, పల్లపు సుమంత్, తోట నారాయణ, కూటాకొల్ల శ్రీనివాసరావు, తదితర కార్యకర్తలు, మహిళలు, పాల్గొన్నారు.

## తెదేపా ఉమ్మడి కూటమి అభ్యర్ధి మాజీ మంత్రి నక్క ఆనందబాబు గెలుపు కోసం ఎస్సీ ఎస్టి కాలనీలలో ప్రచారం

కొల్లూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం, జనసేన పార్టీ ఉమ్మడి కూటమి అభ్యర్థి నక్క ఆనందబాబు గెలుపు కోసం గురువారం మండల కేంద్ర మైన కొల్లూరు లోని ఎస్సీ ఎస్టీ కాలనీల లో తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ఉన్న పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస సి సెల్ నాయకులు బుర్రి జగన్, మేరకనపల్లి ప్రభాకర్‌రావు, ఆలూరి సుందర్‌రావు, పచ్చి గళ్ళ యాకోబు, ఆలపాటి గేమ్స్, నార్మల్ కోటయ్య,. తదితరులు పాల్గొన్నారు.



## విజయశ్రీలో రాయితీపై పేదలకు వైద్యం

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని దేవరకొండ సుబ్బయ్య మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటి, విజయశ్రీ హస్పిటల్ నిర్వాహకులు డా.డి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక 60 అడుగుల రోడ్డులోని విజయశ్రీ హస్పిటల్‌లో జీర్ణ కోశవ్యాధులపై, ఆహారనియమాలు గురించి అవగాహన కల్పించారు. ప్రతి నెల 1వ తారీఖున తెల్లరేషన్ కార్డు దారులకు 50శాతం రాయితీతో అందించే వైద్య పరీక్షలు 42 మంది ఉపాయోగించుకున్నారు. వీరిలో 42 మంది ఒ.పి విభాగంలో రాయితీ పొందట మైనది. దీర్ఘ కాలిక అన్న వాహిక మరియు జీర్నాశయం సమస్యలు ముఖ్యంగా అల్సర్ ( పుండు) మరియు క్యాన్సరు వ్యాధి నిర్ధారణ పరీక్ష (గ్యాస్ట్రోస్కోపి )ను 19 మంది వినియోగించుకున్నారు. వీరిలో ఇద్దరకి అల్సర్ జబ్బు ( జీర్ణాశయం, చిన్నప్రేగు)గా నిర్ధారించారు. పెద్ద ప్రేగు దీర్ఘకాలిక వ్యాధులు, క్యాన్సర్‌కు చేసే కొలనోస్కోపి ముగ్గురికి చేయటం జరిగింది. బ్లెడ్ టెస్టు ( ల్యాబ్ ) కొరకు 36 మంది వినియోగించుకొన్నారు. దేవరకొండ సుబ్బయ్య మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటి ద్వారా అందిచే వివిధ సేవలు ప్రతి నెల 1వ తారీఖున తెల్లరేషన్ కార్డు దారులకు 50శాతం రాయితీ, వికలాంగులకు ప్రతి రోజు (గుర్తింపు కార్డు చూయించి ) 50శాతం రాయితీ కలదు. ప్రతి నెల 2వ శనివారం హెపటైటిస్ బి.సి.వ్యాధులకు ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు చేయబడును, హెపటైటిస్ బి వ్యాక్సిన్ రాయితీపై వేయబడునని డా.డి.వెంకటేశ్వర్లు తెలిపారు.



## ఎన్డీఏ కూటమి మేనిఫెస్టోకు పాలాభిషేకం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ప్రజారంజక మేనిఫెస్టోను ప్రకటించినందుకు ఎన్డీయే కూటమి పార్టీ అధ్యక్షులకు మండల టీడీపీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తనయుడు ముక్కు జయసింహా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు చిలకళ వెంకటేశ్వర్లు రెడ్డి, మండల నాయకులు కర్ణాటి భాస్కర్ రెడ్డి,కాసునూరి మౌలాలి మోటాటి సుబ్బారెడ్డి, సలోమాన్ రాజు, కొండూ భాస్కర్ రెడ్డి, సాన జయపాల్ రెడ్డి, బొబ్బా తిరుపతి రెడ్డి, ఓసూరి పద్మ, పల్లెపోగు చిన్ని, కొండ మంగమ్మ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని బిజెపి ప్రచారం

కందుకూరు, మేజర్‌న్యూస్: నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావులను గెలిపించాలని కోరుతూ బిజెపి నాయకులు ప్రచారం నిర్వహించారు. బిజెపి నియోజకవర్గ సమన్వయకర్త ఘట్టమనేని హరిబాబు సహా సమన్వయకర్త జొన్నాదుల సురేషు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నాదుల రాఘవయ్య వివిధ మండలాల అధ్యక్షులు మన్నేపల్లి వరప్రసాదరావు కూచిపూడి డేవిడ్ కరుణ పాలూరు వెంకటరావు ప్రధాన కార్యదర్శులు పాణ్యం గాంధీ వెంకటేశు ఉపాధ్యక్షులు మాల్యాద్రి నాయుడు సీనియర్ నాయకులు ఎల్లమందయ్యా ఉన్నం భాస్కరరావు యంనమూరి సుధాకర్ ఎస్ టి మోర్చా ఉపాధ్యక్షులు జగన్నాథం వైకుంఠం సీనియర్ నాయకులు మువ్వల భూషయ్య నవులూరి రాజేష్ మల్లే ఏడుకొండలు కార్యదర్శి వెల్లంపల్లి శ్రీధర్ దార్ల రాజ్యలక్ష్మి తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.



## టిడిపిలో చేరిన గనిగుంట వాసులు

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని గనిగుంట గ్రామం నందు నెల్లూరి మోహన్ రావు ఆధ్వర్యంలో దామచర్ల శ్రీనివాసులు, కొండమూరి ప్రభాకర్, దేవరకొండ అంజయ్య, దామచర్ల వెంకటేశ్వర్లు గొర్రెపాటి సుబ్బారావు, కొండమూరి సురేష్ కుటుంబాల వారు వైసిపి పార్టీని వీడి కందుకూరు నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. నాగేశ్వరరావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పొడపాటి మహేష్ పాల్గొన్నారు.



# కందుకూరు గడ్డపై ఎగిరేది పసుపు జెండాయే

**- పల్లెల్లో ప్రజలు చూపిస్తున్న అభిమానమే సాక్ష్యం**

**- గెలిపిస్తే రుణం తీర్చుకుంటా - ఇంటూరి నాగేశ్వరరావు**

**- గుడ్లూరు, చెమిడిదపాడు గ్రామాల్లో టిడిపిలోకి భారీచేరికలు**

గుడ్లూరు, మేజర్‌న్యూస్: కందుకూరు చరిత్ర తిరగరాసేలా ఈసారి ఎన్నికల్లో పసుపు జెండా రెపరెపలాడబోతుందని నియోజకవర్గం టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. గుడ్లూరు మండలం చెమిడిదపాడు గ్రామంలో ఆయన బుధవారం ఉదయం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం గుడ్లూరు, చెమిడిదిపాడు గ్రామాల్లో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలోకి చేరికలు జరిగాయి. ముందుగా చెమిడిదపాడులో నాగేశ్వరరావుకు ప్రజలు ఆత్మీయ స్వాగతం పలుకుతూ అభిమానం చూపారు. స్థానిక ఎలికేరు నుంచి వృధాగా పోతున్న నీటిని చెరువులకు మళ్ళించి సాగునీటి సమస్య తీరుస్తానని, గ్రామంలోకి వెళ్లే దారిలో ఏటిపై బ్రిడ్జి నిర్మిస్తానని నాగేశ్వరరావు గ్రామస్తులకు హామీ ఇచ్చారు.



**పార్టీలో చేరికలు.....**

ఈ సందర్భంగా గ్రామానికి చెందిన తాటిపర్తి సురేష్, నాగబాబు, శ్రీనివాసులు, రామలింగయ్య, చినరామలింగయ్య, గద్దె రాంబాబు, తాటిపర్తి సుధాకర్, గద్ద పాపయ్య, బొడ్డు అశోక్, చిత్తారి వినోద్, కర్పూరపు అజయ్ బాబు, గొర్రెల కోటేశ్వరరావు, దాసరి మాలాద్రి, తాటితోటి నరసింహులు, మాల్యాద్రి, దాసరి తిరుపాలు, తానికొండ నవీన్, ఒదిలి నాగరాజు, జంపని ప్రభాకర్, రాజు తదితరులు నాగేశ్వరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకున్నారు.



**గుడ్లూరులో చేరికలు.....**

గుడ్లూరు గ్రామంలోని మిట్టపాలెంలో కూడా పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీలోకి చేరికలు జరిగాయి. కందుల కొండయ్య, కందుల పోలయ్య, కందుల అంకమ్మరాజు, నరహరి, శ్రీను ఆధ్వర్యంలో 40 కి పైగా కుటుంబాల వారు ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి తీరు, ఆయన దుర్మార్గ పరిపాలన నచ్చక, నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతిరోజు వందల మంది తెలుగుదేశం పార్టీలోకి స్వచ్ఛందంగా వస్తున్నారని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును, నియోజకవర్గ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తటస్థలందరూ ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఆశీర్వదించాలని నాగేశ్వరావు కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలలో మాజీ ఎంపీపీ కావలి ఏసుదాస్, పార్టీ నాయకులు చిత్తారి మల్లికార్జున, మేకల మాల్యాద్రి, చిత్తారి శ్రీనివాసులు, వర్షినేని వెంకట్రావు, కారసాల శ్రీనివాసులు, రాంబాబు, తాటిపర్తి రాంబాబు, కారుసాల బ్రహ్మయ్య, పువ్వాడి వేణుగోపాల్, రావూరి రేణు గోపాల్, మేకపోతుల రాఘవులు చెన్నారెడ్డి మహేష్, పారా విష్ణు, నర్సింగరావు, జాజుల శ్రీనివాసులు, జనసేన మండల అధ్యక్షుడు అన్నంగి చలపతి, సీనియర్ నాయకులు దేవండ్ల భాస్కర్, మూలగిరి శ్రీను, మండల బిజెపి అధ్యక్షుడు ఇన్నమూరి సుధాకర్, మలిశెట్టి కోటేశ్వరరావు, ఉన్నం వెంకటేశ్వర్లు, చుండూరు కొండపనాయుడు, వల్లంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబునాయుడుతో సాధ్యమని తెలుగుదేశం పార్టీ యర్రగొండపాలెం కూటమి అభ్యర్థి గూడూరు ఎరిక్షన్ బాబు కుమారుడు కూతురు గూడూరి చిల్సియా, గూడూరి అజిత్ తెలిపారు. బుధవారం మండలంలోని అయిన ముక్కల గ్రామంలో బాబు సూపర్ సిక్స్, బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు పూలమాలతో శాలువాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి గూడూరు చిల్సియా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని యువతకు ఉద్యోగం ఉపాధి అవకాశం రావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ఆయన అన్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పలు సంక్షేమ పథకాలు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెడుతున్నారని ఆయన అన్నారు. నారా చంద్రబాబు నాయుడు పెట్టిన సంక్షేమ పథకాలు, 18 సంవత్సరాలు దాటిన మహిళలకు 15000 రూపాయలు, వందనం కింద పిల్లలకు 15000 రూపాయలు, మహిళలకు మూడు సిలిండర్లు ఉచితంగా, ఆర్టీసీలో బస్సు చార్జీలు లేకుండా మహిళలకు ఫ్రీ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి మహిళలు కార్యకర్తలు, అభిమానులు తెలుగుదేశం పార్టీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని గూడూరి ఎరిక్షన్ బాబుకు సైకిల్ గుర్తుకు ఓటు పార్లమెంటు అభ్యర్థి అభ్యర్థి అయిన ఎం. శ్రీనివాసరెడ్డి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నాను. మే నెల ఈనెల 13వ తేదీన ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడుగా పనిచేసి ప్రతి ఓటును వేయించేందుకు కార్యకర్తలు పుట్ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జున రెడ్డి బట్టు సుధాకర్ రెడ్డి, రావిక్రింది సుబ్బరత్నం, తెలుగుదేశం పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు తంగిరాల చెన్నారెడ్డి, దొడ్డ శేషాద్రి మల్లయ్య, తెలుగుదేశం పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు కడిమెట్ల శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణారెడ్డి బోళ్ళ రమణారెడ్డి, సానికొమ్ము రామసుబ్బారెడ్డి పొందుగుల కోటిరెడ్డి, తిరుమల్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బాలకృష్ణ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.







## మళ్లీ వైసీపీని గెలిపించండి



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతున్న జగనన్న వైసీపి ప్రభుత్వాన్ని సార్వత్రిక ఎన్నికల్లో ఆదరించాలని ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి దద్దాల మంజు భార్గవి, జడ్పీటీసి సభ్యులు మడతల కస్తూరిరెడ్డి, యంపిపి దంతులూరి ప్రకాశం అన్నారు. బుధవారం మండలంలోని పోలవరం పంచాయితీలోని రాచగుండ్లపాడు, కలగట్ల, నిమ్మ మహేశ్వరం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సరితరెడ్డి, మునగల బ్రమ్మరెడ్డి, బూత్ కన్వీనర్ పేరం కొండారెడ్డి, పోలూరు శివారెడ్డి, చిలకల మాలకొండ రెడ్డి, కామిరెడ్డి వెంకటనాగిరెడ్డి, కామిరెడ్డి కొండారెడ్డి, పేరం కృష్ణారెడ్డి, మేడం రవీంద్ర రెడ్డి, బొడ్డు రామకొండారెడ్డి, రామగిరి మున్నా, పొల్లూరు కుమారి, కుడుముల చికామణి, గృహసారధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయంలో మే డే వేడుకలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం పంచాయతీ కార్యాలయం నందు కార్మిక దినోత్సవ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు మేస్త్రి సీతారామయ్య ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా సిఐటియు నాయకులు బాబురావు చేతుల మీదుగా జండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ కార్మికులంతా ఏకం కావాలని, కష్టంలోనూ సుఖంలోనూ అందరూ ఒకే బాటలో నడవాలని ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా కార్మికులకు సూచించారు. ఐకమత్యమే మహాబలం అని, కలిసి పోరాడితేనే కష్టాలు కొలిమి నుండి బయట పడతామని ఉద్బోధించారు. మేస్త్రి సీతారామయ్య యాద సుబ్బయ్య యాద సుబ్బయ్య, బ్రహ్మయ్య, సురేష్, కోటిలింగం, జ్ఞానయ్య, ఆంజనేయులు, చెంచయ్య, ఇండ్ల బ్రహ్మయ్య, రమణమ్మ లక్ష్మి, సుబ్బులు, వెంకటలక్ష్మి, చెంచమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## చావలి 119 బూత్ లో ఇంటింటి ప్రచారం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు మండలం, చావలి గ్రామం లో బుధవారం 119 బూత్ పరిధిలో సూపర్ 6 కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి తిరిగి మేనిఫెస్టో ను వివరించడం జరిగింది. ప్రతి ఇంటి వద్ద మహిళలకు మేనిఫెస్టో వివరాలను బూత్ కన్వీనర్ లంకోజి మల్లేశ్వరరావు వివరించారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం,జనసేన నాయకులు పాల్గొన్నారు.గోపాలం త్రినాథ్,లంకోజీ మల్లేశ్వర రావు,వెలివెల ఉపేంద్ర, లంకోజీ శ్రీనివాసరావు(శ్రీను), దాసరి శ్రీను,గోపాళం వంశీ , సుబ్బారావు,సాయికృష్ణ,చిన్న రెడ్డీయ్య,రాజకుమార్, తోట వెంకట సుబ్బారావు (వెంకటసుబ్బయ్య) తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలన కోసం జగనన్నను గెలిపించండి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో మరలా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలోని సంక్షేమపాలనకు వైసిపి అభ్యర్థులు చెవిరెడ్డి భాస్కరరెడ్డి, డాక్టర్ దద్దాల నారాయణయాదవ్‌లను ఫ్యాను గుర్తుపై ఓటువేసి గెలిపించాలని జడ్పిటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, పలువురు నాయకులు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని రెడ్డిగారికొత్తపల్లి పంచాయతీలో వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయితీ పరిధిలో ఇంటింటికి తిరిగి వైసిపి సంక్షేమ ప్రభుత్వ స్థాపనకు ఎమ్మెల్యేగా దద్దాలనారాయణ, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను ఆశీర్వదించి గెలిపించాలని కోరుతూ ఇటీవల వైసీపీ అధిష్టానం జగనన్న ప్రకటించిన మ్యానిఫెస్టోలో పథకాలు వివరించి నమ్మకానికి



మారుపేరుగా గతఎన్నికల్లో ప్రకటించిన మ్యానిఫెస్టో 99శాతం అమలుచేసి ఇప్పుడు గతమ్యానిఫెస్టోకు సరికొత్త పథకాలు ప్రకటించి సంక్షేమరంగానికి పెద్దపీట వేశారని ప్రజలు గమనించి రానున్న ఎన్నికల్లో ఫ్యానుగుర్తుపై ఓటువేసి వైసిపి అభ్యర్థులు చెవిరెడ్డి, దద్దాలను ఆశీర్వదించి గెలిపించాలని తెలిపి వైసీపీ మ్యానిఫెస్టో కరపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, మండల వైసిపి అధ్యక్షుడు బి.వెంకటయ్య, జెసియస్ కన్వీనర్ బి.తిరుపతిరెడ్డి, వైసిపి జిల్లాటియుసి అధ్యక్షుడు మేకల చినతిరపతయ్యయాదవ్(బాలు), వైసిపి యూత్ అధ్యక్షుడు బి.రమణయ్య, మండల వైసీపీ ఎస్సీసెల్ అధ్యక్షుడు యల్.టోనీప్రకాష్, సర్పంచులు ఎ.లక్ష్మీదేవి శేఖర్, బొట్లాచిరంజీవి, సిహెచ్ రాధ లక్ష్మీనారాయణ, రెడ్డిగారికొత్తపల్లి ఉపసర్పంచ్ దుద్దుకూరి శ్రీనివాసులు, నాయకులు దుగ్గిరెడ్డి జయరెడ్డి, పి.వెంగళరావు, ఇర్ల వీరాంజనేయులు, ఎ.కృష్ణారెడ్డి, కుక్కల తిరపతయ్య, యం.రవి, పులిమాల్యాద్రి, పి.రమేష్, ఫక్రుద్దీన్, రామసుబ్బయ్య, పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్డీయే కూటమికి వ్యతిరేకంగా పోరాడుదాం



మార్టూరు, మేజర్‌న్యూస్: ప్రపంచ కార్మిక దీక్షా దినం మేడే సందర్భంగా మార్టూరులోని గన్నవరం రోడ్డులో సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐ ఆర్‌డబ్ల్యుఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సుజాత అధ్యక్షత వహించారు .సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మహ్మద్ బాషా ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 గంటల పని దినం కోసం,తమ హక్కుల కోసం పోరాడి రక్తతర్పణ కావించి ఎర్రజెండాను సృష్టించారన్నారు. ఆ స్ఫూర్తితో ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో కార్మిక వర్గం తమ హక్కుల కోసం పోరాడి సాధించుకున్న హక్కులన్నీ నేడు రద్దు చేయపడుతున్నా యి.నేడు కార్మిక వర్గం మరింత దుర్భర పరిస్థితుల్లోకి నెట్టివేయబడుతున్నారు. మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం తమ హక్కుల కోసం నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాల నుండి దేశాన్ని పరిపాలిస్తున్న ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకత్వంలో అనేక ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నది. ఇండియాను హిందూ మత రాజ్యాంగ స్థాపించాలనే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్, బిజెపి 18వ లోక్సభ ఎన్నికల్లో పావులు కదుపుతున్నది. గత 75 సంవత్సరాలుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక వర్గ చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను, మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకువచ్చింది. డిమానిటైజేషన్ పేరుతో ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసింది.10 లక్షల కోట్ల రూపాయలు బడా బాబులకు (అదానీ- అంబానీలకు) బ్యాంకు రుణాలు రద్దు చేసింది. జాతి సంపదను ఆశ్రిత పక్షపాత పెట్టుబడిదారులకు కారు చౌకగా అప్పజెబుతుంది. మనం ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నాం. భారత ప్రజాస్వామిక రాజ్యాంగ మౌలిక లక్ష్యాలను కాపాడుకోవడం కోసం, ఆర్ఎస్ఎస్, బిజెపి కూటమి ఓటమి కోసం18వ లోక్సభ ఎన్నికలలో బిజెపి, ఎన్డీఏ కూటమికి వ్యతిరేకంగా ఓటు వేయవలసిందిగా కార్మిక వర్గానికి ప్రజానీకానికి సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ విజ్ఞప్తి చేస్తున్నది. అనంతరం మార్టూరులోని రామ్ నగర్-నేతాజీనగర్ బొమ్మల సెంటర్ వద్ద మేడే జెండాను ఎగుర వేసి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.బెంజిమెన్, నాయకులు తస్లీమా నస్రీన్, సులోచన, శ్రావణి, ముస్లిం చైతన్య వేదిక జిల్లా కోకన్వీనర్ ఖాదర్ బాషా, జిలాని, వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉప్పలపాటి అచ్యుత రామరాజు, టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఖాదర్ వలీ, ఖాజా, కుల నిర్మూలనా ఉద్యమం నాయకులు దానియేలు, జాన్ వెస్లీ, వి.ఆంజినేయులు, రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రిక్షా కార్మికుల పతాకావిష్కరణ

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం ప్రధాన కూడలిలో రిక్షా కార్మికుల మధ్య విశ్వకర్మ సంఘం గౌరవాధ్యక్షుడు ఉగ్గిరాల నరసింహారావు, 1విటియం2 ఏఐఎఫ్‌టుయు న్యూ నాయకులు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఐక్యమత్యం క్రమశిక్షణతో వారి జీవితాల్లో అభివృద్ధికి బాటలు వేసుకోవాలని అన్నారు. కార్మికులు దుర వ్యసనాలకు దూరంగా ఉండి పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పించి కుటుంబ అభివృద్ధికి పాటుపడాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ సాంబయ్య, దేవరకొండ పోలయ్య వెంకటేశ్వర్లు బి.నాగరాజు, వెంకటేశ్వర్లు తదితరులు కార్మికులు పాల్గొన్నారు. అదే విధంగా సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద సిలోన్ కాలనీలో మేడే పతాకాలను సిపిఎం నాయకులు కొండయ్య ఆవిష్కరించారు. స్థానిక సెంటర్లో పెయింటర్స్ అసోసియే షన్,



ఆటో వర్కర్ అసోసియేషన్ తాపీ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్ కుమారులు జెండాలు ఆవి ష్కరించారు. ఏఐఎఫ్టియు ఆధ్వర్యంలో చిన్న బజారులో, రామానగర్లో, వేటపాలెం సెంటర్లో, పందిళ్ళపల్లి సెంటర్లో మే డే వేడుకలు నిర్వహించి పతాకాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పింజల భూషణ్ బాబు, వార్షికోట సుబ్బారావు, నాయని సుబ్రహ్మణ్యం, వట్టివేళ్ల రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక మెజారిటీ సాధిస్తాం: వైసీపీ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: రాబోయే ఎన్నికల్లో ఉలవపాడు మండలంలో గత ఎన్నికల్లో కన్నా వైయస్సార్సీపీ అధిక మెజారిటీ సాధిస్తుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటి సభ్యులు రామాల సింగారెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు అందరూ కలిసి పని చేస్తూ కార్యకర్తలను సమన్వయం చేస్తూ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కొన్ని అనారోగ్య కారణాల వలన ఇప్పటి వరకు పూర్తి బాధ్యతలు నిర్వర్తించలేక పోయానని మరో 2 రోజుల్లో పూర్తి స్థాయి ఎన్నికల పనిలో నిమగ్నమవుతున్నట్టు ఆయన తెలిపారు. ఇటీవల కొందరు పార్టీలో బేధాభిప్రాయాలు, కొందరిని పట్టించు కోలేదని దాని వల్ల మెజారిటీ తగ్గుతుందని ప్రచారం చేశారని అవన్నీ అపోహలేనన్నారు. అన్ని కులాలను కలుపుకుని గత ఎన్నికల్లో ఎలా పని చేశామో అలానే చేసి మంచి మెజారిటీ సాధిస్తామన్నారు. వైస్సార్సీపీలో అన్ని కులాలకు నాయకులకు పూర్తి స్వేచ్ఛ ఉంటుందని, ప్రతి ఒక్కరినీ గౌరవిస్తూ మంచి మెజారిటీ సాధిస్తామన్నారు. ప్రతిపక్షాలు పార్టీ మీద నిందలు వేస్తూ,నాయకుల మధ్య విబేధాలు ఉన్నాయని మెజారిటీ తగ్గుతుందని ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. మండల వైయస్సార్సీపీ కలిసికట్టుగా ఉందని మంచి మెజారిటీ సాధిస్తామని ఆయన తెలిపారు.

## గ్రామాల్లో ఉపాధి పనులను సత్వరమే ప్రారంభించాలి

- పీడీ అర్జున రావు



పామూరు, మేజర్‌న్యూస్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అన్ని గ్రామాల్లో ఉపాధి పనులను సత్వరమే ప్రారంభించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడి బి.అర్జున్ రావు అన్నారు. బుధవారం పట్టణంలోని ఉపాధి కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా కంప్యూటర్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పుట్టారెడ్డి, ఏపీఓ మాల్యాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు




పామూరు, మేజర్‌న్యూస్: మే డే సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి ఎఐటి యుసి జెండాను ఆవిష్కరించారు. సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, ఏఐటీయూసీ నియోజక కార్యదర్శి పాలపర్తి మస్తాన్ రావు, వెంకటరెడ్డి, మోహన్ రావు, ప్రసాదు, మహేష్, నాగరాజు, అబ్బిశెట్టి, నారా యణరెడ్డి, ఖాజావలి పాల్గొన్నారు.

### కర్లపాలెం మే డే వేడుకలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం లోని పలుచోట్ల మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కర్లపాలెం గౌడపాలెం వద్ద ఏఐటీయూసీ నాయకులు జెండాను ఆవిష్కరించారు. కర్లపాలెం బస్ స్టాండ్ సమీపంలో ట్రక్ ఆటో వర్కర్స్ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు బాపట్ల జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షులు షేక్ కరీముల్లా, సింహాద్రి శివయ్య, పిట్టు కాసుల్ రెడ్డి, హరిబాబు, షేక్ జిలాని, షేక్ షబ్బీర్, శంషుద్దీన్, గాంధీ, నాగేశ్వరరావు, రావూరి శ్రీనివాసరావు, షేక్ ఆఇ బా, శ్రీను, మౌలాలి, మాబులా అక్కల నాగిరెడ్డి, పులుగు స్వామి రెడ్డి, మొదలగు వారు

## శ్రీ చైతన్య విద్యార్థులను అభినందించిన సిఐ నఫీస్ బాష

### - 10 పలితాల్లో అద్భుత ఫలితాలు కనబర్చిన విద్యార్థులకు మెమోంటోలు అందజేత

కందుకూరు, మేజర్‌న్యూస్: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అద్భుత ఫలితాలు సాధించి రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు సాధించడంతోపాటు అత్యధిక మార్కులు సాధించిన కందుకూరు శ్రీ చైతన్య హైస్కూలు 10వ తరగతి విద్యార్థులకు కందుకూరు సిఐ నఫీజ్‌బాషా,రూరల్‌ఎస్సైలు



మెమొంటోలు అందజేసి విద్యార్థులను అభినందించారు. గత వారము ప్రకటించిన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో స్టేట్ ఫోర్త్ ,కందుకూరు టౌన్ ఫస్ట్ సాధించిన వై.చరణ్ (596/600), స్కూలు సెకండ్ కె.వర్షిత (590/600), స్కూలు థర్డ్ షేక్ అఖిల (588/600), బి.నందిని (588/600), మరియు పి.వి.లాస్య (588/600) విద్యార్థిని విద్యార్థులను సిఐ షేక్ నఫీస్ బాషా, ఎస్సై పి.నరేష్ యాదవ్ అభినందించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని తల్లిదండ్రుల ఆశలను, ఉపాధ్యాయులు లక్ష్యాన్ని సాకారం చేయాలని సిఐ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య హైస్కూలు ప్రిన్సిపల్ బి.సురేష్, అకడమిక్ డీన్ జి.బ్రహ్మయ్య, 10క్లాస్ ఇన్‌చార్జ్ మోహన్ రావు,శివయ్య, 10 క్లాస్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## బుర్రా తీరుతో పార్టీని వీడుతున్నాం

### - వైకాపా నాయకులు

### - ఈనెల 3న వేమిరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరనున్న వైకాపా నాయకులు

కందుకూరు, మేజరన్యూస్: ఎమ్మెల్సీ తూమాటి మాధవరావుకు వర్గానికి చెందిన వైకాపా నాయకులు ఆ పార్టీని వీటి ఈనెల 3వ తేదిన తెలుగుదేశంపార్టీలో చేరేందుకు సిద్దమైనారు. బుధవారం నిర్వహించిన



విలేకరుల సమావేశంలో వైకాపా ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో సమన్వయకర్తగా , నాయకులుగా పనిచేసేన వారు పార్టీ వీడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైకాపా నాయకుడు రాజా రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి తాము వైకాపా గెలుపుకోసం కృషిచేస్తూ వచ్చామని జగన్‌మోహన్‌రెడ్డి కందుకూరు వైకాపా అభ్యర్థిగా బుర్రా మధుసూధన్ యాదవ్‌ను ప్రకటించినప్పటికి ఆయన గెలిపించుకోవాలనున్నామన్నారు. అయితే బుర్రా మధుసూధన్‌యాదవ్ తమ సామాజిక వర్గానికి తప్ప ఎవరికి ప్రాధాన్యత ఇచ్చే పరిస్థితిలో లేరని దీంతో వారి నిర్ణయాలే శిరోధార్యంగా ఉన్నారని దీంతో అతని తీరు నచ్చక వైకాపాను వీడేందుకు సిద్దమైనామని తెలిపారు. ఈనెల 3వ తేదిన టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిసమక్షంలో 100 మందితో టిడిపిలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు కొల్లూరి కొండయ్య,నరసింహం తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుందాం

పామూరు, మేజర్‌న్యూస్: యువతకు,విద్యా ఉద్యోగ అవకాశాలు రావాలంటే ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ అన్నారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని పలు వీధులలో గడపగడపకు ఆకుపాటి మిత్రులతో కలిసి వెళ్లి నారా చంద్రబాబు నాయుడు



ముఖ్యమంత్రి అయితే రాష్ట్రానికి చేకూరే మంచిని వివరించారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రతి పేద మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కనిగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిలకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి వెంకటేష్ మిత్రులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేమిరెడ్డి , ఇంటూరిని ఆశీర్వదించండి

### - మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం

వలేటివారిపాలెం, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మే నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బుధవారం వలేటివారిపాలెం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ,మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి తరపున నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటిచేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావుకి సైకిల్ గుర్తుపై ఓటువేసి భారీ మెజారిటీతో గెలిపించాలని నాయకులకు , కార్యకర్తలకు శివరాం దిశానిర్దేశం చేశారు. భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబును ఎన్నుకోవలసిన సమయం ఆసన్నమయిందని శివరాం తెలియజేశారు. కందుకూరు నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందంటే అదికేవలం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో తప్పా మరొకరు చేయలేదని ఈ



విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మన ప్రాంతం అభివృద్ధి జరగడం కోసం పార్లమెంటుకు వేమిరెడ్డిని , అసెంబ్లీకి ఇంటూరిని పంపించాలని ఇందుకోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని శివరాం సూచించారు. ఈ సమావేశంలో వలేటివారిపాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ సాదు శ్రీలత , గ్రామ పార్టీ అధ్యక్షులు కాకుమాని ఆంజనేయులు , నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు , తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ , క్లస్టర్ ఇంచార్జ్ కాకుమాని హర్ష , మాజీ ఎంపీటీసీ వలేటి నరసింహం , టిడిపి సీనియర్ నాయకులు వలేటి నరసింహం , గుత్తా కొండయ్య , కొంకా మహేష్ , వలేటి మధు , కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శి కసుకుర్తి నవరత్నం , గౌడపేరు ప్రసాద్ రావు , గౌడపేరు అనిల్ , నెల్లూరు పార్లమెంటు తెలుగుయువత కార్యదర్శి చుండూరి శ్రీనివాసులు , కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మీడియా కో - ఆర్డినేటర్ దివి శ్రీధర్ బాబు , రావూరి రామకోటయ్య , సాదు చెన్నకేశవులు , ఎండ్లూరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆమంచికే మా మొదటి ఓటు

చీరాల, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్‌కే తమ మొదటి ఓటు అని ఈపూరుపాలెం యువత అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమంచి కృష్ణమోహన్ మండలంలోని ఈపూరుపాలెం గ్రామంలోని 20వ వార్డులో ఇంటింటి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు ఆమంచి కృష్ణమోహన్‌ను మర్యాద పూర్వకంగా



కలుసుకుని గజమాలను వేసి గౌరవించారు. ఈ కార్యక్రమంలో ద్రాక్షారం శివ, మద్ది వెంకటాచలం, వల్లంశెట్టి అనిల్‌కుమార్, పొత్తూరి రవితేజ, కొమ్మెజు సాయి, దోగుపర్తి నాగరాజు, వల్లంశెట్టి కార్తికేయన్, కమతం ప్రవీణ్ కుమార్, షేక్ నాగూర్‌వలి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరణం వెంకటేష్ విజయం వరిస్తుంది

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబును విజయం వరిస్తుందని 2వ వార్డు నాయకులు ధీమా వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో బుధవారం కోండ్రు ప్రతాప్, కంకణాల రంగయ్య, మాజి వైస్ ఛైర్మన్ కొరబండ సురేష్ ఆధ్వర్యంలో కరణం వెంకటేష్‌బాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ కరణం వెంకటేష్‌బాబును ఎమ్మెల్యేగా జిల్లా ప్రజలందరూ నందిగం సురేష్‌ను బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా, రాష్ట్ర ప్రజలందరూ వైయస్ జగన్మోహానరెడ్డిని ముఖ్యమంత్రిగా మరో సారి గెలిపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 11 కుటుంబాలు టిడిపిలో చేరిక

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని టకారిపాలెంకు చెందిన 11 కుటుంబాలు వైసీపి వీడి టీడీపి ఎమ్యెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర



నరసింహారెడ్డి సమక్షంలో బుధవారం టిడిపిలో చేరారు. ఈ సంధర్భంగా డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ వైసీపి ప్రభుత్వం దౌర్జన్యాలు, దోపిడీలు, అరాచకాలతో విసిగి పోయిన ప్రజలు వైసీపి వీడి తెదేపాలో చేరుతున్నట్లు తెలిపారు. కనిగిరి నియోజకవర్గంలో ఎక్కడా కూడా ఒక్క అభివృద్ధి పని కనిపించదని అన్నారు. ఎన్డీఏ కూటమి విదుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుస్తుందని పేర్కొన్నారు. టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్‌లో ఉన్న ట్రిపుల్ ఐటి, రైల్వే నిర్మాణం, నిమ్జ్, వెలిగొండ ప్రాజెక్టు, ఇంటింటికి కుళాయి నీరు వంటి సమస్యలు పరిష్కరిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారని తెలిపారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి టీడీపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## జగనన్నతోనే సంక్షేమ పాలన సాధ్యం

### - ఘనంగా చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు

### - ఎన్నికల ప్రచారంలో తాటిపర్తి సుధాకర్

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని బుధవారం కొత్త మసీదు కాలనీ గిరిజన స్టోర్ కాలనీ సాయిబాబా గుడి ఎదురుగా బజారు ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా ఎర్రగొండపాలెం వైసీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ సోదరుడు తాటిపర్తి సుధాకర్ ప్రచార కార్యక్రమం



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన తదితర చోట్ల ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలన్న పేద ప్రజల అభివృద్ధి చెందాలి అన్న తిరిగి జగన్మోహన్ రెడ్డికి ఓట్లు వేయాలని ఆయన ప్రజలను కోరారు. ఈ సందర్భంగా పాంప్లెట్లు పంచుతూ రాబోవు ఎన్నికలలో మే 13న వైసీపీ పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి తాటిపర్తి చంద్రశేఖర్ ఎమ్మెల్యే అభ్యర్థికి ఇద్దరికీ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అఖండమైన మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామంలోని కార్యకర్తలు నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి ప్రతి చోటకు తీసుకెళ్లి అందరికీ పరిచయం చేస్తూఓట్లను అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి ఎంపీపీ గుమ్మ యలేష్ పద్మజ, మేజర్ సర్పంచి చిత్తూర్ హారిక, మాజీ సర్పంచ్ దగ్గరకు సునితా రమేష్, ఉప సర్పంచ్ దూదేకుల రసూల్, మాజీ ఎంపీపీ జోగి వెంకటనారాయణ, మాజీ ఉపాధ్యక్షులు యక్కంటి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ షేక్ కాసులు, ఒంటేరు రమణయ్య, మాజీ ఎంపీటీసీ షేక్ ఖాసిం, షేక్ షరీఫ్, వార్డు నెంబర్ బుజ్జి, షేక్ ఇబ్రహీం, యక్కంటి మల్లారెడ్డి, దూదేకుల దరగయ్య, షేక్ రఫీ, షేక్ షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

## కరణం వెంకటేష్ విజయం ఖాయం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబును విజయం ఖాయమని 3వ వార్డు నాయకులు ధీమా వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో బుధవారం కౌన్సిలర్ కలవకూరి యానాధిరావు, కంకణాల నాని, షేక్ సలీమ్ ఆధ్వర్యంలో కరణం వెంకటేష్‌బాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ కరణం



వెంకటేష్‌బాబును ఎమ్మెల్యేగా జిల్లా ప్రజలందరూ నందిగం సురేష్‌ను బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా, రాష్ట్ర ప్రజలందరూ వైయస్ జగన్మోహానరెడ్డిని ముఖ్యమంత్రిగా మరో సారి గెలిపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల నేత చంద్రబాబు నాయుడు మాత్రమే

## కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా కమల కిషోర్ ఎన్నికల ప్రచారం





బల్లికురవ మేజర్ న్యూస్: మండలంలోని చెన్నుపల్లి గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా బుధవారం గొట్టిపాటి కమల కిషోర్ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇంటింటికి వెళ్ళి సూపర్ సిక్స్ పథకాలను వివరించి సూపర్ సిక్స్ క్యాలెండరు ను అందించి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే సంక్షేమ అభివృద్ధి సమాంతరంగ అందించే విజన్ ఉన్న నాయకుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల నేత చంద్రబాబు నాయుడు మాత్రమేనని మే 13న జరగనున్న ఎన్నికల్లో అద్దంకి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ బాపట్ల ఎంపీ అభ్యర్థి తేనేటి కృష్ణ ప్రసాద్ లను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా గొట్టిపాటి కమల కిషోర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అతి త్వరలోనే ప్రజా ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందన్నారు.అందరం కలిసి చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు.ఎన్డీఏ కూటమి తోనే రాష్ట్ర భావితరాల భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. పోలవరం ప్రాజెక్ట్, రాజధాని అమరావతి పూర్తి కావాలన్నా రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు, యువతకు ఉద్యోగాలు రావాలన్న కూటమి తోనే సాధ్యమన్నారు.టిడిపి అధికారంలోకి వస్తే చంద్రబాబు సంపద సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తారన్నారు. వైసీపీ పాలనలో కనీసం ఉద్యోగులకు నెల నెలా జీతాలు పెన్షన్లు అందించలేని నిస్సహాయ స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు.ఐదేళ్లుగా రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదని, దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగిందన్నారు. రాష్ట్రంలోని ల్యాండ్, శ్యాండ్, వైన్,మైన్ ఇలా అన్నింట్లో దోపిడికి పాల్పడి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసారని కమల కిషోర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మల్లినీడి గోవిందరావు,గొట్టిపాటి లక్ష్మయ్య,శంకర్,చంద్రమౌళి,టిడిపి,జనసేన,బిజెపి నేతలు కార్యకర్తలు గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

# దర్శి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

తాళ్లూరు, మేజర్‌న్యూస్: సాగునీటి సమస్యను పరిష్కరిస్తా, పాడి పరిశ్రమను ఆదుకుంటాం, మీ గ్రామాలలో సాగునీటి కష్టాలు నేను తెలుసుకున్నాను. రామతీర్థం పైపులైన్ పనులను మన ప్రభుత్వం వచ్చాక పూర్తి చేసుకుందాం, పంటలను కాపాడుకుందాం గత ప్రభుత్వం చేయలేని పనులను మనం చేసుకుందాం పాలకు మద్దతు ధర ఇచ్చే బాధ్యతను మన ప్రభుత్వం తీసుకుంటుంది. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఏర్పడే కూటమి ప్రభుత్వంలో రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించే బాధ్యత నిన్న విడుదల చేసిన మేనిఫెస్టోలో వెల్లడించారు. కూరగాయలు నిల్వ ఉండే విధంగా కోల్డ్ స్టోరేజ్‌లు నిర్మించేందుకు నేను కృషి చేస్తాను. మీ బిడ్డగా మీ ఆడబిడ్డగా మీ ఇంటి బిడ్డగా మీ సోదరిగా మీ కూతురిగా మీ చెల్లిగా గొట్టిపాటి ఆడబిడ్డగా నన్ను ఆదరించండి అభిమానించండి ఆశీర్వదించండి. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి నాతో పాటు, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాస రెడ్డిని గెలిపించాలన్నారు.



తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి వేణు బాబు, మాజీ ఎంపీటీసీ లక్ష్మి నారాయణ, ముప్పనేని వెంకట్రావు, తిరుపతి స్వామి, సీనియర్ నాయకులు మేడగం వెంక టెస్వర్ రెడ్డి, కైపు రామ కోటిరెడ్డీ, మారం వెంకా రెడ్డి కైపు నాగార్జున రెడ్డి, జనసేన నాయకులు తోట కృష్ణ, తూము రవి, మారిశెట్టి హనుమంతు రావు, బ్రహ్మయ్య, పుట్టా నరసింహారావు, రాచకొండ వెంకట రావు, వెలుగు సుబ్బారావు, పాశం సూరిబాబు, వై.సుధాకర్ రెడ్డి, జాస్తి గిరిబాబు, గోపిరెడ్డి వెంకటేశ్వర (చందన) శానే ఆంజనేయులు, రామ లక్ష్మయ్య, యారం వెంకటేశ్వర రెడ్డి, డాని, కిశోర్, జనసేన వీర మహిళ ఎమ్.సుజాత, పాలెం అంజి రెడ్డీ, వీర నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



టిడిపిలో చేరిక.....

తాళ్లూరు మండలం కొర్రపాటివారిపాలెం గ్రామంలో బుధవారం సాయంత్రం తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో గ్రామానికి చెందిన ప్రముఖ వైసిపి నేత కొర్రపాటి యలమందరావుతో పాటు మరో 20 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశంలో చేరడం శుభ పరిణామం. దీంతో ఆ గ్రామంలో



తెలుగుదేశంలో జోష్ పెరిగింది. పెద్ద ఎత్తున మన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి అపూర్వ స్వాగతం పలికారు. మహిళలు పెద్ద ఎత్తున పూలతో స్వాగతించారు. హారతులు పట్టి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఇంచార్జీ గుమ్మడి సాయి పార్టీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, జనసేన పార్టీ సమన్వయకర్త యర్రంశెట్టి చిరంజీవి, పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు మనం రమేష్ బాబు, శాగం కొండారెడ్డి, వల్లవునేని సుబ్బయ్య,

## గొట్టిపాటి సమక్షంలో 20 కుటుంబాలు టిడిపిలో చేరిక

సంతమాగులూరు,మేజర్ న్యూస్ మొదటి నుండి గొట్టిపాటి కుటుంబానికి అడ్డాగా చెప్పుకునే సంతమాగులూరు మండలంలో గడచిన



పది రోజులలో సుమారు 200 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరాయి బుధవారం మండలంలోని చవిటి పాలెం గ్రామానికి చెందిన 20 కుటుంబాలు వైసీపీని వీడి స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో టిడిపిలో చేరాయి బుధవారం %య% పంగులూరు మండలం ముప్పవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గొట్టిపాటి సమక్షంలో చవిటి పాలెం గ్రామానికి చెందిన గుడిపూడి ఉమామహేశ్వరరావు తదితరులు టిడిపిలో చేరారు బిక్కి రామలింగయ్య కందిమల్ల ఆంజనేయులు తన్నీరు అంకమ్మరావు ఒల్లెపు అంకమ్మరావు వల్లపు కోటేశ్వరరావు వల్లెపు శ్రీనివాసరావు తదితరులు పార్టీలో చేరారు

# శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు మజ్జిగ పంపిణీ



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఎస్.సి.వి.కె.నిలయం, రీడింగ్ రూమ్ వెల్ఫేర్ సొసైటీ శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి తిరునాళ్ల సందర్భంగా వచ్చిన భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంను సెక్రటరీ గుంటక సుబ్బారెడ్డి, అధ్యక్షులు డా.ఐ.బాలసుబ్బారావు, ఉపాధ్యక్షులు శాసనలా వీరబ్రహ్మం, జాయింట్ సెక్రటరీ మసాని మోహనరెడ్డి, కోశాధికారి పి.మల్లికార్జున రావు, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుంటక వెంకట రెడ్డి, మొగుళ్లూరి మల్లికార్జున రావు, వెన్న వెంకట రెడ్డి, సూరే వెంకటేశ్వర్లు, యక్కలి రమేష్, మద్దాల కృష్ణరావు, ఆర్‌కేజె నరసింహ, పఠాన్ హుస్సేన్ ఖాన్, రామడుగు శ్రీనివాసమూర్తి, గుంటక సుబ్బారెడ్డి (రెడ్డి సంఘం అధ్యక్షులు) కుందూరు వెంకటరెడ్డి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## రెండవ ర్యాండమైజేషన్‌లో ఎన్నికల అధికారిణి డి.నాగజ్యోతి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: 112 గిద్దలూరు ఎన్నికల అధికారిణి డి.నాగజ్యోతి ఆధ్వర్యంలో సెయింట్ పాల్స్ కాలేజీలో రెండవ ర్యాండమైజేషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎన్నికల అధికారి గిద్దలూరు, కంభం మండల తహసిల్దార్, ఎన్నికలలో పోటీ చేస్తున్న అందరూ అభ్యర్థులు పాల్గొనడం జరిగినది.

# ప్రజా కలెక్టర్ కొప్పుల రాజుని ఎంపీగా గెలిపించండి

### - ఓటర్లకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం విజ్ఞప్తి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి ప్రజా కలెక్టర్ గా బిరుదు పొందిన నెల్లూరు జిల్లా మాజీ కలెక్టర్ కొప్పుల రాజు నీ నెల్లూరు పార్లమెంట్ సభ్యునిగా అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం ఉలవపాడు మండలం ఉప్పరపాలెం ఎస్సీ ఎస్టీ కాలనీలు,కరేడులో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపతి ప్రకాశం



మాట్లాడుతూ.తాము ప్రచారానికి వెళుతుంటే ఓటర్ల నుండి విశేష స్పందన కాంగ్రెస్ పార్టీ పట్ల వస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వలన ఐదు సెంట్లు ఇంటి స్థలం ఏర్పరచుకున్నామని ఆయన మనవడైనా రాహుల్ గాంధీ ని ప్రధానిని చేసి తీరుతామని ఓటర్లు సమాధానం చెబుతుంటే ఎనలేని ఆనందం వేస్తుందని అన్నారు. కొప్పుల రాజుగా లాంటి మంచి వ్యక్తి నెల్లూరు పార్లమెంట్ కు కాంగ్రెస్ అభ్యర్థిగా రావడం శుభపరిణామం అని రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితుడు కొప్పుల రాజు అని ఆయన గెలిస్తే ఎనలేని పరిశ్రమలు నెల్లూరుకి తీసుకువస్తారని అలాగే ఉమ్మడి ప్రకాశం జిల్లాకు కందుకూరులో 20వేల కోట్ల రూపాయల పేపర్ మిల్లు తీసుకొచ్చి తీరుతాడని తద్వారా పరోక్షంగా ప్రత్యక్షంగా 40 వేల మందికి ఉద్యోగాలు వస్తాయని అన్నారు. కేంద్ర నిధులతో అభివృద్ధి చేస్తాడని ప్రజల కలెక్టర్ గా పేరు పొందిన కొప్పుల రాజును అఖండ మెజారిటీతో గెలిపించాలని శ్రీపతి కోరారు.ప్రచారంలో రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు దండాల కృష్ణ ,రాష్ట్ర పీసీసీ అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్,యువజన కాంగ్రెస్ నాయకులు ఎస్.కె రసూల్,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సుదర్శన్ గిరీష్,జిల్లా ఐఎన్టీయూసీ నాయకులు సాల్మన్ రాజు తదితరులు పాల్గొని ఇంటింటి ప్రచారం చేసి కాంగ్రెస్ కరపత్రాలను పంచిపెట్టారు

## మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గం పిట్టలవాని పాలెం మండలం చందోలు గ్రామం పాత అన్సారీ థియేటర్ పక్కన నందిముల్లాయపాలెం వెళ్లే రోడ్డు వద్ద మున్నంగి వెంకట శివరామ కృష్ణారెడ్డి (41) భవనం వారి పాలెం గ్రామస్తుడును అదుపులోకి తీసుకున్న బాపట్ల జిల్లా డిస్ట్రిక్ట్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ మరియు అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (అడ్మిన్). పక్క సమాచారంతో సోదా చేయగా ఒక డ్యూటీ పైడ్ లిక్కర్ కేసును గుర్తించి సెక్షన్ 7 ఆర్/డబ్ల్యూ 8(బి) (%అ%) ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్ యాక్ట్ 1995 గా నమోదు చేసి అరెస్ట్ చేశారు. జి ఆర్ ఓ సూపర్వైజర్, సేల్స్ మెన్ ను లింక్ చేయదమైనది. ఏ1) మున్నంగి వెంకట శివరామకృష్ణ రెడ్డి.ఏ2) మహమ్మద్ ఇబ్రహీం (జి ఆర్ ఓ సూపర్వైజర్). ఏ3) అక్కల శివ కృష్ణారెడ్డి (జి ఆర్ ఓ సేల్స్ మెన్)

**సీజ్ చేసిన ప్రాపర్టీ వివరములు**

1. (48) - 180 ఎం.ఎల్ పరిమాణం కలిగిన క్లాసిక్ బ్లూ ఫైనెస్ట్ విస్కీ బాటిల్స్
2. (48) - 180 ఎం ఎల్ పరిమాణం కలిగిన ఆఫీసర్స్ ఛాయిస్ ఎలిగెంట్ విస్కీ బాటిల్స్
2. టూ వీలర్ బజాజ్ ప్లాటిన వాహనము.

## ఐలవరంలో ఎన్నికల ప్రచారం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గం భట్టిప్రోలు మండలం ఐలవరంగ్రామంలో బూత్ నెంబర్ 225 లో మే 13 వ తారీకు జరుగు ఓటర్ క్యాంపింగ్ మన వేమూరు నియోజకవర్గ అభ్యర్థి నక్కా ఆనందబాబు, పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి కృష్ణ ప్రసాద్ వీళ్ళిద్దరికీ సైకిల్ గుర్తు పైన ఓటు వేయవలసినదిగా, చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టోను మరియు సూపర్ సిక్స్ పథకాలను ప్రజల వద్దకు వెళ్లి ఓటర్ మహాశయులకు చైతన్య పరచడం జరిగినది. వీళ్ళిద్దరికీ సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించి.చంద్రబాబు నాయుడు ని ముఖ్య మంత్రి చేయవలసినదిగా ప్రజలను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు జొన్నాదుల వెంకటేశ్వరరావు, కూరపాటి రఘురామయ్య, మాచర్ల సత్యనారాయణ,మాచర్ల చిన నాగేశ్వరరావు, మాచర్ల నాగేశ్వరరావు,మాచర్ల మురళీకృష్ణ, మాచర్ల మురళి,ఆడిగోపుల శ్రీనివాసరావు,అడిగోపుల లోకనాదం, చిలుకోటి మోహన్ బాబు,బట్టు నాగరాజు,మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## 7వ వార్డులో మస్తాన్ వలి ఎన్నిక ప్రచారం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ ఏడవ వార్డులో వైఎస్ఆర్సిపి ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు గురించి తెలుపుతూ ఇలాంటివి మరెన్నో పథకాలు అమలు జరపాలంటే ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా కుందూరు నాగార్జున రెడ్డిని గెలిపించుకోవాలని కోఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్వలి కోరారు. ఈకార్యక్రమంలో ముఖ్య నాయకులు కాశి రెడ్డి, బండారు నిర్మలాదేవి, షేక్ అబ్దుల్లా, అంజి, కృష్ణవేణి, జానకి రంగనాయకులు, ఇబ్రహీం, అజ్మల్, ఖాదర్, ఎస్కె మహమ్మద్, ఎస్.కె.ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

# చేయిచేయి కలుపుదాం - జగనన్న ముఖ్యమంత్రిని చేద్దాం





కొమరోలు, మేజర్‌న్యూస్: చేయి చేయి కలుపుకుని జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసి రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచుకుందామని బుధవారం మండలంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్సిపి ప్రచార కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా మండలం ముత్రాసుపల్లి దగ్గర ప్రారంభమైన ప్రచారం తాటిచెర్ల, దద్దవాడ పంచాయతీ, నల్లగుంట్ల పంచాయితీ, పుల్లారెడ్డిపల్లి, చింతలపల్లి పంచాయతీలలో సుడిగాలి పర్యటనలా జరిగింది. ఈ సందర్భంగా గ్రామ గ్రామాన ప్రచార కార్యక్రమానికి పాల్గొనడానికి వచ్చిన ఎమ్మెల్యే అభ్యర్థికి, స్థానిక నాయకులకు గ్రామ గ్రామాన పూల జల్లులు, మేళ తాళాలు, గజమాలలతో భారీ ఎత్తున స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా 58 నెలల పరిపాలన కాలంలో జగన్మోహన్ రెడ్డి మతాలకు, వర్గాలకు, కులాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమాన్ని పంచిపెట్టడమే లక్ష్యంగా, అభివృద్ధి ధ్యేయంగా పనిచేయడంతోనే గ్రామాల్లో ఇంత పెద్ద ఎత్తున స్వాగతం లభిస్తుందని, మీ మేలు మరిచిపోరానిదని అందుకే తిరిగి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసి సంక్షేమ పథకాలు అన్ని నేరుగా ఇంటి వద్దకు చేరే విధంగా చేసుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉందని, అందుకే ప్రతి ఒక్కరు ఎమ్మెల్యేకు ఒకటి, ఎంపీకి ఒకటి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రిగా జగనన్నను మరోసారి చేసుకొని, రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచుకుందామని తెలియజేశారు. సందర్భంగా స్థానిక నాయకులు జెడ్పిటిసి వెంకట నాయుడు, మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు గడ్డ వైసిపి అడ్డా అని, గత ఎన్నికల్లో రాష్ట్రంలోనే రెండవ అత్యధిక మెజార్టీతో నిరూపించడం జరిగిందని, తిరిగి మరోసారి అదే మెజార్టీని ఇప్పించడానికి ప్రతి ఒక్కరు కృషి పట్టుదలతో మే 13వ తేదీ వరకు పనిచేసి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి రాష్ట్రంలో మరోసారి వైసీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందామని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, స్థానిక నాయకులు వెంగయ్య చౌదరి, జనార్ధన్ నాయుడు, శ్రీనివాస్ రెడ్డి, బాదం గోపాల్, సర్పంచులు హటేల్ పీరా, ప్రదీప్, నారాయణరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ,వైఎస్సార్సీపీ అభిమానులు, ప్రజలు భారీగా పాల్గొని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నాగార్జున రెడ్డి సుడిగాలి పర్యటనను విజయవంతం చేయడం జరిగింది.

# మార్పు మొదలైంది ... వైసీపీ ఓటమి తథ్యం





పామూరు, మేజర్‌న్యూస్: ఐదేళ్ల వైసీపీ పాలనతో ప్రజలందరూ విసిగిపోయారని ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదని ప్రజల మార్పు మొదలైందని వైసీపీ ఓటమి తథ్యం అని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని చిలంకూరు సర్పంచ్ మలినేని శ్రీనివాసులు మరియు 40 కుటుంబాలు వైసీపీ వీడి టిడిపిలో చేరారు. టిడిపిలో చేరిన వారికి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మరోసారి వైసీపీ ఓటు వేసి మోసపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, గూడూరు మల్యాద్రి, బైరెడ్డి జయరామిరెడ్డి, బొయిళ్ళ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి రథోత్సవం



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారము శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి రథోత్సవం పై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ రథోత్సవ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలో భక్తులకు అల్పాహారం, భోజనం, మజ్జిగ మంచినీరు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార నిర్వహణ అధికారి,కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక సీఐ ఆవుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

## లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ సమ్మర్ బాడ్మింటన్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 1 నుండి 31వ తేదీ వరకు 30 రోజులు ఆరు సంవత్సరాల నుండి 15 సంవత్సరాల లోపు విద్యార్థినీ విద్యార్థులకు ఒంగోలు మంగమూరు రోడ్డులోని లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీలో బేసిక్స్‌తో పాటు ఇంటర్మీడియట్, అడ్వాన్స్ ట్రైనింగు ఇవ్వబడుతుంది. సుశిక్షితులైన అంతర్జాతీయ కోచ్‌లతో మొదటి సెషన్ ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు ఫిట్నెస్ ట్రైనింగ్ తో పాటు సెకండ్ సెషన్ 11 గంటలనుండి 12:30 వరకు సెకండ్ సెషన్, సాయంత్రం 4 గంటలనుండి 5:30 గంటల వరకు థర్డ్ సెషన్స్ విద్యార్థినీ విద్యార్థులకు అన్ కోర్టులో ట్రైనింగ్ ఇవ్వబడును. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ పిల్లలకు బ్యాడ్మింటన్‌లో శిక్షణకు సంప్రదించాల్సిన నెంబర్లు 9398260109, 83282 68419లను సంప్రదించాలన్నారు.

# ఘనంగా మే డే వేడుకలు



కొండపి, మేజర్‌న్యూస్: కొండేపి విద్యుత్తు కార్యాలయం వద్ద మేడే కార్యక్రమాన్ని సెక్షన్‌లోని విద్యుత్ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కేజీ మస్తాన్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ కార్మిక హక్కులు కాలరాయపడుతున్న టు వంటి ఆ రోజుల్లో కార్మిక హక్కులు కాపాడు కోవడం కోసం జరిగినటువంటి పోరాటంలో ఎందరో కార్మికులు నెత్తురోడి సాధించుకున్నటువంటి ఈరో జును కార్మిక దినోత్సవంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. అదేవిధంగా ప్రస్తుత కాలంలో కొండేపిలో ఉన్న విద్యుత్ ఉద్యోగులకు మాత్రం కార్మిక చట్టాలు అవలంబించడం లేదనే చెప్పాలి అన్నారు. అధికారులు సిబ్బందిని ఇబ్బందులు పాలు చేస్తున్నట్టు ఆరోపించారు. దీనిపై అధికారులతో మాట్లాడిన ఎటువంటి స్పందన లేక పోవడం గమనార్హమన్నారు. కొండేపి మండల సిఐటియు నాయకులు వందనం మాట్లాడుతూ ఇక్కడ ఏర్పాటు చేసినటువంటి ఈ శిలాఫలకాన్ని రెండో సంవత్సరం జెండా ఆవిష్కరించుకోవడం చాలా ఆనందంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమానికి యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు శివ నాగబాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్‌లోని లైన్మెన్లు, అసిస్టెంట్ లైన్మెన్లు, జూనియర్ లైన్మెన్లు, షిఫ్ట్ ఆపరేటర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా విప్లవ అభివందనాలు తెలియజేశారు.

**హక్కులను హరిస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుదాం - సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు వైవి కృష్ణారావు పిలుపు**

కార్మిక సంఘాల స్థాపన హక్కుతో పాటు ఉద్యోగ భద్రత హక్కును కాలరాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ వై.వి.కృష్ణారావు పిలుపునిచ్చారు. మే డే నాడు నియోజకవర్గ కేంద్రమైన కొండపిలో ఐఎఫ్టీ యూ, సీపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో 'మే డే' జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన కృష్ణారావు మాట్లాడుతూ పాలస్తీనాను అత్యంత క్రూరంగా అణచి వేస్తున్న ఇజ్రాయెల్ కు అనుకూలంగా భారతదేశం నుంచి కార్మికులను పంపడాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారిని ఉద్దేశించి అఖిలభారత రైతుకూలీ సంఘం (ఏఐకె ఎంఎస్)జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నాగరాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో వైయస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును రద్దు చేసి, వారి 11 సంక్షేమ పథకాలను రద్దు చేసిందని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతి, మాణిక్యరావు, రమణయ్య, శేషయ్య, వెంకటేశ్వర్లు, నాగరాజు, రంగారావు, నారాయణ, సిసింద్రి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం, నగదు పంపిణీని అధికారులు పూర్తిగా అరికట్టాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: ఓటర్లను ప్రలోభ పెట్టే మద్యం, నగదు, బహుమతుల పంపిణీని అధికారులు పూర్తిగా అరికట్టాలని రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకులు ఎంఎస్ నీనానిగం(విశ్రాంత ఐ.ఆర్.ఎస్ అధికారి) చెప్పారు. వ్యయ పర్యవేక్షణ కమిటీ, అనుబంధ విభాగాల అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ లో సమావేశం జరిగింది. అనంతరం మీడియా సెంటర్, వెబ్ క్యాస్టింగ్, సోషల్ మీడియా, వ్యయ కమిటీ, గ్రీవెన్స్ సెల్ విభాగాలను ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్ కలిసి పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు జరిగేలా అధికారులు పనిచేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకులు అన్నారు. ఎన్నికలు జరగనున్న ముందు 12 రోజులు కీలకంగా భావించాలన్నారు. నగదు చేతులు మారకుండా పటిష్టమైన నిఘా ఉంచాలన్నారు. అక్రమ రవాణా, తరలింపులను అరికట్టడానికి జిల్లా సరిహద్దులలో నియమించిన టీమ్ లు 24 గంటలపాటు పని చేయాలన్నారు. అధికారులంతా నిబద్ధతతో విధులు నిర్వహించాలని సూచించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసినప్పుడే ఆరోగ్యకరమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించవచ్చన్నారు. జిల్లా సరిహద్దులలో ప్రయాణించే




వాహనాలన్నిటిని నిశితంగా తనిఖీలు చేయాలన్నారు. ఒక వ్యక్తి నుంచి పదిమందికి యూపీఐ ద్వారా నగదు బదిలీ చేసినప్పటికీ బ్యాంక్ అధికారుల సహకారంతో విచారించాలన్నారు. హెూటల్స్, బార్ లలో మద్యం విక్రయాలు అధికంగా నమోదైతే అలాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేయాలన్నారు. విక్రయాలు, బిల్లులు, నిల్వలను పరిశీలించాలన్నారు. నగదు, మద్యం రవాణా ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్ట వద్దని, అక్రమ రవాణాపై గత అనుభవాలను వివరించారు. ఎన్నికలలో సున్నితమైన అంశాలను సైతం పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఎన్నికల నిర్బంధ నిర్వహణ వ్యవస్థను పకడ్బందీగా అమలు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. బాపట్ల జిల్లాలో ఏర్పాటుచేసిన వివిధ విభాగాల కంట్రోల్ రూమ్ ల పనితీరు, ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి టీమ్ ల పనితీరును పి పి టి ద్వారా కలెక్టర్ వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు జిల్లాలో రూ.4.80కోట్ల విలువైన మద్యం, ఆభరణాలు, నగదు, బహుమతులు, ప్రచార సామాగ్రి, ఇతర వస్తువులను సీజ్ చేశామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై జిల్లాలోని పలు ప్రాంతాలలో కేసులు నమోదు చేశామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. జాతీయ రహదారుల వెంట అక్రమంగా తరలిస్తున్న మద్యం, నగదు, మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో అరికట్టామని పి పి టి ద్వారా వివరించారు. గత ఎన్నికల అనుభవాల దృష్ట్యా గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేకంగా పోలీస్ బలగాలను నియమించామన్నారు. పోలీసులను బృందాలుగా ఏర్పాటుచేసి జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలను ఎస్పీ ఆమె దృష్టికి తెచ్చారు.ఈ సమావేశంలో ఎన్నికల పార్లమెంట్ నియోజకవర్గం వ్యయపరిశీలకులు ఎస్.అరుణకుమార్, వ్యయపరిశీలకులు స్వప్నిల్ సాహెబ్ రావు, మరో పరిశీలకులు కనహయ్య పద్దార్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, వ్యయ పర్యవేక్షణ కమిటీ జిల్లా నోడల్ అధికారి హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా ర్యాలీలో సచివాలయం ఉద్యోగి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు కంభం పాడు, మారెళ్ల గ్రామంలో ఎన్నికల కోడ్‌కు యధేచ్ఛగా ఉల్లంఘించారు. వైకాపా నాయకులు కోడ్ తిలోదకాలకు వదిలారు. ఆ రెండు గ్రామాలలో వైకాపా తోరణాలు విద్యుత్ స్థంభాలకు, వాటర్ ట్యాంక్‌లకు కట్టారు. బుధవారం ఆయా గ్రామాలలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి వైకాపా అభ్యర్థి బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి ఆయన సతీమణి నందిని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ సందర్భంగా వైకాపా తోరణాలను గ్రామాలలో ఏర్పాటు చేశారు. మారెళ్ల లో జరిగిన వైకాపా ర్యాలీలో నూజిళ్లపల్లి సచివాలయం లో పశు వైద్య శాఖ లో ఉద్యోగిగా పనిచేస్తున్న దమ్ము వర కుమార్ తన ద్విచక్ర వాహనానికి వైకాపా జండా కట్టుకొని, వైకాపా ర్యాలీలో పాల్గొని హల్ చల్ చేశాడు.

## 12వ బ్లాక్‌లో వైకాపా అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం



మార్కాపురం, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమం పూల సుబ్బయ్య కాలనీ పరిధిలో 12 బ్లాక్ బూత్ నంబర్ 44లోని ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు పోటీ చేయుచున్నారు. ఒంగోలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పోటీ చేయుచున్నారు. మీ అమూల్యమైన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి వేయించి అధిక భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి 12 బ్లాక్ వార్డ్ కౌన్సిలర్ షేక్ షేక్షావలి, పట్టణ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్, ఖబర్ స్థానం అధ్యక్షులు బిల్లాల్, 12 బ్లాక్ అధ్యక్షులు షేక్ దస్తగిరి, అబ్దుల్ గఫూర్, ముత్తుజావలి, యాసీన్, రామిరెడ్డి, అబ్దుల్, బాబాజీ, బాల ఆంజనేయులు, శీను, అబ్దుల్ రెహమాన్, మహమ్మద్ రిజ్వాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిఎన్‌టియుసి మేడే వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో మే డే దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నందమూరి తారక రామారావు విగ్రహా నికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించి, జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి యం.కే బేగ్, నల్లూరి అశోక్, టిఎ న్టియుసి నియోజకవర్గ ఉపాధ్యక్షు లు అబ్బూరి శ్రీని వాస్, నగర కార్యదర్శి నాగేశ్వరరావు నాయక్, వివిధ కార్మిక సంఘాల నాయకులు సుబ్బా రావు, వెంకటప్పయ్య, మాజీ కౌన్సిలర్ కృష్ణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకులు మధ్య ఘర్షణ

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలం లోని మారెళ్ల పంచాయతీ లో వైకాపా లో వర్గ పోరు జరిగి ఒకరి పై ఒకరు దాడులు చేసుకున్నారు. వివరాలు లోకి వెళితే మారెళ్ల పంచాయతీ లో జడ్. పి చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి వైకాపా అభ్యర్థి బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పంచాయతీ పరిధిలో ని గంగన్న పాలెం కు ర్యాలీ గా బయలు దేరి వెళ్లారు. గ్రామం లోకి వెళ్లిన వెంటనే యంపిపి, సర్పంచ్ వర్గీయుల మధ్య భౌతిక దాడులు జరిగాయి. శాగం చైతన్య రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాస రెడ్డి ల మధ్య గొడవలు జరిగాయి. స్థానిక నాయకులు పోలీసులు కు సమాచారం అందించారు. ఎస్. ఐ ఆంజనేయులు తమ సిబ్బంది తో వెళ్లి పర్యవేక్షణ చేస్తున్నారు.

## వైకాపా కాన్వాయ్ కారు ఢీకొని వ్యక్తికి గాయాలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం వైకాపా డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి తూర్పు కంభం పాడులో ప్రచారం నిర్వహించారు. కంభం పాడుకు వెళుతున్న సమయంలో బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి వాహన శ్రేణిలోని తెలుపు రంగు గల కారు కంభం పాడు గ్రామానికి చెందిన మా ణికొండ మోహన్ రావు ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఢీకొట్టిందిఅని ఆయన బంధువులు తెలిపారు. ఆయనకు ఈ సంఘటనలో కాలు విరిగింది. కనీసం ఆగి వైకాపా నాయకులు పరామర్శించలేదని చాలా సమయం తర్వాత అటుగా వెళ్లే వారు సమాచారం ఇచ్చారాని అద్దంకిలోని ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించాగా కాలు విరిగిందని ఒంగోలు తీసుకు వెళుతున్నట్లు క్షత గాత్రుడు బంధువులు





తెలిపారు. దీని పై వైకాపా మాజీ మండల కన్వీనర్ సుదీదేవర అంజయ్య మాట్లాడుతూ బూచేపల్లి వాహన శ్రేణిలోని కారు తగల లేదని, యువకులు రౌండ్లు కొడుతూ ఆయనను ఢీ కొట్టడంతో ఆయనకు గాయాలయ్యాయని అన్నారు.

## ఎన్నికలు సమర్థంగా నిర్వహించాలి: కలెక్టర్ పి.రంజిత్ బాషా

బాపట్ల, మేజర్‌న్యూస్: ఎన్నికలు సమర్థంగా నిర్వహించాల్సిన బాధ్యత పోలింగ్ అధికారులపై ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. పర్చూరు నియోజకవర్గంలోని పర్చూరు ఎస్ ఎఫ్ ఎస్ పర్చూరు ఉన్నత పాఠశాలలో పి ఓ, ఏపీ ఓ లకు బుధవారం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. తదుపరి పర్చూరులో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన ఇందిరా కాలనీలోని 138, 139 పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. గత ఎన్నికలలో పరిస్థితులపై ఆయన ఆరా తీశారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఈవీఎం యంత్రాల వినియోగం, ఓటింగ్ విధానంపై అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన పొందాలన్నారు. పోలింగ్ సమయంలో



ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను ముందుగా పసిగట్టి పరిష్కరించుకోవాలన్నారు. తమ పరిధిలో లేని అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తక్షణమే తీసుకువెళ్లాలన్నారు. సందేహాలను నివృత్తి చేసుకొని ఎన్నికలకు సిద్ధం కావాలని ఆయన పలు సూచనలు చేశారు. ఆయన వెంట పర్చూరు రిటర్నింగ్ అధికారి జి.రవీందర్, తదితరులు ఉన్నారు.

## ఎన్నికల ప్రచారంలో గొట్టిపాటి కమల కిషోర్



బల్లికురవ, మేజర్‌న్యూస్ : మండలంలోని చెన్నుపల్లి గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించిన గొట్టిపాటి కమల కిషోర్,ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరించి సూపర్ సిక్స్ క్యాలెండరు ను అందించి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే సంక్షేమ అభివృద్ధి సమాంతరంగ అందించే విజన్ ఉన్న నాయకుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల నేత చంద్రబాబు నాయుడు మాత్రమేనని మే 13న జరగనున్న ఎన్నికల్లో అద్దంకి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ బాపట్ల ఎంపీ అభ్యర్థి తేనేటి కృష్ణ ప్రసాద్ లను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## కార్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపిని దాని మిత్రపక్షాలను ఓడించాలి




ఒంగోలు, మేజర్‌న్యూస్: కార్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపిని దాని మిత్ర పక్షాలను ఓడించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వై సిద్దయ్య పిలుపునిచ్చారు. మేడే దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం సిపిఎం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనం వద్ద సిపిఎం పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ పతాకాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వై. సిద్దయ్య మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినం కోసం ., కార్మికుల హక్కుల కోసం ఆనాడు కార్మికు లు పోరాడి రక్తం చిందించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాల అంజయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు, ఎస్కే మాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో గొట్టిపాటి హర్షవర్ధన్

కొరిశపాడు, మేజర్‌న్యూస్ : తమ్మవరం గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ బుధవారం సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రాగానే అందించే సంక్షేమ పథకాలను తెలుపుతూ ఇంటింటికి వెళ్లి మే



13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు, గ్రామ ప్రజలు పలువురు మేదరమెట్ల తమ్మవరం రోడ్డు అధ్వాన్నంగా ఉందని, గ్రామంలో వీధి లైట్లు, నివేశ స్థలాలు సమస్యలను పలువురు దృష్టికి తీసుకొని వచ్చారు ఈ సందర్భంగా హర్షవర్ధన్ అధికారంలోకి రాగానే గ్రామానికి సంబంధించి మొదటి ప్రాధాన్యతగా గ్రామ ప్రజలకు రాకపోకలకు అనువుగా ఉండేలా మొదటి ఆరు నెలల లోపు నూతన రోడ్డు నిర్మాణం చేపడతామని నివేశస్థలాలు లేని వారికి స్థలాలు మంజూరయ్యేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు, వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి గుండ్లకమ్మ ప్రాజెక్టు ముంపు గ్రామాలలో వైసీపీ నేతలు ఇష్టా రీతిన ఇసుకను అమ్ముకొని లక్షలాది రూపాయలు గడిస్తున్నారని, గత టిడిపి హయాంలో సామాన్యుడికి అందుబాటులో ఉండే ఇసుక నేడు 5000 రూపాయలు వెచ్చించి ట్రాక్టర్ ఇసుకను కొనాల్సిన పరిస్థితి నెలకొందని, భవన నిర్మాణ రంగంపై ఆధారపడిన వేలాది కుటుంబాలు ఆర్థికంగా చితికి పోయాయని అన్నారు.